APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | మంగళవారం | 19- 08- 2025 | సంపుటి : 15 | సంచిక : 364 | పేజీలు : 12 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేషి



సామాజిక విప్లవానికి తెలంగాణ ఆదర్శం

2 లో..

**రిపోర్టర్లు కావలెను**

తెలంగాణ, ఏపీ వ్యాప్తంగా 'నీలగిరి వార్త' దినపత్రిక లో పనిచేయడానికి రిపోర్టర్లు కావలెను. వివరాలకు 96765 49223 నంబర్‌లో సంప్రదించగలరు.

-ఎడిటర్



## సిఇసిపై అభిసంశన

- సమాయత్తమవుతున్న కాంగ్రెస్
- కాంగ్రెస్ ఎంపీ ఇమ్రాన్ ప్రతాప్‌గఢీ ప్రకటన

2 లో..



## కోటిమందికి ఎఐ ఆధారిత పౌరసేవలు

- 2027 నాటికి సాకారమయ్యేలా కృషి
- ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

2 లో..

## అధునాతనంగా రిజిస్ట్రార్ కార్యాలయాలు

- గచ్చిబౌలి కార్యాలయానికి 18న సిఎం శంకుస్థాపన
- అత్యుత్తమ సేవలు అందించడమే లక్ష్యమన్న మంత్రి పొంగులేటి

2 లో..

# పన్ను పెంచేశారు!

- సైలెంట్‌గా వాహన లైఫ్‌టాక్స్ పెంపు
- జివో 53 విడుదల చేసిన ప్రభుత్వం
- 14నుంచే పెంచిన టాక్స్ అమలు





**హైదరాబాద్- నీలగిరివార్త :**

తెలంగాణ ప్రభుత్వం వాహనాలపై లైఫ్‌టాక్స్ పెంచింది. ఆగస్టు 14 నుంచి కొత్త రేట్లు అమల్లోకి వచ్చాయి. రవాణా, రోడ్లుభవనాల శాఖ జారీ చేసిన జీఓ నెం.53 ద్వారా మోటార్ వాహనాల పన్ను చట్టం, 1963లోని షెడ్యూల్స్‌లో మార్పులు చేసింది. ఈ మేరకు రెండు, మూడు, నాలుగు చక్రాల నాన్-ట్రాన్స్‌పోర్ట్ వాహనాలకు పెరిగిన లైఫ్‌టాక్స్ వసూలు చేయనుంది. తాజా నిర్ణయం ప్రకారం, రూ.50 వేలు లోపు ధర కలిగిన రెండు చక్రాల వాహనాలపై ఇప్పుడు 9 శాతం పన్ను విధించనున్నారు. రూ.50 వేలు నుంచి ఒక లక్ష వరకు ఉన్న బైకులపై 12 శాతం పన్ను యథాతథంగా కొనసాగుతుంది. ఒక లక్ష నుంచి రెండు లక్షల మధ్యలో ఉన్న వాహనాలపై 15 శాతం, రెండు లక్షలకు పైబడిన వాటిపై 18 శాతం లైఫ్‌టాక్స్ వసూలు చేస్తారు. ఉదాహరణకు రూ.1.10 లక్షల బైక్ కొంటే ఇంతకుముందు రూ.13,200 పన్ను ఉండగా, ఇప్పుడు అది రూ.16,500కి పెరిగింది. నాన్-ట్రాన్స్‌పోర్ట్ నాలుగు చక్రాల వాహనాలపై కూడా ప్రభుత్వం భారీగా పన్ను పెంచింది. ఐదు లక్షలలోపు ధర కలిగిన కార్లపై 13 శాతం, పది నుంచి ఇరవై లక్షల మధ్య కార్లపై 18 శాతం, ఇరవై నుంచి యాభై లక్షల మధ్య వాహనాలపై 20 శాతం, యాభై లక్షలకు పైబడిన లగ్జరీ కార్లపై 21 శాతం లైఫ్‌టాక్స్ అమల్లోకి తెచ్చారు. అదనంగా కంపెనీల పేరుతో కొనుగోలు చేసే వాహనాలు, రెండో వాహనాలపై మరింత ఎక్కువ పన్ను విధించనున్నారు. కొన్ని కేటగిరీలలో ఇది 25 శాతం వరకు ఉండొచ్చు. అయితే విద్యుత్ వాహనాలకు మినహాయింపు ఇచ్చి వాటిపై ఎలాంటి లైఫ్‌టాక్స్ వసూలు చేయరని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ రాయితీ 2026 డిసెంబర్ 31 వరకు కొనసాగనుంది. ఈ పెంపుతో ప్రభుత్వం 2025–26 ఆర్థిక సంవత్సరంలో సుమారు రూ.4,350 కోట్ల ఆదాయాన్ని లైఫ్‌టాక్స్

మిగతా 2వ పేజీలో..



# ఇదో చెత్త సర్కార్

## ప్రభుత్వంపై కెటిఆర్ ఆగ్రహం

**హైదరాబాద్- నీలగిరివార్త :**

తెలంగాణలో కాంగ్రెస్ సర్కారు పనితీరుపై బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ-ఆర్ మరోసారి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎక్స్ వేదికగా ఆయన రాష్ట్ర ప్రభుత్వంపై ఫైర్ అయ్యారు. రాష్ట్రంలో శాఖల సమన్వయ లోపంతో ఎక్కడ చూసినా మురుగు నీరు, చెత్త కుప్పలే దర్శనమిస్తున్నా యని మండిపడ్డారు. వ్యాధులతో ప్రజలు ఇబ్బంది పడు తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.'ఇదొక 'చెత్త' సర్కారు!. రాష్ట్ర మున్సిపల్ శాఖ, ఆరోగ్య శాఖల సమన్వయ లోపంతో ఎక్కడ చూసినా మురుగు నీరు, చెత్త కుప్పలతో హైదరా బాద్ నగరం, రాష్ట్రంలోని ఇతర పట్టణాలు కంపుకొడుతు న్నాయి. ఈ వర్షాకాలం సీజనల్ వ్యాధులు ప్రబలి ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు దవా ఖానలు రోగులతో కిటకిటలాడుతున్నాయి.' అని కేటీఆర్ పేర్కొన్నారు.'బీఆర్‌ఎస్ హయాంలో వర్షా కాలానికి 2 నెలల ముందు నుంచే సీజనల్ వ్యాధులు,

మిగతా 2వ పేజీలో..

# రాజకీయ వైరం ఉంటే రాహుల్‌తో తేల్చుకోండి



- బిసి రిజర్వేషన్లు మాత్రం అడ్డుకోవడం సరికాదు
- మత ప్రాతిపదికన రిజర్వేషన్లు ఇవ్వడం లేదు
- బిసి రిజర్వేషన్లు అడ్డుకునేందుకు ఇదో సాకు
- సర్వాయి పాపన్న విగ్రహానికి శంకుస్థాపనలో సిఎం

**హైదరాబాద్- నీలగిరివార్త :**

బీసీ రిజర్వేషన్లను అడ్డుకోవడమే లక్ష్యం గా ముస్లిం పేరుతో వాదనలు సృష్టిస్తు న్నారని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శిం చారు. మైనార్టీల రిజర్వేషన్లు ఇతర రాష్ట్రాలైన మహారాష్ట్ర, గుజరాత్ ఎలా అమలులో ఉన్నాయో కేంద్రం పరిశీలిం చాలని,అక్కడ తొలగించే ధైర్యం ఉందా అని ప్రశ్నించారు. రాహుల్ గాంధీపై కోపం ఉంటే రాజకీయంగా ఎదుర్కో వచ్చని, కేసులు పెట్టవచ్చని.. కానీ, ఆయన నమ్మిన బీసీ సాధికారత సిద్ధాం తాన్ని దెబ్బతీయొద్దని సీఎం రేవంత్ విజ్ఞప్తి చేశారు. విద్య, ఉద్యోగం, రాజ కీయాల్లో బీసీలు ముందుకు రావడం రాహుల్ గాంధీ లక్ష్యమని, ఆ సూచన లను అమలు చేయడమే తమ ప్రభుత్వ లక్షయమని పునరుద్ఘాటించారు. సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహం తెలం గాణ సమాజానికి ఆదర్శంగా నిలబడా లని సీఎం అన్నారు.ట్యాంక్‌బండ్ సమీ పంలో పాపన్నగౌడ్ విగ్రహానికి శంకు స్థాపన చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. బహుజనుల సామ్రా జ్యాన్ని అందరికీ ఎలా

మిగతా 2వ పేజీలో..

# ఓబుళాపురం మైనింగ్ కేసు

## మరోమారు సబితకు హైకోర్టు నోటీసులు



**హైదరాబాద్- నీలగిరివార్త :**

మాజీ మంత్రి సబితా ఇంద్రా రెడ్డి, మాజీ ఐఏఎస్ కృపానం దానికి తెలంగాణ హైకోర్టు నోటీసులు జారీ చేసింది. ఓబు ళాపురం అక్రమ మైనింగ్ కేసు లో వీరిద్దరిని నిర్దోషులుగా తేల్చుతూ నాంపల్లి సీబీఐ కోర్టు గతంలో ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ హైకోర్టులో సీబీఐ పిటి షన్ దాఖలు చేసింది. ఈ క్రమంలో కౌంటర్ దాఖలు చేయాలని ఉన్నత న్యాయస్థానం సబితా ఇంద్రారెడ్డి, కృపానందాన్ని ఆదేశించింది. విచార ణను వచ్చే నెలకు వాయిదా వేసింది. ఓబుళాపురం మైనింగ్ కేసులో నాంపల్లి సీబీఐ కోర్టు మే నెలలో తుది తీర్పు వెలువ రించింది. 15 ఏళ్ల పాటు సుదీర్ఘ విచారణ

మిగతా 2వ పేజీలో..



## గురుకుల పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు

- కేంద్రం నిధులు సకాలంలో అందేలా చర్యలు
- అధికారులతో సమీక్షలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

2 లో..

# చేనేతలపై జిఎస్టీని ఎత్తేయండి

- జిఎస్టీతో కుదేలయిన చేనేత రంగం
- ప్రధానికి మంత్రి తుమ్మల లేఖ



**హైదరాబాద్- నీలగిరివార్త :**

చేనేత ఉత్పత్తులపై వెంటనే జీఎస్టీ తొల గించాలని కోరుతూ ప్రధాని మోదీకి తెలంగాణ చేనేత, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లేఖ రాశారు. జిఎస్టీ భారంతో చేనేత కుదేలయ్యింద న్నారు. చేనేతలను ఆదుకునేందుకు ప్రోత్సహించాల్సి ఉందన్నారు. కేంద్ర హస్త కళలు, చేనేత మంత్రిత్వ శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్‌కు కూడా లేఖ పంపారు. రాష్ట్ర హస్తకళల పరిశ్రమకు ఊపిరిలాంటి చేనేత రంగం, చేనేత ఉత్పత్తులపై కేంద్ర

మిగతా 2వ పేజీలో..

# కూకట్‌పల్లిలో దారుణ హత్య

- ఒంటరి బాలికను హత్య చేసిన దుండుగులు



**హైదరాబాద్- నీలగిరివార్త :**

కూకట్‌పల్లిలో ఘోరం జరిగింది. పన్నెండేళ్ల బాలికను అత్యంత కిరాత కంగా హత్య చేశారు. బాలిక తల్లిదం డ్రులు ఆఫీస్‌లకు వెళ్లిన సమయంలో ఒంటరిగా ఉన్న కూతుర్ని అత్యంత పాశవికంగా చంపేసి పరారయ్యారు దుండగులు. కూకట్‌పల్లి సంగీత్ నగర్ లో ఈ దారుణం జరిగింది. పేరెంట్స్ ఇంట్లో లేని సమయంలో పన్నెండేళ్ల సహస్రాణిను పొట్టనబెట్టుకున్నారు. హత్య గురించి

మిగతా 2వ పేజీలో..

# భాగ్యనగరం బహుచిరాకే!

- చినుకుపడితే చిగురుటాకులా వణికిపోయే హైదరాబాద్
- భవిష్యత్తులో ఈ పరిస్థితి తలెత్తకుండా చూస్తామనే హామీల వరద
- కుండపోత వానల కంటే ప్రభుత్వం కుండపోతలా కురిపిస్తున్న నిర్లక్ష్యం
- దుమ్ముకొట్టుకుని అటకెక్కిన కిర్లోస్కర్ కమిటీ నివేదిక
- కాంటూర్‌ను బట్టి నాలాలను ఎక్కడి వరకు తీసుకువెళ్లాలి
- వాన వచ్చినప్పుడు నీళ్లు ఎక్కడెక్కడ నిల్చుంటున్నాయి
- అనేక అంశాలపై ఇటీవలే జీఐఎస్ సర్వే నిర్వహణతోనే సరి
- ఏదో మేలు జరుగుతుందని సర్వేపై జీహెచ్‌ఎంసీ అధికారుల ప్రచారం
- పట్టణాభివృద్ధి అధికారులు, మూసీ అధికారులతో సమావేశం
- ఏమి చర్యలు తీసుకుంటారో నిధులు ఎలా సమకూర్చుతారో?







**(ప్రత్యేక ప్రతినిధి నీలగిరివార్త) :**

ఇక్కడ జవాబుదారీతనం లేకపోడం 'జోరువాన'! అలసత్వం 'ఉపరితల ఆవర్తనం'! కొరవడిన దూరదృష్టి 'అల్పపీడన ద్రోణి'! నిర్లక్ష్యం 'కుండ పోత'! భవిష్యత్తులో ఇటువంటి పరి స్థితి తలెత్తకుండా చూస్తామనే హామీ ల'వరద'! ఇదీ చినుకుపడితే చిగురు టాకులా వణికిపోయే హైదరా బాద్ పరిస్థితి? ఉస్మానియా విశ్వవిద్యా లయ భవనసము దాయాలు ఆధుని కతకు అద్దంపట్టేలా, తరతరాలు గుర్తుంచుకునేలాఉండేందుకు నిజాం రాజు ఎంతో ముందుచూపుతో వ్యవ హరించారు. నిపుణులైన వారితో కమిటీ వేసి, ఆరేడు దేశాలకు పం పించి, అక్కడి విశ్వ విద్యాలయాల నిర్మాణ శైలి ఎలా ఉందో? పరిశీ లించి నివే దించాలని ఆదేశించారు. హైదరాబాద్ నగరానికి వరదలు వచ్చి వేల మంది ప్రాణాలు కోల్పోతే చలించిన నిజాం రాజు వరదముప్పు నుంచి పౌరులను

మిగతా 2వ పేజీలో..



# భారతీయ చిత్రనిర్మాణ కేంద్రంగా హైదరాబాద్

**అవార్డుపొందిన సినీ ప్రముఖులకు సిఎం సన్మానం**

**హైదరాబాద్- నీలగిరివార్త :** భారతీయ సినిమా నిర్మాణానికి కేంద్రంగా హైదరాబాద్‌ను నిలపాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు.. సినిమా రంగం ప్రోత్సాహకానికి అవసరమైన చేయూతను అందిస్తాంమని ఆయన తెలిపారు. 71వ జాతీయ ఫిల్మ్ అవార్డుల్లో వివిధ విభాగాల్లో ఎంపికైన సినీ ప్రముఖులు ముఖ్యంమంత్రి ఎ.రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో సోమవారం సాయంత్రం మర్యాద పూర్వకంగా కలిశారు. సినిమా పరిశ్రమ ఎదుర్కొంటున్న సవాళ్లను సినీ ప్రముఖులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అవార్డు గ్రహీతలైన భగవంత్ కేసరి సినిమా డైరెక్టర్ అనిల్ రావిపూడి, హను మాన్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ, హను మాన్ సినిమాకు విజువల్ ఎఫెక్ట్ కు సంబంధించి వెంకట్, శ్రీనివాస్, టీమ్ సభ్యులు, ఫైట్ మాస్టర్స్ నందు, పృథ్వీ, బేబి సినిమా డైరెక్టర్ సాయి రాజేశ్, సింగర్ రోహిత్ లను సన్మానించారు. మరిన్న మంచి చిత్రాలురావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వారిని అభినందించారు. కార్యక్రమంలో హను మాన్ సినిమా నిర్మాతలు చైతన్య రెడ్డి, నిరంజన్ రెడ్డి, బేబి సినిమా నిర్మాత ఎస్కేఎన్, భగవంత్ కేసరి నిర్మాత గారపాటి సాహు తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ వైరం ఉంటే రాహుల్‌తో తేల్చుకోండి

మొదటిపేజీ తరువాయి..

అందించవచ్చో పాపన్నగౌడ్ నిరూపించారన్నారు. పాపన్నగౌడ్ కోటను గత ప్రభుత్వాలు మైనింగ్ లీజుకు ఇచ్చాయని విమర్శించారు. గతంలో ఖిలాషాపూర్ కోటను కాలగర్భంలో కలపాలని చూశారని దుయ్యబట్టారు. చరిత్ర స్ఫూర్తి కోటను చారిత్రక కట్టడాలుగా తీర్చిదిద్దాలని నిర్ణయించామన్నారు.భవిష్యత్తు తరాలు స్ఫూర్తి పొందేలా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని నిర్ణయించామన్నారు. గాంధీ కుటుంబం దేశానికి గొప్ప వరం. శాంతితో యుద్ధాన్ని గెలవవచ్చు అని గాంధీ నిరూపించారు. దేశం కోసం ఇందిరా గాంధీ, రాజీవ్‌గాంధీ ప్రాణాలర్పించారు. దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని సోనియాగాంధీ పదవులు త్యాగం చేశారు. మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించేందుకు ఆ కుటుంబం గొప్ప నాయకత్వాన్ని అందించింది. ప్రపంచ వ్యాప్తంగా భారత్‌ను గుర్తించినట్లే.. గాంధీ కుటుంబాన్ని గుర్తిస్తున్నారు. ఆ వారసత్వాన్ని పుణికిపుచ్చుకున్న మన ప్రభుత్వం ప్రపంచానికి ఆదర్శం అన్నారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సర్దార్ సర్వాయి పాపన్నకు సముచిత గౌరవం ఇవ్వడమే తమ ప్రభుత్వ ధ్యేయమని చెప్పారు.

# ఓబుళాపురం మైనింగ్ కేసు

మొదటిపేజీ తరువాయి..

అనంతరం ఈ కేసులో మొత్తం ఐదుగురిని దోషులుగా, ఇద్దరిని నిర్దోషులుగా ప్రకటించింది. ఈ కేసులో ప్రధాన నిందితులైన గాలి జనార్దన్ రెడ్డి, బీవీ శ్రీనివాసరెడ్డి, మెఫజ్ అలీఖాన్, గనుల శాఖ అప్పటి డైరెక్టర్ వీడీ రాజగోపాల్‌ను దోషులుగా నిర్ధారిస్తూ శిక్షలు ఖరారు చేసింది. గాలి జనార్దన్‌రెడ్డి సహా నలుగురికి ఏడేళ్ల పాటు జైలు శిక్ష ఖరారు చేసింది. అలాగే, దోషులకు రూ.10వేలు చొప్పున జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించింది. ఓబుళాపురం మైనింగ్ కంపెనీకు రూ.2 లక్షలు జరిమానా విధించింది. ఈ కేసులో అప్పటి గనుల శాఖ మంత్రిగా ఉన్న సబితా ఇంద్రారెడ్డికి ఉపశమనం లభించింది. ఆమెతో పాటు అప్పటి పరిశ్రమల శాఖ కార్యదర్శి కృపానందంను సీబీఐ కోర్టు నిర్దోషులుగా ప్రకటించింది. మరోవైపు ఓబుళాపురం అక్రమ మైనింగ్ కేసులో నలుగురు దోషులకు తెలంగాణ హైకోర్టు ఇటీ-వల బెయిల్ మంజూరు చేసింది. గాలి జనార్ధనరెడ్డితో పాటు , ఆయన పీఏ అలీఖాన్, బీవీ శ్రీనివాస్‌రెడ్డి, రాజగోపాల్‌కు బెయిల్ ఇచ్చింది.

# చేనేతలపై జిఎస్టీని ఎత్తేయండి

మొదటిపేజీ తరువాయి..

ప్రభుత్వం విధించిన 5 శాతం జీఎస్టీతో ప్రస్తుతం ఆ రంగం తీవ్రమైన సమస్యలు ఎదుర్కొంటోందని ప్రధాని, కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. జీఎస్టీ వల్ల నష్టపోతున్న నేతన్నలు తమ సంప్రదాయ వృత్తిని వదిలి వలస వెళ్లాల్సిన పరిస్థితి వస్తోంది. సాధారణంగా ఖాదీ రంగం, చేనేతరంగం రెండూ సహజ సిద్ధమైన గ్రామీణ పరిశ్రమలుగా ఒకే విధంగా ఉన్నప్పటికీ.. ఖాదీ ఉత్పత్తులపై జీఎస్టీ మినహాయింపు ఉండగా, చేనేత ఉత్పత్తులపై 5 శాతం జీఎస్టీ కొనసాగించడం అన్యాయం. చేనేత కార్మికుల ప్రయోజనాలు కాపాడటంతోపాటు నిరంతరం ఉపాధి కల్పించేందుకు భారతీయ చేనేత కళా వారసత్వం భావితరాలకు అందించ డా నికి చేనేత ఉత్పత్తులపై 5 శాతం జీఎస్టీ మినహాయించే విధంగా కేంద్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని మంత్రి తుమ్మల విజ్ఞప్తి చేశారు.

# కూకట్‌పల్లిలో దారుణ హత్య

మొదటిపేజీ తరువాయి..

తెలుసుకున్న స్థానికులు ఘటనా స్థలానికి భారీగా చేరుకు న్నారు. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు కూకట్‌పల్లి పోలీసులు ఘటనా స్థలానికి హుటాహుటీన చేరుకున్నారు. పోలీసులు చెబుతున్న వివరాల ప్రకా రం.. సహస్ర తల్లిదండ్రులు రేణుక, కృష్ణ ప్రైవేట్ ఉద్యోగులు. కొన్నాళ్లుగా కూకట్‌పల్లిలో నివసిస్తున్నారు. బాలిక తల్లిదండ్రులు ఉద్యోగ నిమిత్తం ఆఫీస్‌కు వెళ్లిన సమయంలో ఈ హత్య జరిగిందని తెలిపారు. చిన్నారి మృతి పట్ల పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. విగతజీవిగా ఉన్న తమ చిన్నారిని చూసి గుండెలవిసేలా రోధిస్తున్నారు. ఇంట్లో ఒకవేళ తమ కొడుకు కూడా ఉండి ఉంటే అతన్ని కూడా చంపేసేవారేమోనని చిన్నారి తల్లిదండ్రులు కన్నీరు మున్నీరవుతున్నారు. కుటు-ంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఇదిలా ఉండగా, బాలిక హత్యకు సంబంధించి చిన్నారి తల్లిదండ్రులు బంధువులపై అనుమానం వ్యక్తం చేస్తున్నట్టు తెలుస్తోంది. బాలికపై ఒక యువకుడు లైంగిక దాడికి యత్నించినట్టు- అనుమానిస్తున్నారు. ఎదురు తిరిగిన బాలికను పొడిచి చంపినట్లు- సమాచారం. సీసీ ఫుటేజ్‌లో ఓ యువకుడు ఇంటి నుంచి బయటకి వస్తున్న దృశ్యాల ఆధారంగా పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు.

# సిఇసిపై అభిసంశన

- సమాయత్తమవుతున్న కాంగ్రెస్
- కాంగ్రెస్ ఎంపీ ఇమ్రాన్ ప్రతాప్‌గఢీ ప్రకటన

**న్యూఢిల్లీ, నీలగిరివార్త :** ఓట్ల చోరీ జరిగిందని ఆరోపిస్తూ ఎన్నికల సంఘం లక్ష్యంగా విపక్షాలు తీవ్ర విమర్శలు చేస్తోన్న నేపథ్యం లో ప్రధాన ఎన్నికల కమిషనర్(సీఈసీ) జ్ఞానేశ్‌కుమార్‌పై అభిశంసనకు సిద్ధమవుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. దానికి సంబంధించి నోటీసును తీసుకు వచ్చేందుకు ప్రతిపక్ష సభ్యులు యోచన చేస్తున్నారని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. ఆ వ్యవహారంపై తాము త్వరలో నిర్ణయం తీసుకుంటామని కాంగ్రెస్ ఎంపీ ఇమ్రాన్ ప్రతాప్‌గఢీ మీడియాకు వెల్లడించా రు. సీఈసీని తొలగించాలంటే పార్లమెంట్ ఉభయ సభల్లో మూడింట రెండొంతుల మెజార్టీ అవసరం. అయితే ప్రతిపక్షాలకు పార్లమెంట్‌లోఅంతమంది సభ్యులు లేరు. ఇలాంటి చర్యను బిజెపి కూడా అం గీకరించదు. ఓట్ల చోరీపై కాంగ్రెస్ అగ్రనేత రాహు ల్‌గాంధీ ఆందోళన కార్యక్రమం మొదలుపెట్టిన నేపథ్యంలో జ్ఞానేశ్‌కుమార్ ఆదివారం ఎన్నికల కమిషనర్లు సుఖ్బీర్‌సింగ్ సంధు, వివేక్‌జోషీతో కలిసి మీడియాతో మాట్లాడారు. రాహుల్ తదితరులు చేస్తున్న ఆరోపణలకు గట్టిగా కౌంటర్ ఇచ్చారు.తన ఆరోపణలపై కాంగ్రెస్ ఎంపీ తగిన ఆధారాలనైనా సమర్పించాలని, లేదంటే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఆయన వద్ద ఆధారాలుంటే వారం రోజుల్లో ప్రమాణపత్రం రూపంలో సంతకం తో సమర్పించాలని అల్టిమేటం జారీ చేసారు. అలా చేయనిపక్షంలో ఆరోపణల్ని నిరాధారంగా పరిగణి స్తామని స్పష్టం చేశారు. ఈసీ భుజాలపై తుపాకీ పెట్టి ఓటర్లను లక్ష్యంగా చేసుకొని రాజకీయాలు చేసే వారి ఆటలు సాగవని తేల్చిచెప్పారు. ఈ నేపథ్యంలోనే అభిశం




సన వార్తలు వస్తున్నాయి. ఇదిలాఉంటే ఓటు చోరీ అంశంపై చర్చించాలని విపక్షాలు పట్టుపట్టడంతో ఎంపీల నినాదాల మధ్యే లోక్‌సభ కొనసాగుతోంది. మరోవైపు, రాజ్యసభ మధ్యాహ్నం రెండు గంటల వరకు వాయిదా పడింది. బిహార్‌లో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణను ఓటు చోరీకి దొరికిన నూతన ఆయుధంగా రాహుల్ గాంధీ అభివర్ణించారు. ఈమేరకు తన వాట్సప్ ఛానల్‌లో పోస్టు పెట్టారు.గత లోక్‌సభ ఎన్నికల్లో ఓటేసిన వారిని ప్రస్తుత జాబితా నుంచి తొలగించారని ఆరోపించారు.

# కోటిమందికి ఎఐ ఆధారిత పౌరసేవలు

- 2027 నాటికి సాకారమయ్యేలా కృషి
- ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల

**హైదరాబాద్- నీలగిరివార్త :** 2027 నాటికి ఏఐ ఆధారిత పౌరసేవలను కోటి మంది ప్రజలకు అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. 'ఏఐ - లెడ్ డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్ - ఛాంపియన్స్ కాటలిస్ట్స్ ప్రోగ్రామ్' పేరిట ఎమర్జింగ్ టెక్నాలజీస్ వింగ్(ఐటీ-శాఖ) ఆధ్వర్యంలో ప్రభుత్వాధికారులకు జూబ్లీహిల్స్ లోని డా.ఎంసీఆర్ హెచ్‌ఆర్డీ ఇన్‌స్టిట్యూట్‌లో మూడ్రోజుల పాటు నిర్వహించనున్న శిక్షణా కార్యక్రమాన్ని సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తమది సమస్య వచ్చిన తర్వాత స్పందించే ప్రభుత్వం కాదన్నారు. ముందుగానే ఊహించి పరిష్కరించే చురుకైన, పారదర్శకమైన,




ముందుచూపున్న ప్రభుత్వమన్నారు. ఏఐ సహకారంతో ప్రజలు అడగకుండానే వారి ముంగిటకు పౌర సేవలను చేర్చే సరికొత్త తెలంగాణను నిర్మించాలన్నదే తమ సంకల్పమన్నారు. ఈ కొత్త తెలంగాణ 5 బిలియన్ డాలర్ల ఏఐ ఆర్థిక వ్యవస్థకు కేంద్రంగా మారుతుందని, వేలాది ఉద్యోగాలను సృష్టిస్తుందని వివరించారు. 'ఏఐ క్యాపిటల్ ఆఫ్ ది గ్లోబ్‌గా తెలంగాణ'ను తీర్చిదిద్దేందుకు అంతర్జాతీయ ప్రమాణాలతో ఏఐ సిటీ, ఏఐ యూనివర్సిటీ, తెలంగాణ ఏఐ ఇన్నోవేషన్ హబను అందుబాటులోకి తేబోతున్నామని చెప్పారు.దేశంలోనే తొలిసారిగా ఏఐ ఆధారిత తెలంగాణ డేటా ఎక్స్ఛేంజ్‌ను ప్రారంభించి ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్ గా నిలిచామన్నారు. ఇదే స్ఫూర్తితో 20 ప్రభుత్వ శాఖలకు చెందిన 300 రకాల పౌర సేవలను ఏఐ ఆధారిత ప్లాట్ ఫాంపై అందించేందుకు చర్యలు తీసుకుంటు-న్నామన్నారు. ఇందుకోసం ఆయా శాఖల నుంచి 250 మంది అధికారులను ఎంపిక చేసి... ఏఐ వినియోగంపై ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. వీరికి మూడు నెలల పాటు ఏఐ నిపుణులు మెంటార్లుగా వ్యవహరించి మార్గదర్శకత్వం చేస్తారని వివరించారు. కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణరావు, స్పెషల్ సీఎస్ సంజయ్‌కుమార్, డిప్యూటీ సెక్రెటరీ భవేష్‌మిశ్రా పాల్గొన్నారు.

# అధునాతనంగా ఇంటిగ్రేటెడ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు

- గచ్చిబౌలి కార్యాలయానికి 18న సిఎం శంకుస్థాపన
- అత్యుత్తమ సేవలు అందించడమే లక్ష్యమన్న పొంగులేటి

**హైదరాబాద్- నీలగిరివార్త :** రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు వచ్చే ప్రజలకు అత్యుత్తమ సేవలు అందించడానికి స్టాంప్స్ రిజిస్ట్రేషన్ల శాఖలో విప్లవాత్మకమైన సంస్కరణలు చేపట్టామని రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ సంస్కరణల వల్ల ప్రజలకు ఇప్పటికే పలు మెరుగైన సేవలు అందుతున్నా యని, భవిష్యత్తులో అత్యుత్తమ సేవలు అందించడానికి వీలుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేలా పరిపాలనకు ఇబ్బంది లేకుండా అవసరమైన చోట సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల పునర్వ్యవస్థీకరించి ఇంటిగ్రేటెడ్ కార్యాలయాలను నిర్మించబోతున్నామని వెల్లడించారు. ఈ కార్యాలయాల వల్ల పనితీరు మెరుగుపడడమే కాకుండా పర్యవేక్షణ సులభమవుతుందని అవినీతిని కూడా తగ్గించవచ్చని, కార్యాలయాల మధ్య పనిభారం సమానంగా ఉండడంతో పాటు దస్త్రాల ప్రాసెసింగ్ వేగవంతం అవుతుందన్నారు. మొదటి దశలో హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, సంగారెడ్డి నాలుగు జిల్లాల్లోని 39 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను 11 సమీకృత భవనాల పరిధిలోకి తీసుకురాబోతున్నామని తెలిపారు.రంగారెడ్డి ఆర్వో ఆఫీస్, గండిపేట, షేర్‌లింగంపల్లి, రాజేంద్రనగర్ నాలుగు ఆఫీసులను గచ్చిబౌలిలోని తెలంగాణ అకాడమీ ఆఫ్ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్‌మెంట్ కార్యాలయంలో ఇంటిగ్రేటెడ్ సబ్-రిజిస్ట్రార్ కార్యాలయంగా నిర్మిస్తున్నామన్నారు. ఈ కార్యాలయం ఒక రోల్ మోడల్ గా ఉంటుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ భవనానికి ఈనెల 20వ తేదీన శంకుస్థాపన చేయనున్నారని తెలిపారు.శంకుస్థాపనకు సంబంధించిన ఏర్పాట్లపై సోమవారం అధికారులతో మంత్రి సమీక్షించారు. అబ్దుల్లాపూర్, పెద్ద అంబర్‌పేట్,హయత్‌నగర్,వనస్థలిపురంనకు సంబంధించి కోహెడ్‌లో,మహేశ్వరం, ఇబ్రహింపట్నం,శంషాబాద్‌కు సంబంధించి మహేశ్వరం మండలంలోని మంకాల్‌లో,ఆర్వో మేడ్చల్, కుత్బుల్లాపూర్, కీసర, శామీర్‌పేట్‌కు సంబంధించి కండ్లకోయలో ఉప్పల్, నారపల్లి,కాప్రా, ఘట్‌కేసర్, మల్కాజ్‌గిరికి సంబంధించి బోడుప్పల్‌లో బంజారాహిల్స్, ఎస్‌ఆర్‌నగర్, గోల్కొండకు సంబంధించి బంజారాహిల్స్‌లో,ఆజంపూరా, చార్మినార్, దూద్‌బౌలి సంబంధించి మలక్‌పేటలో ఇంటిగ్రేటెడ్ కార్యాలయాలను నిర్మిస్తున్నామని మరో పదమూడు సబ్ రిజి స్టార్ కార్యాలయాల కోసం 4 చోట్ల ఇంటిగ్రేటెడ్ భవనాల కోసం స్థలాలు గుర్తించాలని కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు.

# భాగ్యనగరం బహుచిరాకే!

మొదటిపేజీ తరువాయి..

కాపాడేందుకు మహత్తర నిర్ణయం తీసుకుని అమలుపరిచారు. కర్ణాటక రాష్ట్రం బెంగళూరు నుంచి సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్యను ప్రత్యేకంగా పిలిపించి జంట జలాశయాలను నిర్మించి, ఎగువ ప్రాంత వరదలకు అడ్డుకట్ట వేశారు. ఆయనకు ఉన్న ముందు చూపు, దార్శనికత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు లేనే లేదని, ప్రస్తుతం పాలిస్తున్న సీఎం రేవంత్ రెడ్డికి అంతకన్నా లేదని నగర పౌర సమాజం విమర్శిస్తున్నది. నగరంపై కుండపోత వానల కంటే ప్రభుత్వం కుండపోతలా కురిపిస్తున్న నిర్లక్ష్యంతోనే నగరం నానా అవస్థలు పడుతున్నదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నది. గ్రేటర్ హైదరాబాద్ కోటి మందికిపైగా నివసిస్తున్న నగరం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వేల కోట్ల రూపాయల ఆదాయాన్ని ఆర్జించి పెడుతూ, ఎక్కడి నుంచి వచ్చినవారికైనా ఉపాధి కల్పిస్తున్న మహా నగరం. దీనిపై తెలంగాణ ప్రభుత్వ పెద్దలకు స్పష్టమైన అవగాహనతోపాటు.. కనీస దూరదృష్టి లేదన్న విమర్శలు చాలా కాలం నుంచే ఉన్నాయి. దున్నపోతు ఈనింది అంటే దూడను కట్టేయండనే తీరుగా ప్రభుత్వ పెద్దలు వ్యవహరిస్తున్నారనే అభిప్రాయాలు గట్టిగానే వినిపిస్తున్నాయి. హైదరాబాద్ నగరం న్యూయార్క్ నగరాన్ని మించిపోయిందని ఎవరైనా సెలెబ్రేటీ చెబితే వెంటనే తమ భజన బృందంతో సోషల్ మీడియాలో రంగురంగుల వీడియోలు, ఫొటోలతో ప్రచారం చేయించుకుంటారు. పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు ముందుకు వస్తే తమ చలవేనని గొప్పలు చెప్పుకుంటారు. కానీ చిన్నపాటి వర్షానికి రోడ్లన్నీ జలమయం అయి ఎక్కడికక్కడ ట్రాఫిక్ నిలిచిపోతే పరిష్కారానికి శాశ్వత చర్యలు తీసుకోరు. వర్షం వస్తే రోడ్లపై నిలువ ఉంటాయని, చెరువులు, నాలాలు కబ్జా కావడంతోనే ఈ దుస్థితి వచ్చిందంటూ దానిపై నెట్టేసి తమ బాధ్యతల నుంచి తప్పుకుంటారని ఒక పౌరుడు తన ఆవేదన వ్యక్తం చేశాడు. గత నాలుగు దశాబ్దాలుగా ఇబ్బడి ముబ్బడిగా పెరుగుతున్న గ్రేటర్ హైదరాబాద్ లో ప్రధాన సమస్యలు ఏంటీ?ఏ సమస్యకు ప్రాముఖ్యత నివ్వాలి? ఎలా పరిష్కరించాలనే దానిపై పాలకులకు స్పష్టత, దీర్ఘకాలిక లక్ష్యం లేనే లేదని ఆయన అంటున్నారు. గ్రేటర్ హైదరాబాద్ లో వర్షాలు కురిసినప్పుడు ట్రాఫిక్ కు అంతరాయం లేకుండా ఏ చర్యలు తీసుకోవాలనే దానిపై శాస్త్రీయంగా ఆలోచించకపోవడం పౌరులకు శాపంగా పరిణమించిందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. విదేశాల్లో అమలవుతున్న అత్యుత్తమ విధానాలను అధ్యయనం చేసే చొరవ తీసుకోవడం లేదు. అప్పుడెప్పుడో కిర్లోస్కర్ కమిటీ నివేదిక ఇవ్వగా అది దుమ్ముకొట్టుకుని అటకెక్కింది. తాజాగా జీఐఎస్ పేరుతో నాలాలు అనుసంధానం అంటూ పట్టణాభివృద్ధి అధికారులు భజన మొదలు పెట్టారు. కాంటూర్ ను బట్టి నాలాలను ఎక్కడి వరకు తీసుకువెళ్లాలి? వాన వచ్చినప్పుడు నీళ్లుఎక్కడెక్కడ నిల్చుంటున్నాయి? అనే అంశాలపై ఇటీవలే జీఐఎస్ సర్వే నిర్వహించారు. ఈ సర్వే పై జీహెచ్‌ఎంసీ ఉన్నతాధికారులు కూడా ప్రచారం చేసుకుంటున్నారు. ఇది అమలు చేస్తే హైదరాబాద్ నగరం గ్లోబల్ సిటీగా అవతరిస్తుందని, నీళ్లు కన్పించవని చెబుతుండడం విశేషం. గ్రేటర్ హైదరాబాద్‌లో గత రెండు వారాలుగా కురుస్తున్న వర్షాలతో జనజీవనం ఎక్కడికక్కడ స్తంభించి పోతున్నది. వర్షం వస్తుందంటే జనాల్లో వణకుడు మొదలయి భీతిల్లిపోతున్నారు. ఒకటి రెండు సెంటిమీటర్ల వాన వస్తే రోడ్లపై వాహనాలు నెమ్మదిస్తాయి. ఇక ఆ పైన నాలుగైదు సెంటిమీటర్లు వర్షం వస్తే ఇక అంతే సంగతులు. రోడ్ల మీద వర్షం నీరు గోదావరి నది మాదిరి వరదలై పారుతుంది. ఒకటి రెండు అడుగులు కూడా వాహనాలను ముందుకు కదలనిచ్చే పరిస్థితి ఉండదు. ఏడెనిమిది సెంటిమీటర్ల వాన వస్తే నడిరోడ్లపై వాహనదారులు జాగారం చేయాల్సిందే. గంటల కొద్దీ రోడ్ల మీద వేచి ఉండక తప్పదు. నెమ్మది నెమ్మదిగా ముందుకు వెళ్తూ ఇంటికి చేరుకోవడానికి రెండు నుంచి మూడు గంటల సమయం తీసుకుంటుంది. జంక్షన్లు వాహనాలతో కిక్కిరిసిపోయి ఉంటాయి. ఇక మాదాపూర్ హైటెక్ సిటీ పరిసర ప్రాంతాలలో కిలోమీటర్ల కొద్దీ వాహనాలు బారులు తీరి ఉంటాయి. ఈ మూల ఆ మూల అనే తేడా లేకుండా గ్రేటర్ హైదరాబాద్ మొత్తం ట్రాఫిక్‌లో కిక్కిరిసి పోయి వాహనదారుల సహనానికి పరీక్ష పెట్టింది. వర్షాల ధాటికి ట్రాఫిక్ ను నియంత్రించలేమంటూ సైబరాబాద్ పోలీసులు చేతులెత్తేశారు. ఐటీ ఉద్యోగులకు వర్క్ ఫ్రం హెూమ్ ఇవ్వాల్సిందిగా పోలీసులు వేడుకోవాల్సిన దుస్థితి తెచ్చారు. అయినప్పటికీ ఆ ప్రాంతంలో ట్రాఫిక్ ఝంజాటం తప్పడం లేదు. భారీ వర్షాలతో నగరం అతలాకుతలం అయి జనజీవనానికి ఇబ్బందులు తలెత్తిన సందర్భంలో ముఖ్యమంత్రి సమీక్షలు నిర్వహించడం, ఏదో చేస్తున్నామని ప్రకటనలు గుప్పించడం మినహా ఆ తరువాత అవి కార్యరూపం దాల్చడం లేదని పరిశీలకులు విమర్శిస్తున్నారు. వరదనీటి ముప్పుపై శాస్త్రీయ కోణంలో సమస్యను పరిష్కరించేందుకు ఏమాత్రం శ్రద్ధ చూపించడం లేదని అంటున్నారు. గత నాలుగు దశాబ్దాలుగా ఎక్కడెక్కడ వాన నీళ్లు పొంగిపొర్లుతూ ప్రజలకు కంటినిండా కునుకు లేకుండా చేస్తున్నాయి. వర్షం తరువాత తలెత్తుతున్న సమస్యలు ఏంటి? ట్రాఫిక్‌కు కలుగుతున్న అంతరాయాలేంటి? అనే విషయాలపై ప్రభుత్వ పెద్దలు సూక్ష్మస్థాయిలో సమీక్షించడం లేదు. ఇటీవల కురిసిన భారీ వర్షాలతో యావత్ గ్రేటర్ హైదరాబాద్ పండుటాకులా వణికిపోయింది. లోతట్టు ప్రాంతాలు మునిగిపోగా, ప్రధాన రహదారులు, గల్లీ రోడ్లు చెరువులను తలపించాయి. ప్రభుత్వం ఉందా, జీహెచ్‌ఎంసీ అధికారులు పనిచేస్తున్నారా?అంటూ ప్రజలు దుమ్మెత్తిపోశారు. ప్రజాగ్రహాన్ని గమనించారో? మరే కారణమో తెలియదు కాని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమీర్ పేట మైత్రివనం ప్రాంతంలో తనిఖీలు నిర్వహించి అక్కడి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్తులో ముంపు రాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆ తరువాత పట్టణాభివృద్ధి అధికారులు, మూసీ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఏం చర్యలు తీసుకుంటారో, నిధులు ఎక్కడినుంచి సమకూర్చుకుంటారో? వారికే తెలియాలని పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు.



# సామాజిక విప్లవానికి తెలంగాణ ఆదర్శం

- దేశంలో ఎక్కడా లేనివిధంగా కులగణన
- సచివాలయం ఎదురుగా సర్దార్ పాపన్న విగ్రహం
- డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క

**హైదరాబాద్- నీలగిరివార్త :** సామాజిక విప్లవానికి దేశంలోనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదర్శమని, సామాజిక న్యాయానికి కట్టుబడి సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోనీ యావత్ క్యాబినెట్ నిర్ణయాత్మక మార్పులు తీసుకువచ్చిందని డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క తెలిపారు. దేశంలో ఎక్కడా జరగని కుల గణన రాష్ట్రవ్యాప్తంగా విజయవంతంగా చేపట్టి బీసీలకు స్థానిక సంస్థలు, విద్య, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదించి గవర్నర్ కు పంపామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ చర్య దేశంలోనే చర్చకు దారితీసింది, కేంద్రం అనివార్యంగా కులగనన చేపట్టాల్సిన పరిస్థితిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిందని వివరించారు. అనేక అడ్డంకులు ఉన్నప్పటికీ వాటన్నిటినీ అధిగమించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేసిన నిర్ణయాన్ని ప్రతి బహుజనుడు ప్రతి గ్రామంలో విస్తృతంగా ప్రచారం చేయాలని డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క కోరారు.

# పన్ను పెంచేశారు!

మొదటిపేజీ తరువాయి..

రూపంలో సమీకరించనుందని అంచనా. కానీ ఈ నిర్ణయాన్ని బీఆర్‌ఎస్‌నేత హరీశ్‌రావు తీవ్రంగా విమర్శించారు. పేద, మధ్య తరగతి వర్గాలపై ఇది మరింత భారమని, చిన్న వ్యాపారులు, రైతులు నష్టపోతారని ఆయన వ్యాఖ్యానించారు. కార్లపై అదనంగా 20 నుంచి 25వేల రూపాయల వరకు భారం పడుతుందని ఆయన ఉదహరించారు. ఇక ఆటోమొబైల్ రంగం ప్రతినిధులు కూడా ఈ పెంపు పండుగ సీజన్ సేల్స్‌పై ప్రతికూల ప్రభావం చూపుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# ఇదో చెత్త సర్కార్

మొదటిపేజీ తరువాయి..

ఇతర ఆరోగ్య సమస్యలపై మున్సిపల్ శాఖ, జీహెచ్‌ఎంసీ, వైద్య ఆరోగ్యశాఖలు సమీక్షా, సమన్వయ సమావేశాలు నిర్వహించి, ముందస్తు చర్యలు చేపట్టేవి. కానీ ఇప్పుడా పరిస్థితులు కనిపించడం లేదు. ప్రజలు ఈసురోమని అలమటిస్తుంటే పాలకులు మాత్రం 'ఆర్‌ఆర్ ట్యాక్స్' వసూళ్లలో బిజీగా ఉన్నారు..!' అంటూ కాంగ్రెస్ సర్కార్‌పై ఆగ్రహం వ్యక్తంచేశారు.

# గురుకుల పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు

**అధికారులతో సమీక్షలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**హైదరాబాద్- నీలగిరివార్త :** గురుకుల పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలనే దిశగా చర్యలు చేపడతామని, విద్యా విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం వహించరాదని తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్పష్టం చేశారు.మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధ్యక్షతన సచివాలయంలో శాఖపరమైన సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వం తరపున సామాజిక సంక్షేమ శాఖకు అందాల్సిన నిధుల విషయమై సమీక్షా సమావేశం జరిగింది. నిధులపై విస్తృత చర్చ జరిపి, అన్ని అంశాలను సమగ్రంగా సమీకరించి కేంద్ర ప్రభుత్వానికి సమర్పించ డానికి నివేదిక సిద్ధం చేసినట్టు- మంత్రి గారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గత ప్రభుత్వంలో దీనిపై సమీక్ష చేయకుండా గత పాలకులు నిర్లక్ష్యం చేయడంతో, కేంద్ర ప్రభుత్వం నుండి రావాల్సిన నిధులు రాక పేద ప్రజలకు అందాల్సిన అనేక సంక్షేమ కార్యక్రమాలు నష్టపోయాయని తెలిపారు.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

నీలగిరి వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం
19.08.2025



# చంద్రమౌళీశ్వరుడికి పుష్పాభిషేకం

**నీలగిరి వార్త నారాయణఖేడ్ ఆగస్టు 18:**

నారాయణఖేడ్ వెంకటాపూర్ చౌరస్తాలో గల శ్రీ భక్త మార్కండేయ ఆలయంలో సోమవారం చంద్రమౌళీశ్వరుడికి ప్రత్యేక అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రత్యేక అభిషేకం, మహహారతి నిర్వహించగా మహిళలు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తులు చంద్రమౌళీశ్వరుడికి పుష్పార్చన, హనుమాన్ చాలీసా,గీతా పారాయణం,లలితా సహస్ర నామావళి కార్యక్రమాలు కొనసాగించారు.కాగా ప్రతి సోమవారం భక్త మార్కండే ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు పద్మశాలి కుల బాంధవుల ఆధ్వర్యంలో,భక్తుల సమక్షంలో వైభవంగా నిర్వహిస్తున్నారు.పూజా కార్యక్రమాల అనంతరం సామల సంగన్న స్వరూప దంపతులు లావణ్య సారీ సెంటర్ వారి ఆధ్వర్యంలో అన్నదాన ప్రసాద కార్యక్రమం చేపట్టారు. మేర్గు నర్సింలు దంపతులు హనుమంతరావు పేట గ్రామం వారు 30 భగవద్గీత పుస్తకాలను ఆలయంలో భక్తుల సౌకర్యార్థం అందజేశారు. ఇట్టి కార్యక్రమంలో భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న 375 వ జయంతి

**ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి ఆగస్టు 18**

ఎల్కతుర్తి మండలం వీరనారయణపూర్ గ్రామంలోని శ్రీ రేణుక ఏల్లమ్మ తల్లి ఆలయం వద్ద గౌడ కులస్తులు బహుజన విప్లవ వీరుడు గోల్కొండ మహారాజ్ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు అనంతరం రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయం చుట్టూ మొక్కలు నాటారు ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు గౌడ సంఘం కమిటీ తో పాటు గౌడ కుల భాందవులు పాల్గొన్నారు



# నియోప్రగతి ఉన్నత పాఠశాల లో ఘనంగా శ్రీకృష్ణజన్మాష్టమి వేడుకలు

**నీలగిరి వార్త నారాయణఖేడ్ ఆగస్టు 18 :**

నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలో గల నియోప్రగతి ఉన్నత పాఠశాలలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ కె.ప్రకాష్ తెలిపారు. సోమవారం ఈ సందర్భంగా చిన్నారులు వేసిన గోపిక, కృష్ణుల వేషధారణలు అందరిని ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కె.ప్రకాష్, కరస్పాండెంట్ కె.వెంకటరత్నం, పాఠశాల చైర్మన్ కమ్మరి గుండా చారి మరియు ఉపాధ్యాయబృందం, విద్యార్థులు మరియు పోషకులు పాల్గొన్నారు.



# నిబంధనలు విరుద్ధంగా డి.జే లు ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు తప్పవు ఎస్ఐ బొజ్జ మహేష్

- గణేష్ మండపాల వద్ద పోలీస్ శాఖ వారి అనుమతితో చిన్న స్పీకర్లు మాత్రమే ఏర్పాటు చేసుకోవాలి - ఎల్లారెడ్డి ఎస్ ఐ మహేష్

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలోని డి.జే యజమానులతో సమావేశం నిర్వహించి, డి.జే యజమానులు పోలీస్ వారి సూచనలు బేఖాతరు చేస్తూ నిబంధనలకు విరుద్ధంగా డి.జే నిర్వహించినట్లు అయితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఎస్.ఐ మహేష్ మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా డి.జే లు నిర్వహించినా, యాంప్లిఫైయర్ తో బాక్స్ లు ఏర్పాటు చేసినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో మండపాల వద్ద గాని, శోభాయాత్రలో గాని డి.జే లను వాడితే నిర్వాహకులు మరియు డి.జే యజమానులపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.మండపాల వద్ద చిన్న స్పీకర్లు మాత్రమే పోలీస్ శాఖ అనుమతితో వాడుకోవాలి. అవి కూడా రాత్రి 10 గంటల లోపు మాత్రమే వాడుకోవాలి.అధిక శబ్దాలు చేసే డి.జే ల వలన విద్యార్థుల చదువుకు, చిన్న పిల్లలు మరియు వృద్ధుల ఆరోగ్యానికి ఇబ్బందులు కలుగుతున్నాయని, అందుకే ఎట్టి పరిస్థితుల్లోనూ డి.జే లకు అనుమతి లేదని స్పష్టం చేశారు.డీజే లు వాడితే వాహనాలను సీజ్ చేసి, యజమానులు, నిర్వాహకులపై కేసులు నమోదు చేసి కోర్టుకు పంపిస్తాం.
నిబంధనలు ఉల్లంఘించిన వారిపై పబ్లిక్ న్యూసెన్స్ కేసులు, బి ఎన్ ఎస్ ఎస్ ప్రకారం బైండోవర్ చర్యలు కూడా తీసుకుంటాం. డయల్ 100 కాల్స్, సోషల్ మీడియా ఫిర్యాదులు వచ్చిన వెంటనే వెంటనే స్పందించి డి.జే యజమానులపై చర్యలు తీసుకుంటాం.ప్రజలు కూడా సహకరించి, శాంతి భద్రతలను కాపాడటంలో పోలీసులకు తోడ్పడాలని కోరారు.ఈ సందర్భంగా ఈ రోజు డీజే యజమానులను తహశీల్దార్ ముందు బైండోవర్ చేయడం జరిగింది.



# వానాకాలం పంట సాగుకు అవసరమైన యూరియా రైతులకు చేరేలా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని

- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు

**నీలగిరి వార్తా వికారాబాద్ జిల్లా ప్రతినిధి.**

సోమవారం మంత్రి తుమ్మల నాగేశ్వర రావు హైదరాబాద్ సచివాలయం నుంచి ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి కే.రామ కృష్ణ రావు, వ్యవసాయ కార్యదర్శి రఘునందన్ రావు లతో కలిసి యూరియా, ఎరువుల లభ్యత పై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సమీకృత జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్సు హాలు నుండి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్ పి నారాయణ రెడ్డి అదనపు కలెక్టర్ సుదీర్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ మే చివరి వారంలో వర్షాలు ప్రారంభం కావడం, జూలై, ఆగస్టు నెలలో మంచి వర్షాలు కురువడం వల్ల రాష్ట్రంలో వరి, పత్తి, మిర్చి, పప్పు దినుసులు వంటి అనేక రకాల పంటలు రైతులు ఒకేసారి సాగు చేయడం, మన రాష్ట్రానికి కేటాయించిన యూరియా స్టాక్ సరఫరాలో కేంద్ర ప్రభుత్వ వైఫల్యం వంటి వివిధ కారణాల వల్ల కొంత యూరియా సమస్య ఉందని అన్నారు. చైనా, జర్మనీ, ఇరాన్, యుమాన్ వంటి పలు దేశాల నుంచి రావాల్సిన యూరియా సరఫరా కావడం లేదని అన్నారు. మొత్తం మూడు లక్షల మెట్రిక్ టన్నుల తక్కువ సరఫరా జరిగిందని మంత్రి తెలిపారు. మన దగ్గర గతంలో ఉన్న 2 లక్షల మెట్రిక్ టన్నుల స్టాక్ తో రైతులకు ఇప్పటి వరకు కొంత మేర సరఫరా చేసామని అన్నారు. రుణ మాఫీ, రైతు భరోసా, సన్న వడ్లకు బోనస్, ఉచిత కరెంట్ , రైతు బీమా, ధాన్యం కొనుగోలు వంటి అనేక రైతు సంక్షేమ కార్యక్రమాలకు ప్రభుత్వం ఇప్పటివరకు లక్షా 13 వేల కోట్లు ఖర్చు చేసిందని, యూరియా కోసం రైతులు గంటల సమయం లైన్ లో నిలబడటం వల్ల కొంత అసంతృప్తి చెందుతున్నారని మంత్రి తెలిపారు. రాబోయే 45 రోజుల పాటు యూరియా సరఫరా పై కలెక్టర్లు ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. మండల స్థాయిలో స్టాక్ వివరాలు మానిటరింగ్ చేయాలని, ఎక్కడ అవసరం ఉంటే అక్కడికి యూరియా తరలించాలని అన్నారు. ప్రస్తుతం ప్రైవేటు డీలర్ల వద్ద 35 వేల మెట్రిక్ టన్నుల యూరియా స్టాక్ అందుబాటులో ఉందని, అది సక్రమంగా విక్రయం జరగాలని అన్నారు. ప్రస్తుతం ఉన్న స్టాక్ పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని, పరిశ్రమలకు యూరియా డైవర్ట్ కావడానికి వీలు లేదని, రైతులు అధికంగా స్టాక్ పెట్టుకోవద్దని, అవసరం మేరకే కొనుగోలు చేసేలా అవగాహన కల్పించాలని అన్నారు.యూరియా సరఫరా పై పత్రికలో వ్యతిరేక వార్తలు రాకుండా ముందస్తుగా పరిస్థితుల గురించి పాత్రికేయులకు వివరించాలని అన్నారు. యూరియా సరఫరా చేసేందుకు చేపట్టిన చర్యలు రైతులకు మీడియా ద్వారా తెలిసేలా చూడాలని అన్నారు. సీఎస్ కే.రామకృష్ణారావు మాట్లాడుతూ, రాష్ట్రంలో ఒక వైపు విస్తారంగా వర్షాలు కురుస్తున్నప్పటికీ యూరియా కొరత కొంత ఇబ్బందులకు గురి చేస్తుందని అన్నారు. జియో పొలిటికల్ కారణాల వల్ల దేశానికి యూరియా సరఫరా సరఫరా దెబ్బతిందని, రామగుండం ఆర్.ఎఫ్.సి.ఎల్ ప్లాంట్ లో సాంకేతిక కారణాలవల్ల ఉత్పత్తి పలుమార్లు నిలిచిపోవడం వంటి కారణాల వల్ల మన దగ్గర కొంత యూరియా కొరత ఉందని అన్నారు. యూరియా, ఇతర ఎరువుల లభ్యత వివరాలను కలెక్టర్ లు ప్రతిరోజు పర్యవేక్షించాలని అన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, మార్క్ ఫెడ్, ప్రైవేట్ కంపెనీల వద్ద మండల




స్థాయి వరకు స్టాక్ ఎంత ఉందో రెగ్యులర్ మానిటరింగ్ చేయాలని అన్నారు. మండలాల వారీగా సాగు ఎంత అవుతుంది, ఎరువుల లభ్యత బేరీజు వేసుకొని అందుబాటులో ఉన్న ఎరువుల స్టాక్ సమర్థవంతంగా , శాస్త్రీయంగా కేటాయింపు చేయాలని సూచించారు. ప్రతిరోజు జిల్లాలకు ఎరువుల రేక్ స్టాక్ ఎంత వరకు రాబోతున్నాయి వంటి అంశాలను కలెక్టర్ కు ముందస్తుగా తెలియజేస్తామని అన్నారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న యూరియా వ్యవసాయం కోసం మాత్రమే వినియోగించేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని, రైతులు ముందస్తుగా కొనుగోలు చేసి స్టాక్ పెట్టుకోవద్దని, ప్రస్తుత అవసరాల కోసం మాత్రమే యూరియా కొనుగోలు చేయాలని అన్నారు.వ్యవసాయ అధికారులతో పాటు జిల్లాలో ఇతర ముఖ్యమైన అధికారులతో టాస్క్ ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేసి ప్రైవేట్ ఎరువుల డీలర్ల షాపు లను ఆకస్మిక తనిఖీ చేయాలని అన్నారు. యూరియా అవసరం ఉన్న పరిశ్రమలు జిల్లాలో ఉంటే వాటిని ఆకస్మిక తనిఖీ చేయాలని, వ్యవసాయ సంబంధిత ఎరువులను పరిశ్రమల కోసం వినియోగిస్తున్నట్లు తెలిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని సిఎస్ ఆదేశించారు. జూన్, జూలై నెలల్లో అధికంగా యూరియా కొనుగోలు చేసిన బయ్యర్స్, రెగ్యులర్ గా కొనుగోలు చేసే బయ్యర్స్ వివరాలను ట్రాక్ చేయాలని, వీరు ఎక్కడైనా యూరియా డైవర్ట్ చేస్తున్నారా పరిశీలించాలని అన్నారు. జిల్లాలలో అవకాశం ఉన్న చోట ప్రత్యామ్నాయంగా డ్రోన్ ద్వారా నానో యూరియా, డిఏపి కాంప్లెక్స్ ప్రోత్సహించాలని సి.ఎస్ తెలిపారు. వీడియో కాన్ఫరెన్సు లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ జిల్లా లో ఆగష్టు నెలకు సంబంధించి 11,200 మెట్రిక్ టన్నుల యూరియా ఉందని, ఇప్పటివరకు 4250 మెట్రిక్ టన్నుల యూరియా విక్రయించడం జరిగిందని, వరి నాట్లు వేసే దశలో ఉన్నది, ఈ నెల చివరి నాటికి రైతులకు మొదటి దఫా యూరియ అందుబాటులో ఉందని, జిల్లా లో టాస్క్ పోర్సు బృందాలను ఏర్పాటు చేస్తామని , నానో యూరియ వాడకం పై రైతులకు అవగాహనా కలిపిస్తామని తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్సు లో అసిస్టెంట్ కలెక్టర్ హర్ష్ చౌదరి, వ్యవసాయ అధికారి రాజా రత్నం, జనరల్ మేనేజర్ మహేశ్వర్, మార్కెటింగ్ అధికారి సారంగా పాణి , సంబంధిత అధికారులు తదితరలు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రావణ సోమవారం షానంగిపల్లి రాజరాజేశ్వర ఆలయంలో కార్యక్రమాలు

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి**

శ్రావణమాసం చివరి సోమవారం సందర్భంగా ఎల్లారెడ్డి మండలం వెల్లుట్ల గ్రామ శివారులో ఉన్న అత్యంత ప్రాచీనమైన శానాంగిపల్లి రాజరాజేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించడం జరిగింది. అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాత విశ్వనాథం యాదవ్, వెల్లుట్ల గ్రామ మాజీ సర్పంచ్ సాయిలు, బంధం భూమయ్య గుప్త, కూర శివకుమార్ గుప్తా, రాజ గౌడ్, వెల్లుట్ల గ్రామ నాయకులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కుర్మ సాయిబాబా పలువురు నాయకులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమానికి పలు దూర ప్రాంతాల నుంచి కూడా భక్తులు హాజరు కావడం జరిగింది కొన్ని వందల సంవత్సరాలుగా ప్రసిద్ధి చెందింది. కొన్ని వందల సంవత్సరాల క్రితం ఇక్కడి నుంచి వేములవాడ రాజరాజేశ్వరుడు వేములవాడలో వెలిశాడు అని పలువురు తెలియజేశారు .అంతే కాకుండా వేములవాడలో రథం కదలాలి అంటే ఈ ఆలయం గురించి తలుచుకోగానే రథం కదులుతుందని స్థల పురాణం చెప్తుంది. ఇక్కడ శివ స్వామి మాట్లాడుతూ ఇక్కడికి వచ్చిన భక్తులకు ఎలాంటి లోటు ఉండదని ముఖ్యంగా ఆరోగ్య సమస్యలు తక్షణమే పరిష్కారం అయ్యాయని ఆ రాజరాజేశ్వరుని కృపకు భక్తులు ప్రాప్తులు కావాలని తెలియజేశారు



# కలెక్టరేట్లో ఘనంగా శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాలు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

తేదీ 18-08-2025 నాడు, స్థానిక కలెక్టరేట్ కార్యాలయంలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించబడ్డాయి.
ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సర్దార్ సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ "సర్వాయి పాపన్న 1650లో వరంగల్ జిల్లా రఘునాథపాలెం మండలం, కిలాషపూర్ గ్రామంలో జన్మించారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి 1675లో సర్వాయిపేటలో రాజ్యం స్థాపించారు. గోల్కొండ కోటపై 12,000 మంది గెరిల్లా సైనికులతో దాడి చేసి, వరంగల్%-%భువనగిరి ప్రాంతాలను జయించారు. భువనగిరిని రాజధానిగా చేసుకొని 30 సంవత్సరాల పాటు పరిపాలించారు" అని వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చందర్ నాయక్, డిబిసిడిఓ సయ్యద్ రఫీక్, అసిస్టెంట్ బిసిడిఓ చక్రధర్, గౌడ సంఘం నాయకులు రాజా గౌడ్, పల్లె రమేశ్ గౌడ్, తిరుమల గౌడ్, బహుజన నాయకులు కొత్తపల్లి మల్లయ్య, శివరాములు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# దేవునిపల్లిలో భక్తి శ్రద్ధలతో సింధూర పూజ రాధాకృష్ణుల్లా మెరిసిన చిన్నారులు

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని నాలుగవ వార్డు దేవునిపల్లి గ్రామంలో శ్రావణమాసం చివరి సోమవారం భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. గ్రామమంతా ఉదయం నుండి పండగ వాతావరణం అలుముకుంది. స్థానిక హనుమాన్ గుడిలో ప్రత్యేక అలంకరణలు చేసి సింధూరం పూజను నిర్వహించారు. గ్రామ పెద్దలు, మహిళలు, యువతతో పాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దేవుని ఆశీస్సులు పొందారు. పూజ అనంతరం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం జరిగింది. భక్తులందరికీ ప్రసాదం పంపిణీ చేయడంతో గ్రామమంతా ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది. అనంతరం కృష్ణాష్టమి పురస్కరించుకొని సాయంత్రం గుడి ప్రాంగణంలో చిన్నారులు రాధా కృష్ణ వేషధారణలతో ముద్దుగుమ్మలుగా అలరించారు. పిల్లల ఆటపాటలు, వారి అల్లరులు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. గోపాల కలువ నిర్వహిస్తూ చిన్నారులు ఉట్టి కొట్టి ప్రేక్షకులను అలరించారు. గ్రామ ప్రజలు, మహిళలు, యువకులు అధిక సంఖ్యలో హాజరై చిన్నారులను అభినందించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ, ఇలాంటి వేడుకలు గ్రామ ఏకత్వానికి ప్రతీకగా నిలుస్తాయని, పిల్లలలో భక్తి భావం పెంపొందుతుందని తెలిపారు. పండుగను విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. గ్రామమంతా ఒకే తాటిపై పండగలో భాగమై, చివరి సోమవారం వేడుకలను ఘనంగా జరుపుకోవడం స్థానికంగా విశేషంగా మారింది.

# నీలగిరివార్త సంపాదకీయం

## పార్లమెంట్ సమావేశాలు ఎందకు?

బీహార్‌లో ఓట్ల సవరణలో జరిగిన అవతవకలు వేరు...పార్లమెంట్‌లో చర్చించాల్సిన అంశాలు వేరు. ఈ రెంటినీ ఒకే గాటన కట్టిన విపక్షాలు పార్లమెంట్ వర్షాకాల సమావేశాలను వృథా చేశాయి. సమస్యలపై చర్చించే అవకాశం ఉన్నా...ప్రభుత్వాన్ని నిలదీసే ప్రయత్నం చేయలేదు. కేవలం ఆందోళనతో తాము అనుకున్న లక్ష్యాన్ని చేరుకున్నారు. పార్లమెంట్‌ను స్తంభింపచేయడమే అతిపెద్ద గోల్ అన్నట్లుగా విపక్షాల తీరు కొనసాగింది. దీంతో జూలై 21న ప్రారంభమైన పార్లమెంట్ సమావేశాల్లో ఒక్కటే చర్చ జరిగింది. ఆపరేషన్ సిందూర్ తప్ప మరో అంశం చర్చకు రాలేదు. దీనికి విపక్షాలదే బాధ్యత. వీలైనన్ని ఎక్కువ సమస్యలు, ముఖ్యంగా ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను లేవనెత్తి చర్చించివుంటే బాగుండేది. ప్రతిపక్షాలు లేవనెత్తిన అంశాలపై చర్చ జరిపించడం కోసం అధికారంలో ఉన్నవారు ఎప్పుడూ ముందుకు రారు. అయితే వాయిదా తీర్మానాల రూపంలో వాటిని ప్రస్తావిస్తే కుదరదు. పార్లమెంట్ నిబంధనల మేరకు చర్చను కోరివుంటే బీహార్ ఓట్ల సవరణ అంశం కూడా చర్చకు వచ్చేది. కానీ విపక్షాలకు అలా చేయడం ఇష్టం లేదు. గందరగళం సృష్టిస్తేనే మంచిది. పార్లమెంటు సమావేశాలు ఒకప్పుడు అర్థవంతమైన చర్చలు, వాదోపవాదాలతో ఎంతో ఆసక్తి కలిగించేవి. ప్రధాన సమస్యలపై చర్చకు ప్రభుత్వాలు కూడా అనుమతించేవి. అయితే ఆనాటి నాకులు వేరు. వారు ఎంతో హుందాతనం కలిగిన వారు. కానీ ఇప్పుడు విపక్షాలకు సమస్యలపై చర్చ చేయడం కన్నా ప్రభుత్వం విమర్శలుచేశామా, పార్లమెంట్ నడవకుండా చేశామా లేదా అన్నదే ముఖ్యంగా కనిపిస్తోంది. అందుకే ఈ వర్షాకాల సమావేశాల్లో ఆపరేషన్ సిందూర్‌పై తప్ప ఏ అంశంపైనా చర్చ జరగకుండా పోయింది. 'ఆపరేషన్ సిందూర్' తర్వాత పార్లమెంటులో ప్రభుత్వం ఏదైనా జవాబు చెబుతుందా అని ప్రతిపక్షాలతో పాటు ప్రజలు కూడా ఆశించారు. కానీ రెండు రోజుల సుదీర్ఘ చర్చ, ప్రధానమంత్రి నరేంద్రమోదీ సుదీర్ఘ ప్రసంగం తర్వాత కూడా అనేక ప్రశ్నలకు జవాబులు లభించకుండా మిగిలిపోయాయి. ముఖ్యంగా పహల్గామ్ సంఘటనకు దారి తీసిన భద్రతా వైఫల్యం నుంచి ఆపరేషన్ సిందూర్ కేవలం 88 గంటల్లోనే ముగించిన తీరుపై ప్రజల్లో అనుమానాలు ఉన్నాయి. పాక్‌కు బుద్ధి చెప్పే అవకాశం వచ్చినా కాల్పుల విరమణకు అంగీకరించడం జరిగింది. ఇకపోతే ఈ ఆపరేషన్ తరవాత పాక్ పట్ల అమెరికా స్నేహంగా వ్యవహరించడం చూస్తున్నాం. సంఘటనకు కారకులైన ఉగ్రవాదుల ఆచూకీ, విదేశాంగ విధానం గురించి ప్రజల్లోను, ప్రతిపక్షాల్లోనూ ఉన్న ప్రశ్నలకు సమాధానాలు రాలేదు. ఇకపోతే బిహార్‌లో ఎస్ఐఆర్ పేరిట జరుగుతున్న ఓటర్ల జాబితా సవరణ గురించి ప్రతిపక్షాలు తీవ్ర గందరగోళం సృష్టిస్తున్నప్పటికీ దానిపై మాట్లాడేందుకు ప్రభుత్వం సిద్ధంగా లేదు.ఎస్ఐఆర్‌పై గందరగోళం జరుగుతున్న సమయం లోనే ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ దేశంలో ఓట్ల చోరీ జరుగుతోందని ఆరోపించారు. గత పార్లమెంటు ఎన్నికల్లో కర్ణాటకలో ఒక అసెంబ్లీ నియోజకవర్గంలోనే లక్షకు పైగా బోగస్ ఓట్ల పోలింగ్ జరిగిందని ఆయన సాక్ష్యాధారాలతో బయటపెట్టారు. దేశంలో ఎన్నికల కమిషన్ బీజేపీని గెలిపించేందుకు చేసే ప్రయత్నాల్లో భాగంగానే ఈ ఓట్ల చోరీ జరుగుతోందనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఎస్ఐఆర్ పైనే కాదు, ఓట్ల చోరీపై కూడా ఉభయ సభల్లో ప్రతిపక్షాలు వాయిదా తీర్మానాలు ప్రవేశపెట్టి చర్చను డిమాండ్ చేశారు. అయితే ఈ అంశాలపైచర్చకు పార్లమెంట్ రూల్స్ ప్రకారం అవకాశం ఉంది. కానీ విపక్షాలు దానిని ఉపయోగించుకోలేదు. పార్లమెంటులో చర్చించి ఎన్నికల సంస్కరణలపై ప్రతిపక్షాలతో కలిసి ఏకాభిప్రాయం తెచ్చేందుకు ప్రయత్నిస్తే బాగుండేది. ఒక్క బీహార్ గురించి కాకుండా మొత్తం ఎన్నికల సంస్కరణలపై చర్చించి ఉంటే విపక్షాలకు గౌరవం దక్కేది. దేశానికి ప్రయోజనం కలిగేది. దొంగ ఓట్లు లేకుండా పర్మినెంట్ ఓటర్ల ముసాయిదా ఉండేలా చేయించుకునే అవకాశం ఉండేది. అయితే విపక్షాల లక్ష్యం వేరు కనక వారు ఆ దిశగా ఆలోచన చేయలేదు. పార్లమెంటును సాగనివ్వకపోవడం వల్ల ప్రతిపక్షాలకు ప్రయోజనం లభించక పోవచ్చు. ప్రతిపక్షాలు లేవనెత్తుతున్న ప్రశ్నలకు జవాబు ఎప్పలేకపోతే,పార్లమెంటును వాయిదా వేసివుంటే విపక్షాల వాదనకు ప్రజల్లో ఆమోదం లభిస్తుంది. ప్రభుత్వం ప్రజలకు జవాబుచెప్పుకోలేని పరిస్థితిలో పడుతుంది. ప్రతిరోజూ పార్లమెంటు ఆవరణలో ప్రతిపక్షాలు నిర్వహిస్తున్న నిరసన ప్రదర్శనలు, ఎన్నికల కమిషన్‌కు ఊరేగింపుగా వెళ్ళి అనేకమంది అరెస్టు కావడం వంటి సంఘటనలు కావాలని కోరుకున్నవే. విపక్షాలు గందరగోళానికి ప్రాధాన్యం ఇచ్చారే తప్ప సమస్య పరిష్కారం కోసం కాదన్నది ముమ్మాటికీ నిజం. మొత్తంగా పార్లమెంట్ సమావేశాలను విపక్షాలు కావాలనే దుర్వినియోగ పరిచారు. కేవలం రాజకీయ ప్రయోజనాలు ఆశించి చేసిన వ్యవహారం తప్ప మరోటి కాదు. ఇదే సమయాన్ని ప్రజల కోసం ఉపయోగిం చుకుని, ఆయా అంశాలపై ప్రభుత్వాన్ని నిలదీసి ఉంటే బాగుండేది. విపక్షాల తీరు కారణంగా జిఎస్టి, ధరలు,నిరుద్యోగం, అమెరికాతో సంబంధాలు వంటి అనేకానేక అంశాలు చర్చకునోచుకోకుండా పోయాయి. గత ఐదారేళ్లుగా ఇలాగే జరుగుతోంది. ఇది వాంఛనీయంకాదు. పార్లమెంట్ అన్నది ప్రజల సమస్యలను చర్చించడానికి అన్న విషయం మరచిపోతున్నారు. అధికార, విపక్షాలకు ఇదో తంతుగా మారింది. ప్రజలు ఏమయితే మనకేంటన్న ధోరణిలో ఉన్నారు. ఓట్లు వేశారా, అధికారంలో ఉన్నామా లేదా అన్న తీరుమారాలి. ప్రధాన సమస్యల విషయంలో ఇకముందు అయినా పద్దతి మారాలి.

## చోడవరంలో నీటి మునిగిన ప్రాంతాలకు పునరావాసం, నష్ట పరిహారం చెల్లించాలి

### సి.పి.ఐ డిమాండ్



**చోడవరం నిలగిరి వార్త ప్రతినిధి**

అనకాపల్లి జిల్లా చోడవరం పట్టణంలో మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు వరద ముంపునకు గురైన ప్రాంతాల్లో నివాసితులకు తక్షణమే పునరావాసం, నష్టపరిహారం కల్పించాలని భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు రెడ్డిపల్లి అప్పలరాజు డిమాండ్ చేశారు. వరద ముంపు ప్రాంతాల్లో సోమవారం పర్యటించి, బాధిత కుటుంబాలను పరామర్శించారు. భారీ వానాలతో నీట మునిగిన ద్వారకా నగర్, బాలాజీ నగర్, రెల్లివీధి, గునిశెట్టి వారి వీధి, రైతు బజారు తడితర ప్రాంతాల్లో బాధిత ప్రజలు దిక్కు తోచని స్తితి లో, ఏమి చేయాలో తెలియక ఆందోళనకర రీతిలో ఉన్నారన్నారు. వరద నీటిలో మునిగిపోయిన కుటుంభాలు నిద్రాహారాలు లేక ఉండడానికి ఇబ్బంది పడతున్నారని తెలిపారు. వర్షపు నీరు, వాడుక నీరు పాత చెరువులోకి వెళ్లే డ్రైనేజీ కాలువలు నీరు పోయే మార్గాలను, రహదారులను ఆక్రమించి పెద్ద ఎత్తున బిల్డింగ్ నిర్మాణాలు చేపట్టడం వల్ల వర్షం నీరు వస్తే ఈ ప్రాంతాలు నీట మునుగుతాయని గతంలో కమ్యూనిస్టు పార్టీ ముందే హెచ్చరించిందని తెలిపారు. బడా బాబులు ఇచ్చే లంచాలకు కక్కుర్తి పడిన అధికారులు పాలకులు చోడవరంను నిండా ముంచేసారని తెలియజేశారు. డ్రైనేజీలు భూ ఆక్రమణల పై హైకోర్టులో ప్రజా ప్రయోజన రిట్ వేసినను స్పందించకుండా, లంచాలకు అలవాటు పడ్డ అధికారులు, ఎమ్మెల్యే అక్రమ నిర్మాణాలకు పర్మిషన్లు ఇవ్వడం అలవాటు అయిపోయిందన్నారు. చోడవరం మరో బుడుమూరు అవ్వకుండా ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే అక్రమ నిర్మాణం చేపట్టిన కాలువల పైన మరియు నీరు వెళ్లే మార్గాల్లో ఉన్న అక్రమ నిర్మాణాలు తొలగించి, వరద ముంపునకు గురవుతున్న పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలను రక్షించాల్సిందిగా డిమాండ్ చేస్తున్నారు. వర్షాలు వచ్చినప్పుడు అవస్థలు పడుతూ నిద్రాహారాలు లేక ఇబ్బందులు గురవుతున్నారని, అధికారులు, పాలకులు తక్షణమేస్పందించి నీటి మునిగిన ప్రాంతాలకు పునరావాసం కల్పించాలని, వరద నీటిలో నష్టపోయిన వారికి నష్టపరిహారం చెల్లించాలని సిపిఐ డిమాండ్ చేస్తోందన్నారు.

## అత్యవసరమైతే తప్ప ప్రజలు ఎవరు బయటకు రావద్దు

### పాడేరు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం చైర్పర్సన్ డప్పోడి వెంకటరమణ

**అల్లూరి జిల్లా పాడేరు నిలగిరి వార్త ప్రతినిధి**



బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోని కారణంగా అల్లూరి ఏజెన్సీవ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు అత్యవసరమైతే తప్ప ప్రజలు ఎవరు బయటకు రావద్దని, పాడేరు నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు, పాడేరు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం చైర్పర్సన్ డప్పోడి వెంకటరమణ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంగాళా ఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా ఏజెన్సీవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న దృశ్య ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని, వరదలు పొంగి ప్రవహించే దారిలో దాటడానికి ప్రయత్నించకూడదని ఆయన అన్నారు. వర్షాలు పడేటప్పుడు విద్యుత్ స్తంభాలను గాని వైర్లను గాని చేతులతో తాకవద్దని చెట్ల కింద పాడైన భవనాల్లో ఉండకూడదని సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని ఆయన అన్నారు. అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు చేయకూడదన్నారు. భారీ వర్షాల కారణంగా విద్యుత్ వైర్లు తెగిపోవడం స్తంభాలు పడిపోవడం లైన్ల పై చెట్లు కొమ్మలు పడిపోవడం వంటి పరిస్థితులు తలెత్తినప్పుడు ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సంబంధిత అధికారులకు ఫోన్ల ద్వారా సంప్రదించాలని ఆయన అన్నారు. అత్యవసరమైతే తప్ప ప్రజల ఎవరు బయటకు రావద్దని ఆయన సూచించారు.

## రాష్ట్రంలోనే డెలివరీలో ఎమ్మిగనూరు మొదటి స్థానం

- తప్పుడు సంకేతాలు ఇవ్వకుండా.. మంచిని ముందుకు తీసుకెళ్లాలి
- ఓటీ పరికరాల భద్రత కోసమే గదికి తాళం
- ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి

**ఎమ్మిగనూరు నీలగిరి వార్త (18 ఆగస్ట్)**

ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజలకు మంచి వైద్య సేవలు అందుతున్నాయని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయనాగేశ్వర్ రెడ్డి తెలిపారు. సోమవారం స్థానిక ఆసుపత్రిలో హెచ్ డిబి కమిటీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఆసుపత్రిలో ప్రస్తుతం ఓటి (ఆపరేషన్ థియేటర్) ఓల్డ్ బ్లాక్ లోనే కొనసాగుతున్నాయని, కొత్త బ్లాక్ లో ఉన్న పరికరాల భద్రత కోసం సిబ్బంది గదికి తాళం వేశారని దీన్ని కొందరు ఆస్పత్రికి తాళం వేశారని తప్పుడు ప్రకటనలు చేయడం మంచి పద్ధతి కాదన్నారు. నిన్నటి రోజు (ఆదివారం) నాడు ఆస్పత్రిలో ఏడు డెలివరీ, ముగ్గురికి ఎం.ఎల్.సీ (మెడికల్ లీగల్ కేసు), ఓపి 79 మందికి సేవలందించారని, అలాగే ఒక పోస్టుమార్టం కూడా చేశారని వివరించారు. తప్పుడు ప్రకటన ద్వారా ఆస్పత్రి ప్రతిష్ట దెబ్బ తింటుందని, వాస్తవాలు తెలుసుకొని చూపించాలన్నారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు ఇక్కడి వైద్యులు మంచి సేవలు అందిస్తున్నారని, ఇంకా కావాల్సిన సౌకర్యాలను ప్రభుత్వానికి ప్రతిపాదన పంపడం జరిగింది తెలిపారు. గత కాంట్రాక్టర్ ఆసుపత్రిలో ఓపి గది కట్టకుండా నిర్మాణం చేసి వెళ్లిపోయారని కూటమి ప్రభుత్వం వచ్చాక తాను ఓపి గది ఏర్పాటుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. మరోపక్క ఇక్కడకు ఫిజీషియన్ వైద్యులను కూడా అందుబాటులోకి తెస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోనే ఎమ్మిగనూరు ఆసుపత్రి డెలివరీలో మొదటి స్థానంలో నిలిచిందని స్పష్టం చేశారు. క్రిటికల్ కేర్ యూనిట్ కోసం కేంద్రానికి ప్రతిపాదన పంపించడం జరిగిందన్నారు. ఆసుపత్రిలో కావాల్సిన సిబ్బందిని పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. తప్పుడు సంకేతాలు ఇవ్వకుండా ప్రజలకు మంచి జరిగే విషయాలు కూడా ముందుకు తీసుకెళ్లాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో సూపర్డెంట్ సుధా, వైద్యులు మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.



## అర్బన్ బ్యాంకు సేవలు ఆదర్శం ఎమ్మెల్యే ముప్పిడి

### కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ అధ్యక్షునికి అభినందనలు

**కొవ్వూరు నిలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ అధ్యక్షులు మద్దిపాటి శివరామకృష్ణ స్వాతంత్రం దినోత్సవ వేడుకలో ఉత్తమ విశిష్ట సేవా పురస్కార అవార్డు వచ్చిన సందర్భంగా కొవ్వూరు లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం నియోజకవర్గ శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు తెలుగుదేశం సీనియర్ నాయకులు కార్యకర్తలుడైరెక్టర్లు ఆధ్వర్యంలో అభినందన సభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు. . ఈ సందర్భంగా శాసనసభ్యులు ది కోపరేటివ్ అర్బన్ బ్యాంక్ అధ్యక్షులు మద్దిపాట్ల శివరామకృష్ణ కి శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం మాట్లాడుతూ కో-ఆపరేటివ్ రంగంలో 44 సంవత్సరాల సుదీర్ఘ అనుభవం కలిగిన శివరామకృష్ణ కి రాజమండ్రిలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో ఉత్తమ విశిష్ట సేవా పురస్కార అవార్డు అందుకున్నారు. పర్యాటక శాఖా మంత్రి కందుల దుర్గేష్, జిల్లా కలెక్టర్ పి .ప్రశాంతి చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని, పురస్కారాన్ని అందుకోవడం అభినందనీయం అని అన్నారు బ్యాంకు అభివృద్ధికి కృషి చేసిన కమిటీ సభ్యులను సభ్యులను అభినందించారు. కమిటీ సభ్యులు కంఠ మణి రామకృష్ణారావు మాట్లాడుతూ క్రమశిక్షణలో ఆయనకు ఆయనే సాటి అని ప్రతి విషయంలో ముందు చూపుతో పనిచేస్తారని అన్నారు. ఏఎంసీ చైర్మన్ నాదెళ్ల శ్రీరామ్ చౌదరి మాట్లాడుతూ మాలాంటి యువ నాయకులను ప్రోత్సాహం చేయడంలోనూ భవిష్యత్తు కార్యాచరణలోనూ ఎలా మసులుకోవాలో ఆయన దగ్గర నేర్చుకోవాల్సినరు అవార్డు గ్రహీత మద్దిపట్ల శివరామకృష్ణ మాట్లాడుతూ అవార్డు సమిష్టి కృషితోను, క్రమ శిక్షణతో చేపట్టిన పని విజయానికి చేరువ చేస్తుందని, అని అన్నారు. ఇది నా ఒక్కడి విజయం కాదని మా పాలకవర్గం, మరియు మా ఖాతాదారుల అందరూ సహాయ సహకారాలతో ఈ పురస్కారం సాధించామని అన్నారు. భవిష్యత్తు లో మరిన్ని సేవలు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు అర్బన్ బ్యాంక్ డైరెక్టర్స్, పలువురు ప్రముఖులు, కూటమి నాయకులు కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు.



## వర్షాలకు కూలిన ఇల్లు

**అల్లూరి జిల్లా పాడేరు నిలగిరి వార్త ప్రతినిధి**

తుఫాను ప్రభావంతో గత రెండు రోజులుగా అల్లూరి జిల్లాలో కురుస్తున్న వర్షాలకు ఓ ఇల్లు శిధిలమైంది. అల్లూరు జిల్లాలోని లోలంగిపాడు గ్రామానికి చెందిన దొర చల్లమ్మ ఇల్లు తుఫాన్ తాకిడికి గురై శిధిలమైంది. దీంతో బాధితురాలు నిలువ నీడ లేక ఇబ్బందులు పడుతోంది. అధికారుల స్పందించి తనకు ఆర్థిక సహాయం అందించి గోడు సౌకర్యం కల్పించాలని ఆమె కోరుతున్నారు.



## మీరు దాడి చేస్తే.. బ్రహ్మోస్‌తో జవాబుచెబుతాం

### - పాక్ ప్రధాని వ్యాఖ్యలపై మండిపడ్డ ఓవైసీ

**హైదరాబాద్,ఆగస్ట్13 నీలగిరి వార్త**

తాము సింధూ జలాల కోసం ఎంత వరకైనా పోరాడతామన్న పాక్ ప్రధాని వ్యాఖ్యలపై మైదరాబాద్ ఎంపిఓవైసీ ఘాటుగా స్పందించారు. ఈ హెచ్చరికలపై తాజాగా హైదరాబాద్ ఎంపీ, ఏఐఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఒవైసీ స్పందించారు. అర్థంలేని మాటలు మాట్లాడొదంటూ ఫైర్ అయ్యారు. మీరు కయ్యానికి కాలు దువ్వితే మేము ఏం ఖాళీగా కూర్చొము అని సమాధానం ఇచ్చారు. మా వద్ద బ్రహ్మోస్ ఉన్నాయి. పాక్ ప్రధాని ఇలాంటి చెత్తమాటలు మాట్లాడటం మానుకోవాలంటూ హెచ్చరించారు. ఇలాంటి బెదిరింపులు భారత్ విషయంలో ఎంతమాత్రం పనిచేయవని స్పష్టం చేశారు. ఇక చాలు అయ్యిందేదో అయిపోయిందని అసదుద్దీన్ ఒవైసీ అన్నారు. గతంలో పాక్ ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్ 'అణు' హెచ్చరికలు చేయడాన్ని కూడా ఒవైసీ తిప్పికొట్టారు. భారత్ విషయంలో ఆయన మాట్లాడిన మాటలు, వాడిన పదజాలం గర్హనీయమని అన్నారు. అమెరికా వేదిక నుంచి ఆయన ఈ మాటలు మాట్లాడటం దురదృష్టకరమన్నారు.

## కొలిక్కిరాన సినీ కార్మికుల సమస్య

### ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు

**హైదరాబాద్,ఆగస్ట్13 నీలగిరి వార్త**

సినీకార్మికుల వేతనాల పెంపు అంశం ఇంకా కొలిక్కి రాలేదని నిర్మాత, ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు తెలిపారు. నిర్మాతలు, ఫెడరేషన్ నాయకుల మధ్య చర్చలు కొనసాగుతున్నాయని, మరో రెండు, మూడు సార్లు చర్చలు జరగాల్సి ఉందన్నారు. పని విధానాలకు అంగీకరిస్తే వేతనాలు పెంచేందుకు నిర్మాతలు సుముఖంగా ఉన్నట్లు- చెప్పారు. వేతనాలు పెంచాలని గత కొద్దిరోజులుగా ఫెడరేషన్ వాళ్లు డిమాండ్ చేస్తున్నారు. అయితే, నిర్మాతల నుంచి కొన్ని షరతులు ఉన్నాయి. ముఖ్యంగా 2018, 2022లలో జరిగిన అగ్రిమెంట్స్‌లో ఉన్న రెండు షరతులను వాళ్లు అమలు చేయడం లేదు. ముందు వాటిని ఒప్పుకోవాలి. వీటితో పాటు- మరో రెండు షరతులు కూడా ఉన్నాయి. ఇదే విషయాన్ని ఛాంబర్ ద్వారా వాళ్ల దృష్టికి తీసుకొచ్చాం. వాటిపై చర్చించి తుది నిర్ణయం తీసుకుంటే, వేతనాలు పెంచడానికి నిర్మాతలు సిద్ధంగా ఉన్నాం. రూ.2వేలు కన్నా తక్కువ వేతనం తీసుకునే వారికి ఒక పర్సంటేజీ ఆఫర్ చేస్తున్నాం. దాని కన్నా ఎక్కువ వేతనం తీసుకునే వాళ్లకు మరొక పర్సంటేజీ ఇవ్వాలని ప్రతిపాదించాం. ఫెడరేషన్‌లోని అన్ని యూనియన్‌లతో మాట్లాడుకుని వస్తే, దీనిని పరిష్కరిస్తాం. దాదాపు నాలుగు గంటల పాటు- జరిగిన సమావేశంలో అన్ని అంశాలను చర్చించాం. ప్రస్తుతం సానుకూల ధోరణిలో చర్చలు జరుగుతున్నాయని దిల్‌రాజు తెలిపారు.

# భద్రత, బందోబస్తు కొరకే గణేష్ ఆన్‌లైన్ నమోదు విధానం వికారాబాద్ జిల్లా ఎస్పీ కే. నారాయణ రెడ్డి

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

గణేష్ ఉత్సవాల సందర్భంగా ప్రజల భద్రత మరియు శాంతిభద్రతల పరిరక్షణ కోసం, గణేష్ మండపాల నిర్వాహకులు తప్పనిసరిగా పోలీసు శాఖ రూపొందించిన ఆన్‌లైన్ పోర్టల్‌లో తమ వివరాలను నమోదు చేసుకోవాలని వికారాబాద్ జిల్లా ఎస్పీ శ్రీ కే. నారాయణ రెడ్డి, ఐ.పి.ఎస్. గారు కోరారు. ఈ ఆన్‌లైన్ నమోదు కేవలం భద్రత, బందోబస్తు ఏర్పాట్ల కోసం మాత్రమేనని, దీనికి ఎటువంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదని, ప్రతి మండపం యొక్క సమాచారం అందుబాటులో ఉంటే, అత్యవసర పరిస్థితుల్లో లేదా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా భద్రతా చర్యలు తీసుకోవడానికి పోలీసులకు సులభంగా ఉంటుందని జిల్లా ఎస్పీ తెలిపినారు. మండప నిర్వాహకులు తమ కంప్యూటర్లు లేదా మొబైల్ ఫోన్‌ల ద్వారా https://policeportal.tspolice.gov.in/index.htm అనే లింక్‌ను ఉపయోగించి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇది గణేష్ విగ్రహాల ఏర్పాటుకు పోలీసు శాఖ అనుమతి కోసం ఒక సరళమైన ప్రక్రియ అని వివరించారు.

**గణేష్ మండప నిర్వాహకులకు ఎస్పీ సూచించిన ముఖ్య నిబంధనలు, జాగ్రత్తలు:**

విద్యుత్ భద్రత: షార్ట్ సర్క్యూట్‌లు జరగకుండా నివారించడానికి, మండపంలో మంచి నాణ్యత గల వైర్లు మరియు విద్యుత్ పరికరాలను మాత్రమే ఉపయోగించాలి. విద్యుత్ సరఫరా జాగ్రత్తగా ఉండేలా చూడాలి. మండపం వివరాలు: మండపం కమిటీ వివరాలు, బాధ్యత వహించే వారి పేర్లు, ఫోన్ నెంబర్లను మండపం వద్ద సులభంగా కనిపించేలా ప్రదర్శించాలి. అలాగే, స్థానిక పోలీస్ స్టేషన్ పోలీసు అధికారుల ఫోన్ నెంబర్లను కూడా అందుబాటులో ఉంచుకోవాలి. డీజేలు నిషేధం: మండపాల్లో డిజేలను, అధిక శబ్దం చేసే సౌండ్ సిస్టమ్‌లను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపయోగించరాదు. షెడ్ నిర్మాణం: విగ్రహం ప్రతిష్టించే ప్రదేశంలో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా, నాణ్యమైన, పటిష్టమైన షెడ్ ఏర్పాటు చేయాలి. నిఘా: మండపంలో 24 గంటలు ఒక వాలంటీర్ ఉండేలా చూసుకోవాలి. ఇది అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిరోధించడానికి తోడ్పడుతుంది. క్యూలైన్లు: భక్తుల సందర్శనను దృష్టిలో ఉంచుకొని, క్యూలైన్లను ఏర్పాటు చేసి, భక్తులకు ఇబ్బందులు కలగకుండా తగు చర్యలు తీసుకోవాలి. అగ్నిమాపక జాగ్రత్తలు: అగ్నిప్రమాదాలను నివారించడానికి మండపం వద్ద ఇసుక బకెట్లు, నీరు లేదా చిన్న అగ్నిమాపక యంత్రాన్ని అందుబాటులో ఉంచుకోవాలి. పాయింట్ పుస్తకం: నిర్వాహకులు తప్పనిసరిగా ఒక పాయింట్ పుస్తకాన్ని నిర్వహించాలి. పోలీసులు తనిఖీకి వచ్చినప్పుడు అందులో వివరాలు నమోదు చేసి సంతకం చేస్తారు. అనుమానాస్పద వస్తువులు/వ్యక్తులు: మండపం వద్ద ఏదైనా అనుమానాస్పద బ్యాగులు, వస్తువులు లేదా వ్యక్తులు



కనిపిస్తే వెంటనే డయల్ 100కు లేదా స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలి. వదంతులను నమ్మవద్దు: సామాజిక మాధ్యమాలలో వచ్చే ఎలాంటి తప్పుడు సమాచారాన్ని, వదంతులను నమ్మవద్దని ఆయన సూచించారు. ఏవైనా సందేహాలు ఉంటే వెంటనే సంబంధిత పోలీసు అధికారులను లేదా డయల్ 100కు, లేదా జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712670056కు కాల్ చేసి సమాచారం పొందాలని ఎస్పీ తెలిపారు.

# నిర్లక్ష్యం "కుండపోత" గ్రేటర్ హైదరాబాద్‌కు వాన గండం

**చినుకుపడితే చిగురుటాకులా వణికిపోయే హై"డరా"బాద్**

**భవిష్యత్తులో ఈ పరిస్థితి తలెత్త కుండా చూస్తామనే హామీల'వరద'?**

**కుండపోత వానల కంటే ప్రభుత్వం కుండపోతలా కురిపిస్తున్న నిర్లక్ష్యం**

**దుమ్ముకొట్టుకుని అటకెక్కిన కిర్లోస్కర్ కమిటీ నివేదిక**

**కాంటూర్ ను బట్టి నాలాలను ఎక్కడి వరకు తీసుకువెళ్లాలి?**

**వాన వచ్చినప్పుడు నీళ్లుఎక్కడెక్కడ నిల్చుంటున్నాయి?**

**అనేక అంశాలపై ఇటీవలే జీఐఎస్ సర్వే నిర్వహణతోనే సరి!**

**ఏదో మేలు జరుగుతుందని సర్వే పై జీహెచ్ఎంసీ అధికారులప్రచారం?**

**పట్టణాభివృద్ధి అధికారులు,మూసీ అధికారులతో సమావేశం**

**ఏమి చర్యలు తీసుకుంటారోనిధులు ఎలా సమకూర్చుతారో?ప్రశ్నార్థకం?**

**చెన్నూరి అన్వేషి**

**(ప్రత్యేక ప్రతినిధి నీలగిరివార్త)**

ఇక్కడ జవాబుదారీతనం లేకపోడం 'జోరువాన'! అలసత్వం 'ఉపరితల ఆవర్తనం'! కొరవడిన దూరదృష్టి 'అల్పపీడన ద్రోణి'! నిర్లక్ష్యం 'కుండపోత'! భవిష్యత్తులో ఇటువంటి పరిస్థితి తలెత్తకుండా చూస్తామనే హామీల'వరద'! ఇదీ చినుకుపడితే చిగురుటాకులా వణికిపోయేహై"దరా"బాద్ పరిస్థితి? ఉస్మానియా విశ్వవిద్యాలయ భవన సముదాయాలు ఆధునికతకు అద్దం పట్టేలా, తరతరాలు గుర్తుంచుకునేలా ఉండేందుకు నిజాం రాజు ఎంతో ముందు చూపుతో వ్యవహరించారు. నిపుణులైన వారితో కమిటీ వేసి, ఆరేడు దేశాలకు పంపించి, అక్కడి విశ్వ విద్యాలయాల నిర్మాణ శైలి ఎలా ఉందో? పరిశీలించి నివేదించాలని ఆదేశించారు.

హైదరాబాద్ నగరానికి వరదలు వచ్చి వేల మంది ప్రాణాలు కోల్పోతే చలించిన నిజాం రాజు వరదముప్పు నుంచి పౌరులను కాపాడేందుకు మహత్తర నిర్ణయం తీసుకుని అమలుపరిచారు. కర్ణాటక రాష్ట్రం బెంగళూరు నుంచి సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్యను ప్రత్యేకంగా పిలిపించి జంట జలాశయాలను నిర్మించి, ఎగువ ప్రాంత వరదలకు అడ్డుకట్ట వేశారు. ఆయనకు ఉన్న ముందు చూపు, దార్శనికత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు లేనే లేదని, ప్రస్తుతం పాలిస్తున్న సీఎం రేవంత్ రెడ్డికి అంతకన్నా లేదని నగర పౌర సమాజం విమర్శిస్తున్నది. నగరంపై కుండపోత వానల కంటే ప్రభుత్వం కుండపోతలా కురిపిస్తున్న నిర్లక్ష్యంతోనే నగరం నానా అవస్థలు పడుతున్నదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నది.

గ్రేటర్ హైదరాబాద్ కోటి మందికిపైగా నివసిస్తున్న నగరం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వేల కోట్ల రూపాయల ఆదాయాన్ని ఆర్జించి పెడుతూ, ఎక్కడి నుంచి వచ్చినవారికైనా ఉపాధి కల్పిస్తున్న మహా నగరం. దీనిపై తెలంగాణ ప్రభుత్వ పెద్దలకు స్పష్టమైన అవగాహనతోపాటు.. కనీస దూరదృష్టి లేదన్న విమర్శలు చాలా కాలం నుంచే ఉన్నాయి. దున్నపోతు ఈనింది అంటే దూడను కట్టేయండనే తీరుగా ప్రభుత్వ పెద్దలు వ్యవహరిస్తున్నారనే అభిప్రాయాలు గట్టిగానే వినిపిస్తున్నాయి. హైదరాబాద్ నగరం న్యూయార్క్ నగరాన్ని మించిపోయిందని ఎవరైనా సెలబ్రేటీ చెబితే వెంటనే తమ భజన బృందంతో సోషల్ మీడియాలో రంగురంగుల వీడియోలు, ఫొటోలతో ప్రచారం చేయించుకుంటారు. పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు ముందుకు వస్తే తమ చలవేనని గొప్పలు చెప్పుకుంటారు. కానీ చిన్నపాటి వర్షానికి రోడ్లన్నీ జలమయం అయి ఎక్కడికక్కడ ట్రాఫిక్ నిలిచిపోతే పరిష్కారానికి శాశ్వత చర్యలు తీసుకోరు. వర్షం వస్తే రోడ్లపై నిలువ ఉంటాయని, చెరువులు, నాలాలు కబ్జా కావడంతోనే ఈ దుస్థితి వచ్చిందంటూ దానిపై నెట్టేసి తమ బాధ్యతల నుంచి తప్పుకుంటారని ఒక పౌరుడు తన ఆవేదన వ్యక్తం చేశాడు. గత నాలుగు దశాబ్దాలుగా ఇబ్బడి ముబ్బడిగా పెరుగుతున్న గ్రేటర్ హైదరాబాద్ లో ప్రధాన సమస్యలు ఏంటీ?ఏ సమస్యకు ప్రాముఖ్యత నివ్వాలి? ఎలా పరిష్కరించాలనే దానిపై పాలకులకు స్పష్టత, దీర్ఘకాలిక లక్ష్యం లేనే లేదని ఆయన అంటున్నారు. గ్రేటర్ హైదరాబాద్ లో వర్షాలు కురిసినప్పుడు ట్రాఫిక్ కు అంతరాయం లేకుండా ఏ చర్యలు తీసుకోవాలనే దానిపై శాస్త్రీయంగా ఆలోచించకపోవడం పౌరులకు శాపంగా పరిణమించిందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. విదేశాల్లో అమలవుతున్న అత్యుత్తమ విధానాలను అధ్యయనం చేసే చొరవ తీసుకోవడం లేదు. అప్పుడెప్పుడో కిర్లోస్కర్ కమిటీ నివేదిక ఇవ్వగా అది దుమ్ముకొట్టుకుని అటకెక్కింది. తాజాగా జీఐఎస్ పేరుతో నాలాలు అనుసంధానం అంటూ పట్టణాభివృద్ధి అధికారులు భజన మొదలు పెట్టారు. కాంటూర్ ను బట్టి నాలాలను ఎక్కడి వరకు తీసుకువెళ్లాలి? వాన వచ్చినప్పుడు నీళ్లుఎక్కడెక్కడ నిల్చుంటున్నాయి? అనే అంశాలపై ఇటీవలే జీఐఎస్ సర్వే నిర్వహించారు. ఈ సర్వే పై జీహెచ్ఎంసీ ఉన్నతాధికారులు కూడా ప్రచారం చేసుకుంటున్నారు. ఇది




అమలు చేస్తే హైదరాబాద్ నగరం గ్లోబల్ సిటీగా అవతరిస్తుందని, నీళ్లు కన్పించవని చెబుతుండడం విశేషం.

గ్రేటర్ హైదరాబాద్‌లో గత రెండు వారాలుగా కురుస్తున్న వర్షాలతో జనజీవనం ఎక్కడికక్కడ స్తంభించి పోతున్నది. వర్షం వస్తుందంటే జనాల్లో వణకుడు మొదలయి భీతిల్లిపోతున్నారు. ఒకటి రెండు సెంటిమీటర్ల వాన వస్తే రోడ్లపై వాహనాలు నెమ్మదిస్తాయి. ఇక ఆ పైన నాలుగైదు సెంటిమీటర్లు వర్షం వస్తే ఇక అంతే సంగతులు. రోడ్ల మీద వర్షం నీరు గోదావరి నది మాదిరి వరదలై పారుతుంది. ఒకటి రెండు అడుగులు కూడా వాహనాలను ముందుకు కదలనిచ్చే పరిస్థితి ఉండదు. ఏడెనిమిది సెంటిమీటర్ల వాన వస్తే నడిరోడ్లపై వాహనదారులు జాగారం చేయాల్సిందే. గంటల కొద్దీ రోడ్ల మీద వేచి ఉండక తప్పదు. నెమ్మది నెమ్మదిగా ముందుకు వెళ్తూ ఇంటికి చేరుకోవడానికి రెండు నుంచి మూడు గంటల సమయం తీసుకుంటుంది. జంక్షన్లు వాహనాలతో కిక్కిరిసిపోయి ఉంటాయి. ఇక మాదాపూర్ హైటెక్ సిటీ పరిసర ప్రాంతాలలో కిలోమీటర్ల కొద్దీ వాహనాలు బారులు తీరి ఉంటాయి. ఈ మూల ఆ మూల అనే తేడా లేకుండా గ్రేటర్ హైదరాబాద్ మొత్తం ట్రాఫిక్‌లో కిక్కిరిసి పోయి వాహనదారుల సహనానికి పరీక్ష పెట్టింది. వర్షాల ధాటికి ట్రాఫిక్ ను నియంత్రించలేమంటూ సైబరాబాద్ పోలీసులు చేతులెత్తేశారు. ఐటీ ఉద్యోగులకు వర్క్ ఫ్రం హోమ్ ఇవ్వాల్సిందిగా పోలీసులు వేడుకోవాల్సిన దుస్థితి తెచ్చారు. అయినప్పటికీ ఆ ప్రాంతంలో ట్రాఫిక్ ఝంజాటం తప్పడం లేదు. భారీ వర్షాలతో నగరం అతలాకుతలం అయి జనజీవనానికి ఇబ్బందులు తలెత్తిన సందర్భంలో ముఖ్యమంత్రి సమీక్షలు నిర్వహించడం, ఏదో చేస్తున్నామని ప్రకటనలు గుప్పించడం మినహా ఆ తరువాత అవి కార్యరూపం దాల్చడం లేదని పరిశీలకులు విమర్శిస్తున్నారు. వరదనీటి ముప్పుపై శాస్త్రీయ కోణంలో సమస్యను పరిష్కరించేందుకు ఏమాత్రం శ్రద్ధ చూపించడం లేదని అంటున్నారు. గత నాలుగు దశాబ్దాలుగా ఎక్కడెక్కడ వాన నీళ్లు పొంగిపొర్లుతూ ప్రజలకు కంటినిండా కునుకు లేకుండా చేస్తున్నాయి. వర్షం తరువాత తలెత్తుతున్న సమస్యలు ఏంటి? ట్రాఫిక్‌కు కలుగుతున్న అంతరాయాలేంటి? అనే విషయాలపై ప్రభుత్వ పెద్దలు సూక్ష్మస్థాయిలో సమీక్షించడం లేదు. ఇటీవల కురిసిన భారీ వర్షాలతో యావత్ గ్రేటర్ హైదరాబాద్ పండుటాకులా వణికిపోయింది. లోతట్టు ప్రాంతాలు మునిగిపోగా, ప్రధాన రహదారులు, గల్లీ రోడ్లు చెరువులను తలపించాయి. ప్రభుత్వం ఉందా, జీహెచ్ఎంసీ అధికారులు పనిచేస్తున్నారా? అంటూ ప్రజలు దుమ్మెత్తిపోశారు. ప్రజాగ్రహాన్ని గమనించారో? మరే కారణమో తెలియదు కాని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమీర్ పేట మైత్రివనం ప్రాంతంలో తనిఖీలు నిర్వహించి అక్కడి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్తులో ముంపు రాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆ తరువాత పట్టణాభివృద్ధి అధికారులు, మూసీ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఏం చర్యలు తీసుకుంటారో, నిధులు ఎక్కడినుంచి సమకూర్చుకుంటారో? వారికే తెలియాలని పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు.

# ఘనంగా ఈ ఎల్ వి చైర్మన్ భాస్కర్ జన్మదిన వేడుకలు

**గట్టుపల్, నీలగిరి వార్తా ప్రతినిధి, ఆగస్టు 18,**



సమ సమాజ స్థాపన కొరకు సమాజసేవే లక్ష్యంగా ముందుకు వెళుతున్న ఈ ఎల్ వి గ్రూప్ ఫౌండర్ చైర్మన్ ఇరుగుదిండ్ల భాస్కర్ 41వ,జన్మదిన వేడుకలను సోమవారం గట్టుపల్ మండల కేంద్రంలో అభిమానులు శ్రేయోభిలాషులు ఫౌండేషన్ తరపున వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా స్థానిక చౌరస్తాలో కేక్ కట్ చేసి బాణాసంచా కాల్చిటపాసులు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఎందరో నిరుద్యోగులకు వేల సంఖ్యలో ఉద్యోగాలు కల్పించి, ఉపాధి చూపించిన సహృదయ నేత అని పలువురు కొనియాడారు. ఆయురారోగ్యాలతో విరాజిల్లుతూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు సందర్భంగా పలువురు పెద్దలు తెలిపారు. అదేవిధంగా వారు చేస్తున్న సేవల పట్ల పాటను తయారుచేసి రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఓర్సు నరసింహ, తలారి సాయిలు,బొట్ట శ్రవణ్ పరకాల అశోక్, గొరిగే శంకర్, బండ శ్రీకాంత్, పగిళ్ల నరేష్, పెద్దగాని మనోజ్, సాయి కరణ్, మహేష్ వివిధ గ్రామాల యువత పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 జయంతిని ఘనంగా జరుపుకున్న అధికారులు వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

బహుజనుల ఆత్మ గౌరవానికి ప్రతీక అయిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సబ్బండ వర్గాల సమానత్వం, వారి సంక్షేమం కోసం ఎన లేని కృషి చేశారని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు సోమవారం ఐ.డి.ఓ.సి సమావేశం హాలు నందు వెనుకబడిన తరగతుల శాఖ అధ్వర్యంలో నిర్వహించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి సందర్భంగా సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి జిల్లా కలెక్టర్ , అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్, సుదీర్ గార్ల తో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. సర్వాయి పాపన్న 1650 లో జన్మించారని, తండ్రి మరణించగా తల్లి ఆదేశాలతో గౌడ కులవృత్తిని ఎంచుకొని జీవనం సాగిస్తూ భూస్వామ్య వ్యవస్థ పై తిరుగుబాటు చేసి తెలంగాణ గడ్డ పై దళిత బహుజన మైనారిటీలతో కలిసి ప్రజరాజ్యాన్ని నిర్మించారని అన్నారు. కుల మతాల వివక్ష లేకుండా అన్ని వర్గాలకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం కావాలనే సమసమాజ ప్రజాస్వామిక స్ఫూర్తితో నాటి కాలంలోనే పాపన్న గౌడ్ పోరాటం గొప్ప విషయమని అన్నారు. ఆధిపత్యాన్ని ఎదిరించి బహుజన రాజ్య స్థాపన చేసిన సర్వాయి పాపన్న అందరికి ఆదర్శనీయుడని, బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి సర్వాయి పాపన్న గౌడ్ ను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమములో డి ఆర్ ఓ మంగి లాల్ , ఆర్, డి ఓ, వాసుచంద్ర, బి సి వెల్ఫేర్ అధికారి ఉపేందర్, జిల్లా అధికారులు, కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




# గాంధీ భవన్ మహిళా కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ సమావేశంలో పాల్గొన్న జ్యోతి బీమ్ భరత్

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

తెలంగాణ ప్రదేశ్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు .సునీత రావు అధ్యక్షతన జరిగిన రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ సమావేశంలో ముఖ్య అతిథిగా ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రటరీ తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఇంచార్జి గా కమలాక్షి రాజన్న గాంధీ భవన్ కి వచ్చిన సందర్భంలో ఈ సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి టీ పి సి సి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ రాష్ట్ర అన్ని జిల్లాల అధ్యక్షులతో పాటుగా పాల్గొన్న రంగా రెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు .జ్యోతి భీమ్ భరత్ పాల్గొన్నారు ఈ సందర్భంగా బాలికలకు ఉచితంగా శానిటరీ ప్యాడ్స్ అందజేయాలని కోరారు... రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించాలని దాని కోసం అందరు శాయశక్తుల తో కృషి చేయాలని దిశ నిర్దేశం చేశారు. ఆగస్టు 20 న రాహుల్ గాంధీ జన్మదినోత్సవ సందర్భంగా పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర మహిళా కాంగ్రెస్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు.....




# ప్రతికూల వాతావరణ పరిస్థితులు

**శంషాబాద్‌కురావాల్సిన ఐదు విమానాల దారిమళ్లింపు**

**హైదరాబాద్,ఆగస్ట్13నీలగిరి వార్తా ప్రతినిధి,**

శంషాబాద్ ఎయిర్ పోర్ట్ కు రావలసిన ఐదు విమానాలను అధికారులు దారిమళ్లించారు. పలు ప్రాంతాల నుంచి శంషాబాద్ ఎయిర్ పోర్ట్ కు రావాల్సిన మూడు విమానాలను విజయవాడకు మళ్ళించిన ఆధికారులు.. మరో రెండు విమానాలను తిరుపతి, బెంగళూరుకు మళ్ళించారు. శంషాబాద్ ఎయిర్ పోర్ట్ లో వాతావరణం అనుకూలించకపోవడంతో దారి మళ్లించినట్లు- తెలిపారు.

బంగాళాఖాతంలో అల్పపీడనం కారణంగా తెలుగు రాష్ట్రాల్లో ఇప్పటికే భారీ వర్షాలు కురుస్తున్నాయి. గత మూడు రోజులుగా తెలంగాణతో పాటు- ఏపీలో పలు జిల్లాలు అతలాకుతలం అయ్యాయి. ప్రధాన రహదారులు చెరువుల్లా తలపిస్తున్నాయి.తెలంగాణ, ఏపీల్లో పలు గ్రామాలకు రాకపోకలు బంద్ అయ్యాయి. చెరువులు, కుంటలు ఉప్పొంగి పొర్లుతున్నాయి. రానున్న మూడు రోజుల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరిస్తోంది. తెలంగాణ రాష్ట్రంలో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. భద్రాద్రి కొత్తగూడెం, జయశంకర్ భూపాలపల్లి , ఖమ్మం, మెదక్, మేడ్చల్ మల్కాజిగిరి, ములుగు, సంగారెడ్డి, సూర్యాపేట, వికారాబాద్ , యాదాద్రి భువనగిరి జిల్లాల్లో పలు ప్రాంతాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని రెడ్ అలెర్ట్ జారీ చేసింది ఐఎండీ.

# ఎమ్మెల్సీలపై సుప్రీం తీర్పు చెంపపెట్టు

## కాంగ్రెస్, బిజెపిలకు ఇదో గుణపాఠం కావాలి: కెటిఆర్

**హైదరాబాద్,ఆగస్ట్13నీలగిరి వార్తా ప్రతినిధి,**

ఎమ్మెల్సీలు కోదండరాం, అలీఖాన్‌ల నియామకం రద్దు చేస్తూ.. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్వాగతించారు. అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఇచ్చిన సంచలన తీర్పు అటు- బీజేపీకి, ఇటు కాంగ్రెస్‌కు చెంపపెట్టు అని విమర్శించారు. గతంలో బీజేపీ గవర్నర్ వ్యవస్థను దుర్వినియోగం చేసి బీఆర్ఎస్ పంపిన ఇద్దరు ఎమ్మెల్సీ ప్రతిపాదనలకు అడ్డుపడ్డారని గుర్తు చేశారు. ఆ తరువాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. ఆ పక్రియ పెండింగ్‌లో ఉండగానే మరో ఇద్దరి పేర్లను సిఫార్సు చేసి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసిందని మండిపడ్డారు. బీఆర్ఎస్ గతంలో నామినేట్ చేసిన బడుగు, బలహీనవర్గాలకు చెందిన దాసోజు శ్రవణ్, సత్యనారాయణల అభ్యర్థిత్వాలకు అడ్డుతగిలిన కాంగ్రెస్, బీజేపీల నిజస్వరూపం మరోసారి బట్టబయలైందని ఆయన పేర్కొన్నారు.

## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న జయంతి

### జయంతి కార్యక్రమంలో పాల్గొన్న పలువురు ప్రముఖులు

**నీలగిరి వార్త హుజూర్ నగర్**

సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలోని మటన్ మార్కెట్ గౌడ్స్ బజారులో పట్టణ గౌడ సొసైటీ అధ్యక్షుడు వల్లపుదాసు కృష్ణ గౌడ్ అధ్యక్షతన సోమవారం సర్దార్ పాపన్న జయంతి కార్యక్రమం ఘనంగా జరుపుకున్నారు.

ఈ జయంతి కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఐ ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హ యరగాని నాగన్న గౌడ్,హుజూర్ నగర్ మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తన్నీరు మల్లిఖర్జున రావు పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ తొలి రాజు,బహుజన రాజ్యాధికార పోరాట యోధుడు, మొగలాయిలను గడగడలాడించిన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ,జయంతి శుభాకాంక్షలు తెలియజేసారు.హుజూర్ నగర్ లో పాపన్న విగ్రహం ఏర్పాటుకు తమవంతు కృషి చేస్తామని అన్నారు.

ఈ కార్యక్రమంలో మైనార్టీ నియోజకవర్గం అధ్యక్షుడు షైక్ సైదా, కోలా మట్టయ్య,బంటు సైదులు,బత్తిని సత్యనారాయణ,కోడి ఉపేందర్, మేకపోతుల వీరబాబు, కుక్కడపు నరేష్, కారింగుల వెంకటేశ్వర్లు, బాలబోయిన సత్యనారాయణ, దొంతగాని సత్యనారాయణ,బత్తిని నాగరాజు,సైదులు గౌడ్,కోలా మల్లేష్,గీత కార్మికులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని సర్దార్ పాపన్నకు ఘన నివాళులర్పించారు.



## బంజారా సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక తీజ్ పండుగ

### వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని తిరుమల నగర్ ముత్యాలమ్మ గుడి వద్ద తీజ్ పండుగను సోమవారం సాయంత్రం బంజారా గిరిజనులు సాంప్రదాయపద్ధంగా ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దాదాపు 200 కుటుంబాలకు చెందిన స్త్రీలు పురుషులు పిల్లలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. చివ్వెంల మండల పార్టీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వీరన్న నాయక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వేణా రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రావణమాసంలో రాఖీ పండుగ రోజు నుండి తొమ్మిది రోజులు పాటు బంజారా మహిళలు భక్తి శ్రద్ధలతో ఉత్సవాలు జరుపుకొని తర్వాత రోజు నిమజ్జనం చేస్తారని, బంజారా గిరిజనులు ఎంతో సాంప్రదాయంగా ఈ పండుగ నిర్వహిస్తారని అన్నారు. సూర్యాపేట పట్టణంలో బంజారా లు నిర్వహించే కార్యక్రమాలకు ఎల్లవేళలా కూడా అండగా ఉంటామని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. సూర్యాపేట పట్టణంలో మూడవ సంవత్సరం ఈ పండుగను బంజారాలు ఘనంగా నిర్వహించారని అన్నారు. ఈ సందర్భంగా బంజారా గిరిజనులకు శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం బంజారా లు ఊరేగింపుగా బయలుదేరి నిమజ్జనం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అంజద్ అలి, తీజ్ ఉత్సవాల కన్వీనర్ జాటోతు రాజేష్ నాయక్, ఎంఈఓ దారాసింగ్, ఎంఆర్ఓ లాలూ నాయక్ , అజయ్ నాయక్, సత్రు నాయక్, నాగు నాయక్, బాలునాయక్, హుస్సేన్ నాయక్, గోపి, ఎంఈఓ బాలునాయక్ ,వెంకన్న నాయక్, రఘుపతి నాయక్ , లింగ నాయక్ రమేష్ నాయక్ నగేష్ మహేష్ ,ఎక్స్ జెడ్పిటిసి బూక్య మంగమ్మ, పద్మ ,లలిత తదితరులు పాల్గొన్నారు



## బోధనోపకారాల ఉపయోగించి బోధించడం ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకత పెరుగుతుంది

### - మండల విద్యాధికారి బాలునాయక్

**నీలగిరి వార్త/ మిర్యాలగూడ/ ఆగస్టు 18**

స్థానిక బాలికల ఉన్నత పాఠశాల మిర్యాలగూడ నందు మిర్యాలగూడ మండల స్థాయిలో ఉపాధ్యాయుని ,ఉపాధ్యాయులు తయారు చేసుకొని తెచ్చిన బోధనోపకరణాల(%టీఎల్ఎమ్%) ప్రదర్శనశాలను కోలాహలంగా లిమిర్యాలగూడ మండల విద్యాధికారి బాలు నాయక్ లి ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ పాఠ్య బోధనను బోధనోపకరణాలు(%టీఎల్ఎమ్%) ఉపయోగించి బోధించడం ద్వారా విద్యార్థులలో సృజనాత్మకత వ్యక్తీకరణ పెంపొందడమే గాక టిఎల్ఎం ద్వారా తాము నేర్చుకున్న దృగ్విషయాలను త్వరగా,సులభంగా అవగాహన చేసుకోవడానికి ఉపయోగపడుతుందని తద్వారా నేర్చుకున్న విజ్ఞానంతో నూతన ఆవిష్కరణలు రూపొందించే శాస్త్ర విజ్ఞానం పెంపొందుతుందని చెప్పారు ..ప్రయోగాత్మక బోధనోప కరణాల ద్వారా స్వతహాగా ఆలోచించే శక్తి పెరిగి వాస్తవ సత్యాన్వేషణ దృక్పదం విద్యార్థులకు అలవడుతుందని.. మరియు సమాజానికి ఉపయోగపడే ఉత్తమ అభిరుచులు ,భావనలు విజయవంతంగా అభివృద్ధి చెందడానికి,విద్యార్థులు ఉత్సుకతతో నేర్చుకోవడానికి , టిఎల్ఎం తో బోధించే పాఠ్యంశాలు తన వాస్తవిక జీవనానికి ఏ విధంగా ఉపయోగపడతాయి తెలుసుకొని దానికి అనుగుణంగా మారడానికి ఆస్కారం ఉన్నదని చెప్పారు, సృజనాత్మకమైన టిఎల్ఎం తయారు చేసుకొచ్చిన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు. అన్ని సబ్జెక్టులలో ఉత్తమంగా ఎన్నికైన బోధనోపకరణాలను జిల్లా స్థాయి పోటీలకి పంపడం జరిగింది .ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ధర్మానాయక్ , కర్ణాకర్ రెడ్డి , మంగళ మేడం , విజయలక్ష్మి మేడం , శ్రీనివాసరావు . వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, రిసోర్స్ పర్సన్స్ ఉపాధ్యాయుని ,ఉపాధ్యాయులు, సిఆర్పిలు..పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



# కాసులు ఇస్తేనే ఇందిరమ్మ ఇళ్లకు బిల్లులు

### జాన్ పహాడ్ గ్రామపంచాయతీ కార్యదర్శి అవినీతి బాగోతం

### స్పెషల్ ఎంక్వయిరీ చేయాలని స్థానికుల డిమాండ్

**నీలగిరి వార్త పాలకీడు**

సూర్యాపేట జిల్లా పాలకీడు మండలం జాన్ పహాడ్ గ్రామానికి ఇందిరమ్మ ఇల్లు పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేయడం జరిగింది.

ఇట్టి గ్రామానికి 157 ఇల్లు మంజూరు రావడం జరిగింది ఒక్కొక్క ఇంటికి ఇందిరమ్మ బిల్లు మంజూరు చేయటం విషయంలో పంచాయతీ కార్యదర్శి ఒక ఇంటికి 30 నుంచి 50 వేలు వసూలు చేయడం జరుగుతుంది కాసులు ఇవ్వని వారికి బిల్లు కూడా చేయడం లేదు పేద ప్రజల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి పథకాలు అమలు చేస్తుంటే ఇవి నిజమైన పేదలకు చెందడం లేదు

ఇలాంటి అధికారులపై తక్షణమే చర్య తీసుకోవాలి కఠినంగా శిక్షించాలి.అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న ఈ కార్యదర్శి మాకొద్దు జాన్ పహాడ్ గ్రామ ప్రజలు కోరుతున్నారు.వెంటనే స్పందించిన అధికార పార్టీ లీడర్ జాన్ పహాడ్ పంచాయతీ కార్యదర్శి పై చర్యలు తీసుకోవాలి పాలకీడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎన్ వి సుబ్బారావు పాలకీడు మండలం జాన్ పహాడ్ పంచాయతీ కార్యదర్శి ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల నుంచి డబ్బులు డిమాండ్ చేశాడని ఆరోపణలు ఎదుర్కొంటున్న పంచాయతీ కార్యదర్శి పై విచారణ జరిపి. శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని



ఎంపీడీఓ, కలెక్టర్ లను కోరినట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎన్ వి సుబ్బారావు తెలిపారు.ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులకు బిల్ మంజూరు చేయాలంటే డబ్బులు డిమాండ్ చేశాడని సోషల్ మీడియాలో ఆడియో రికార్డింగ్ వైరల్ కావడం తన దృష్టికి రాగానే పై అధికారుల దృష్టికి తీసుకు వెళ్ళగా విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని తెలిపినట్లు ఆయన మీడియా కు తెలిపారు.

## బెస్ట్ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ నేషనల్ అవార్డు బహుకరణ

### బహుజన సాహిత్య అకాడమీ అవార్డును అందుకున్న నీల సంజీవ్ కుమార్

**దేవరకొండ నీలగిరి వార్త**

ప్రపంచ ఫోటోగ్రఫీ డే పురస్కరించుకొని దేవరకొండ పట్టణానికి చెందిన సీనియర్ ఫోటోగ్రాఫర్ నీల సంజీవ్ కుమారును బెస్ట్ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ నేషనల్ అవార్డు 2024 25 బహుజన సాహిత్య అకాడమీ అవార్డు ను బహూకరిస్తూ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బహుజన సాహిత్య అకాడమీ చైర్మన్ మాట్లాడుతూ ఫోటోగ్రఫీ అనేది ఒక కళ అని దాన్ని చరిత్రకు పరిచయం చేసేది ఫోటోగ్రాఫర్ అని తెలిపారు . తరతరాలకు అందమైన చిత్రరూపాన్ని చిత్రీకరించే గొప్ప కళాకారుడు ఫోటోగ్రాఫర్ అని తెలిపారు. ఆగస్టు 19న ప్రపంచ ఫోటోగ్రఫీ డే జరుపుకుంటారని అందుకుగాను ఫోటోగ్రఫీ లోనే కాకుండా అసోసియేషన్ లో అనేక సేవలు అందిస్తున్న నీల సంజీవ కుమారును అభినందిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా నీల సంజీవ్ కుమార్ ఆయన మాట్లాడుతూ బహుజన సాహిత్య అకాడమీ వారు తనను గుర్తించి అవార్డును బహకరించడం అందులో ప్రపంచ ఫోటోగ్రఫీ రోజున తనకు అవార్డును అందించడం గర్వంగా ఉందని తమ అసోసియేషన్ కోసం తన వంతుగా కృషి చేస్తానని తెలిపారు. వృత్తి నే నమ్ముకొని జీవనం సాగిస్తూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఫోటోగ్రాఫర్స్ కు తమ సంస్థ అసోసియేషన్ అండగా ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా ఫోటోగ్రాఫర్స్ కు కృతజ్ఞతలు తెలియజేస్తూ బహుజన సాహిత్య అకాడమీకి కృతజ్ఞతలు తెలియజేశారు.




## దేవరకొండ కేజీబీవీ లో దరఖాస్తుల ఆహ్వానం

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ కేజీబీవీ లో ఖాళీగా ఉన్న పీజీసీఆర్ టి బాటనీ ఉద్యోగానికి అతిథి ఉపాధ్యాయులుగా పనిచేసేందుకు మహిళా అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ వి. సావిత్రి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుత విద్యా సంవత్సరం విధులు నిర్వహించాల్సి ఉంటుందని, ఆసక్తి అర్హులైన అభ్యర్థులు రెండు రోజుల గడువులో కేజీబీవీ దేవరకొండ పాఠశాలలో సమర్పించవలనని స్పెషల్ ఆఫీసర్ వి . సావిత్రి తెలిపారు.

## అన్నదానం మహా పుణ్య కార్యం

### తహసిల్దార్ చంద్రశేఖర్ ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్

**, మునగాల ప్రతినిధి నీలగిరి వార్త: ఆగస్టు18**

మునగాల:అన్ని దానాలలో కెల్లా అన్నదానం మహా పుణ్య కార్యం అని, పండుగలు ఉత్సవాలు జాతరల సందర్భంగా అలాంటి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని స్థానిక తహసీల్దార్ చంద్రశేఖర్, ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, అన్నారు, సోమవారం మండల కేంద్రంలోని స్థానిక చెరువు గట్టు నందు మదేలేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాలసందర్భంగా, మునగాల గ్రామానికి చెందిన ఉత్తమ్ పద్మావతి యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు తోగాటి వేలాద్రి హైమావతి దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని వారు ఈ సందర్భంగా ప్రారంభించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్నం పరబ్రహ్మ స్వరూపమని కావున ప్రతి ఒక్కరం ఎదుటివారి ఆఖరి తీర్చేందుకు అన్నదానం నిర్వహించడం గొప్ప విషయం అని దేవాలయ ఉత్సవాల సందర్భంగా 1500 మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించిన తొగంటి వేలాద్రి హైమావతి దంపతులను, మరియు మదేలేశ్వర స్వామి దేవాలయం కమిటీ సభ్యులను వారు ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు, కార్యక్రమంలో మునగాల పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, దేవాలయ విగ్రహాల దాత కందకట్ల శ్రీనివాసరావు, దేవాలయకమిటీ అధ్యక్షులు, తంగేళ్ల నాగేశ్వరరావు, ముక్కోళ్ల వెంకటేశ్వరరావు, దేవాలయ కమిటీ సభ్యులు రజక సంఘం సభ్యులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



## ప్రపంచ వినాశానికి యుద్ధాలే మూలం

### శాంతిని కోరుకుందాం యుద్దాలను ఆపేద్దాం

**దేవరకొండ నీలగిరి వార్త**

పాలస్తీన్ గాజా లో జరుగుతున్న యుద్ధాలకు వ్యతిరేకంగా ఆ దేశ ప్రజలకు సంఘీభావంగా దేవరకొండ పట్టణంలో జమీయత్ వులేమా ఏ హింద్ మరియు ఇస్లాహే ముఅష్రా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం శాంతి ర్యాలీ నిర్వహించారు.. ఈ సందర్భంగా బస్టాండ్ వద్ద జరిగిన మానవహారంలో జమీయత్ నేత ముఫ్తి మొహమ్మద్ జావిద్ హుస్సేన్ ఖాస్మి మాట్లాడుతూ ప్రపంచ దేశాలు శాంతిని కోలుకోవాలని, యుద్ధాలు మానవాళికే ప్రమాదమని, 1,70,000 మంది ప్రజలు గాజా లో మృతి చెందారని, తిండి లేక అల్లాడారని పసిపిల్లలు సైతం మరణించారని, ప్రపంచ వినాశానికి యుద్ధాలు ఒక మూలమని ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలో ఈ యుద్ధాలు ఆపాలని ఆ విధంగా ఐక్యరాజ్యసమితికి లేఖ పంపాలని భారతదేశ రాష్ట్రపతి గారికి ఈ నిరసన ద్వారా విన్నవించుకుంటున్నామని తెలిపారు. గాజాలో నివాసం లేక తిండి లేక లక్షలాదిమంది ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారని తెలిపారు. తక్షణమే యుద్ధాలు ఆపి ప్రపంచ శాంతిని కోరుకోవాలని ఆ విధంగా అన్ని దేశాలు ముందుకు రావాలని కోరారు. ఈ సందర్భంగా స్థానిక ఆర్డిఓ కార్యాలయంలో మెమోరాండం సమర్పించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్లమెంట్ కోఆర్డినేటర్ ఎంఏ సిరాజ్ ఖాన్, తయ్యబ్ మౌలానా, సయ్యద్ మాజిద్ మౌలానా, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఎండి యూనూస్, ఎండి ఇలియాస్ పటేల్, మహమ్మద్ నజీర్ మౌలానా, ఖాజామొయినుద్దీన్, సిపిఎం నాయకులు నల్ల వెంకటయ్య, ఎం ఏ అంజత్, ఇల్యాస్ బాబా, మహమ్మద్ మునీర్, ఎండి అతిఖ్, ఉమెర్, సయ్యద్ మోయిన్, ఇస్మాయిల్, ఎండి నజీర్ తదితరులు పాల్గొన్నారు



## స్వరాష్ట్రంలోను ఉద్యమకారులకు అన్యాయం

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

తెలంగాణ రాష్ట్రంలో ఉద్యమకారులకు న్యాయం జరుగుతుందని భావిస్తే చివరికి అన్యాయమే జరిగిందని తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర మహిళా వింగ్ అధ్యక్షురాలు కోతి మాధవి రెడ్డి, తెలంగాణ విద్యార్థి ఉద్యమకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుండాల సందీప్ యాదవ్ లు అన్నారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో రైతు మార్కెట్ అంబేద్కర్ విగ్రహం దగ్గర సెప్టెంబర్ 12న ఇందిరా పార్కు వద్ద జరిగే టి యు జెఎసి మహాధర్నా పోస్టర్ ను ఆవిష్కరించారు. తెలంగాణ కోసం పోరాడిన ఉద్యమకారులను పాలకులు విమర్శించారని గత ప్రభుత్వంతోపాటు ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులకు ఇంటి స్థలాలు, పెన్షన్లు, గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. సెప్టెంబర్ 12వ తేదీన హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద జరిగే టి యు జేఏసీ మహా ధర్నాను ఏర్పాటు చేస్తున్నామని ఈ ధర్నాకు తెలంగాణ వ్యాప్తంగా ఉన్న ఉద్యమకారులు, విద్యార్థి సంఘాలు ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు. మహాధర్నా తర్వాత తెలంగాణ ఉద్యమకారులను ప్రభుత్వం పట్టించుకోకపోతే ఈ ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ టి యు జెఎసి రాష్ట్ర కార్యదర్శి లింగంపల్లి మురళి,తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్ష వేదిక రాష్ట్ర నాయకులు మల్లయ్య యాదవ్,తెలంగాణ విద్యార్థి ఉద్యమకారుల సంఘం జిల్లా అధ్యక్షులు వీరబోయిన రవి యాదవ్, మల్లయ్య యాదవ్, సంతోష, కమలమ్మ, గణేష్, రాజు, సుధాకర్, చంద్ర రామ్మూర్తి, శ్రీనివాస్, రాఘవులు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.



## అగ్రవర్ణాల్లో ఉన్న పేదలకు ఈడబ్ల్యుఎస్ మోది ఇచ్చిన వరం

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**



అగ్రవర్ణాల్లో ఉన్న పేదలకు ఈడబ్ల్యుస్ పథకం ప్రధాని మోడీ సర్కార్ ఇచ్చిన ఒక వరమని శ్రీ వాసవి సేవా సమితి సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బచ్చు పురుషోత్తం తెలిపారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల వలన సివిల్ సర్వీసెస్ పరీక్షలలో అగ్రవర్ణ పేదలు 87 మంది ర్యాంకులు సాధించారని తెలిపారు. కేంద్రం తీసుకున్న నిర్ణయం వల్ల దేశంలో అగ్రవర్ణము లో ఉన్న పేదలంతా నరేంద్ర మోడీకి రుణపడి ఉంటారని తెలిపారు. ఆర్యవైశ్యులను అగ్రవర్ణాలు గానే చూస్తున్నారు తప్ప, వారిలో ఉన్న పేదలను గుర్తించకపోవడం బాధాకరమన్నారు. రిజర్వేషన్లు ఇవ్వడం తప్పు కాదు కానీ ఆర్యవైశ్యుల్లో ఉన్న పేదలకు ఈడబ్ల్యూఎస్ ఇవ్వడం వల్ల కొంతమంది నాయకులు విమర్శిస్తున్నారని అది తగదని తెలిపారు.

# నక్క అఖిలేష్ యాదవ్ ఫౌండేషన్ సేవలు కొనసాగించాలి

## బిజెపి సీనియర్ నాయకులు మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ

**దేవరకొండ నీలగిరి వార్త**

నక్క అఖిలేష్ యాదవ్ ఫౌండేషన్ ద్వారా పేదలకు విద్యా వైద్య ఆరోగ్య కార్యక్రమాలను నిర్వహిస్తూ నక్క అఖిలేష్ యాదవ్ ఆత్మకు శాంతి చేకూర్చాలని మాజీ గవర్నర్ బిజెపి సీనియర్ నాయకులు బండారు దత్తాత్రేయ అన్నారు.
నక్క వెంకటేష్ సత్యమ్మ చిన్న కుమారుని నక్క అఖిలేష్ యాదవ్ ప్రథమ సంవత్సరీకాన్ని పురస్కరించుకొని సోమవారం ఆయన నక్క వెంకటేష్ సత్యమ్మ లను పరామర్శించి నక్క అఖిలేష్ యాదవ్ చిత్రపటానికి పూలమాలలు నివాళులర్పించారు. ఈ సందర్భంగా నక్క వెంకటేష్ సత్యమ్మలు కుమారుని జ్ఞాపకార్థంగా ఏర్పాటుచేసిన నక్క అఖిలేష్ యాదవ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వరికుప్పల శ్రీకాంత్ ఆరోగ్య పరిస్థితి బాగాలేనందున ఫౌండేషన్ ఆధ్వర్యంలో మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ చేతుల మీదుగా చెక్కు ద్వారా అందజేయడం జరిగింది. కార్యక్రమానికి ఉద్దేశించి భవిష్యత్తులో ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేదలకు సహాయ సహకారాలు అందిస్తామని వారన్నారు .ఈ కార్యక్రమంలో నక్క అనుష, అన్వేష్ యాదవ్, అసెంబ్లీ కన్వీనర్ ఏటి కృష్ణ, నేతల వెంకటేష్, వనం పుష్పలత, అంకురి నరసింహ, వనం జగదీశ్వర్, వస్కుల సుధాకర్ నాగిళ్లఅంజి, జల్దా భాస్కర్, బిక్కు, సహదేవ్, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.



# డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహా ఆవిష్కరణ

## - విగ్రహా ఆవిష్కరణ చేసిన రాష్ట్ర మంత్రి కెప్టెన్ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి

**నీలగిరి వార్త హుజూర్ నగర్**

డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ చూపిన బాటలోనే తెలంగాణ ప్రభుత్వం సామాజిక న్యాయం వైపు అడుగులు వేస్తుందని రాష్ట్ర నీటి పారుదల,పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలో సోమవారం డివిజన్ ఎలక్ట్రిసిటీ ఉద్యోగుల ఆధ్వర్యంలో డివిజన్ కార్యాలయం ముందు ఏర్పాటు చేసిన బి.ఆర్.అంబేద్కర్ విగ్రహాన్ని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచంలోనే అతి పెద్ద రాజ్యాంగం రాసిన వ్యక్తి, సామాజిక న్యాయం కోసం కృషి చేసిన గొప్ప సంస్కర్త బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం తాను ప్రారంభించటం చాలా సంతోషంగా ఉందని అన్నారు.విద్యుత్ శాఖ ద్వారా 24 గంటలు,వ్యవసాయానికి ఉచిత కరెంట్, గృహ అవసరాలకి 200 యూనిట్లు ఉచిత కరెంట్ అందించేందుకు టి జి ట్రాన్స్ కో, జెన్ కో,విద్యుత్ శాఖ డిస్కమ్ ఉద్యోగులు ఎంతగానో కృషి చేస్తున్నారని,వారందరికీ ప్రత్యేక అభినందనలు తెలిపారు ఉత్తమ్.



# స్వర్ణ రథోత్సవ ఊరేగింపు

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణంలోని శ్రీశ్రీశ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో స్వర్ణ రథాన్ని సోమవారం శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం నుండి ప్రారంభించగా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఊరేగింపును రాజు శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించగా ప్రారంభించారు .ఈ సందర్భంగా స్వర్ణ రథం నిర్మాణ కమిటీ నిర్వాహకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనే మొట్టమొదటి స్వర్ణ రథమని అద్భుత శిల్పకళా నైపుణ్యములతో బంగారు పూత చేయబడిన స్వర్ణ రథం విశేష భక్తజనం తరలిరాగా బయలుదేరిన రథం వెంట మహిళల చే కోలాటాలు సంగీత వాయిద్యాలతో నృత్యాలు పాటలు ప్రత్యేక డబ్బు చప్పట్లతో రథం సాగిందని పేర్కొన్నారు. మీనాక్షి సెంటర్ వద్ద పంచ పుష్పాభిషేకం ఐబి సెంటర్ వద్ద నారికేళ్ల ఆరాధన బస్టాండ్ సెంటర్ పంచహారతి సమర్పణ శ్రీ రాజు శర్మ ఆధ్వర్యంలో నిర్వహించామని తెలిపారు. కోర్టు సెంటర్లో మహిళలచే అమ్మవారికి మంగళహారతులు కొండలరావు బంగ్లా వద్ద కుష్మాండ బలిహరణం ( పురుషులు) గుమ్మడికాయలతో స్వర్ణ రథ ర్యాలీ పూర్తయిందని తెలిపారు. దేవరకొండ పట్టణంలో కని విని ఎరగని రీతిలో సాగిన ఈ స్వర్ణ రథయాత్ర భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. మంగళ హారతులు పూలతో స్వర్ణ రథానికి ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో స్వర్ణ రథం నిర్మాణ కమిటీ అధ్యక్షులు పానుగంటి మల్లయ్య, కార్యదర్శి వనపర్తి మురళి, కోశాధికారి వాస వెంకటేశ్వర్లు, కార్యనిర్వాహన కార్యదర్శి రాచమల్ల వెంకటేశ్వర్లు (ఆర్ వి టి ) , ఆలంపల్లి నరసింహ, నీల సంజీవ్ కుమార్ , చీదేళ్ల వెంకటేశ్వర్లు ,ఇమ్మడి భద్రయ్య, విడియాల వెంకటేశ్వర్లు ,చీదర్ల వెంకటేశ్వర్లు బెజవాడ నరేందర్ ,కొరివి నవీన్ కుమార్, వనం వెంకటేష్ ,బూరుగు రవికుమార్, సముద్రాల ప్రభాకర్ ,ఉప్పల శ్రీనివాస్, దొడ్డి వెంకటేశ్వర్లు ,కర్నాటి పురుషోత్తం ,నీల బుచ్చయ్య, గుద్దేటి జంగయ్య ,గార్లపాటి ఎల్లయ్య ,కొత్త సుబ్బారావు, సముద్రాల ప్రభాకర్, నేలంటి దనయ్య , కామిశెట్టి గజ్జలయ్య, ఇల్లందుల శ్రవణ్ ,మంచుకొండ వెంకన్న ,మంచి కంటి ధనంజయ, బండారు అశోక్, సోమ నరేందర్, కర్నాటి జనార్ధన్ , లకుమారపు మల్లయ్య ,గోవిందు సైదులు, నీల పాండవయ్య, మిరియాల పెద్ద భరతయ్య, గార్లపాటి దామోదర్ , కుంచకూరి యాదయ్యలు పాల్గొనగా భక్తులు మహిళలు పాల్గొన్నారు.



# ఇండో నేపాల్ ఇంటర్నేషనల్ కరాటే ఛాంపియన్‌షిప్‌లో సహస్ర స్వర్ణ పతకం

**దేవరకొండ నీలగిరి వార్త**

సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో ఘనంగా నిర్వహించిన ఇండో%-%నేపాల్ ఇంటర్నేషనల్ కరాటే ఛాంపియన్‌షిప్లో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించిన సహస్ర స్వర్ణ పతకాన్ని సాధించి క్రీడా ప్రపంచంలో వెలుగులు నింపింది.

### ఫ్రీ గురుకుల్ ఫౌండేషన్ శిక్షణతో అద్భుత ఫలితాలు

సహస్ర ఫ్రీ గురుకుల్ ఫౌండేషన్ ద్వారా ఆన్‌లైన్‌లో కరాటే నేర్చుకుంటూ, పట్టుదలతో కృషి చేసి ఈ గొప్ప విజయాన్ని సాధించడం విశేషం. ఫౌండేషన్ అధ్యక్షులు రాజా రమేష్, రాంభూపాల్, ప్రిన్సిపాల్ సుకన్య ఈ సందర్భంగా మాట్లాడుతూ, "మా ఫౌండేషన్ విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ చూపడం మాకు గర్వకారణం. సహస్ర సాధించిన స్వర్ణ పతకం మా శిక్షణా ప్రమాణాలు, మా బోధనలోని నిబద్ధతకు ప్రతీక" అని తెలిపారు.

### మాస్టర్ చైతన్య శిక్షణకు ప్రశంసలు

ఈ విజయంలో కీలక పాత్ర పోషించిన కరాటే మాస్టర్ చైతన్య శిక్షణ పట్ల ఫౌండేషన్ వారు ప్రత్యేక అభినందనలు తెలిపారు. వారు అన్నారు: "మా గురుకుల్ ఫౌండేషన్ ద్వారా ప్రపంచ దేశాలలో ఆన్‌లైన్‌లో కరాటే మరియు వందకుపైగా కళలను అందిస్తూ, పిల్లల ప్రతిభను వెలికితీసేందుకు మేము కృషి చేస్తున్నాము. సహస్ర సాధించిన విజయం మరెన్నో విద్యార్థులకు ప్రేరణగా నిలుస్తుంది."

### టోర్నమెంట్ నిర్వాహకుల సత్కారం

టోర్నమెంట్ చీఫ్ ఆర్గనైజర్ గ్రాండ్ మాస్టర్ ఆర్కే. కృష్ణ సహస్రను స్వర్ణ పతకంతో సత్కరిస్తూ, "ఇంత చిన్న వయసులో ఇలాంటి అంతర్జాతీయ స్థాయిలో విజయం సాధించడం గొప్ప విషయం. సహస్ర భవిష్యత్తులో కూడా మరిన్ని విజయాలు సాధించి దేశానికి కీర్తి తీసుకురావాలని ఆశిస్తున్నాము" అని అభినందించారు.

### తల్లిదండ్రుల ఆనందం

విజేత సహస్ర తండ్రి శేఖర్ తన కుమార్తె విజయంపై హర్షం వ్యక్తం చేస్తూ, "మా కుమార్తె ఆన్‌లైన్ ద్వారా శిక్షణ పొంది అంతర్జాతీయ స్థాయిలో స్వర్ణ పతకం సాధించడం మా కుటుంబానికి గర్వకారణం. భవిష్యత్తులో కూడా కరాటేలో ఆమె మరింత ముందుకు సాగేందుకు ఎల్లప్పుడూ మేము అండగా ఉంటాము" అని తెలిపారు.

### ప్రపంచవ్యాప్త దిశగా ఫౌండేషన్ లక్ష్యం

ఫ్రీ గురుకుల్ ఫౌండేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ, "మా లక్ష్యం కేవలం దేశీయ స్థాయిలోనే కాదు, ప్రపంచవ్యాప్తంగా పిల్లలకు ఆన్‌లైన్ ద్వారా విద్య, కళలు, క్రీడా శిక్షణ అందించడం. ఇప్పటికే వందకుపైగా విభిన్న



కళలను అందిస్తున్న మా ఫౌండేషన్, సహస్ర సాధించిన విజయాన్ని మరిన్ని పిల్లలలో ప్రతిభావికాసానికి ప్రేరణగా ఉపయోగించుకుంటుంది" అని తెలిపారు.

# కొండముల పిల్లలు ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

**నీలగిరి వార్త, కొండమల్లేపల్లి:**

శ్రీ శ్రీ శ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల వారి ఆశీస్సులతో కొండమల్లేపల్లి నందు నల్గొండ జిల్లా శాఖ వారి ఆధ్వర్యంలో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించబడినాయి. ఈ కార్యక్రమంలో మేకల శ్రీనివాస్ వెంకటమ్మ చక్రధర్ చంద్రమౌళి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఘనంగా ప్రారంభించడం జరిగింది.



# సర్దార్ సర్వాయి పాపన్న 375 వ జయంతి వేడుకలు

**మద్దిరాల నీలగిరి వార్త ఆగస్టు 19**

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం మద్దిరాల మండలం లో సర్వాయి పాపన్న 375 వ జయంతి వేడుకలు జరిగాయి సోమవారం మద్దిరాల మండల పరిధిలోని పోలుమల్ల గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సర్దార్ సర్వాయి పాపన్న మహారాజ్ 375 వ జయంతి సందర్భంగా పాపన్న విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ పోరాట స్ఫూర్తి బహుజనుల నాయకత్వం కీర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని కొనియాడారు పాపన్న గౌడ్ ఆశయాలను సాధించాలని వారు ఇచ్చిన పూర్తిని కొనసాగించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో గౌడ సంఘం పెద్దలు నాయకులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# వ్యవసాయ యంత్రికరణ పథకాలను రాజకీయ ప్రమేయం లేకుండా పంపిణీ చేయాలి: నేరెళ్ల అజయ్

**నీలగిరి వార్త/ మిర్యాలగూడ/ ఆగస్టు 18**

కేంద్ర ప్రభుత్వం 60% రాష్ట్ర ప్రభుత్వం 40% నిధులను విడుదల చేస్తున్న ఈ పథకానికి మన నల్గొండ జిల్లా కి సుమారుగా 3.14 కోట్లు కేటాయించారు. ప్రభుత్వం వ్యవసాయాన్ని అభివృద్ధి చేయడానికి రైతులకు సాయపడడానికి చేపట్టిన యాంత్రికరణ పథకాలు ఎంతో ప్రయోజనకరమైనవి అయితే ఈ పథకాల అమల్లో రాజకీయ ప్రమేయం కారణంగా అరుదైన చాలామంది రైతులకు ప్రయోజనాలు అందడం లేదని మా ఆవేదన కావున ఈ సమస్యను పరీక్షించడానికి ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కి దరఖాస్తు చేసుకున్నారు. పారదర్శకత ఆధారంగా లబ్ధిదారులు ఎంపిక చేయాలని అన్నారు వ్యవసాయ ఎంత అలా పంపి నీ కేవలం పనవుతున్న రైతులకే చూడాలి పార్టీలో సిఫారసు లేదా రాజకీయ పలుకుబడిన ప్రాధాన్యత ఇవ్వకుండా ప్రభుత్వ నిబంధనల ప్రకారం దరఖాస్తు చేసిన రైతులందరికీ అర్హత ఉన్న వారి మాత్రమే ఎంపిక చేయాలని ఈ పథకం యొక్క లక్ష్యం నెరవేర్చి నిజమైన రైతులకు ప్రయోజనం చేకూర్చాలని చేకూర్చాలని అన్నారు



# చిన్నారును ఆశీర్వదించిన ఎమ్మెల్యే బాల నాయక్

**నీలగిరి వార్త, కొండమల్లేపల్లి:**

స్థానిక కొండమల్లేపల్లి పట్టణంలో హైదరాబాద్ రోడ్డు నందు కల కె ఏం ఆర్ ఫంక్షన్ హాల్ నందు కృష్ణవేణి పాఠశాల కరస్పాండెంట్ కట్ట వెంకటరెడ్డి చిన్నారులకు దోతి పట్టు వస్త్రాలంకరణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించినారు. ఈ కార్యక్రమం నందు నాయిని జమున మాధవరెడ్డి, మాజీ ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి, పసునూరి యుగంధర్ రెడ్డి, సిరాజ్ ఖాన్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ఊటుకూరి వేమన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ మాడుగుల యాదగిరి, మేకల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీజ ఫ్యామిలీ రెస్టారెంట్ ప్రారంభించిన ఏ ఎస్ పి

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణంలోని బస్టాండ్ ప్రక్కన నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీజ ఫ్యామిలీ రెస్టారెంట్ ను ఏ ఎస్ పి మౌనిక సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా రుచులతో కూడిన భోజన ఫ్యామిలీ రెస్టారెంట్ ను ఏర్పాటు చేయడం భోజన ప్రియులకు సదవకాశమని తెలిపారు. వ్యాపార అభివృద్ధికి దోహదం చేయడం జరుగుతుందని బస్టాండ్ పక్కన ఉండడం వలన బస్సులో ప్రయాణించేవారు హెూటల్లో భోజనం చేయడానికి అనువుగా ఉంటుందని తెలిపారు అన్ని హంగులతో ఏర్పాటు చేసిన శ్రీజ ఫ్యామిలీ రెస్టారెంట్ అత్యంత ప్రజాదారణ పొందుతుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు ఈ సందర్భంగా నిర్వాహకులు గోపర్ల శ్రీను దంపతులు ఏఎస్పీకి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బత్తుల అమర్, వైయస్ కరుణాకర్, తిరుమల్, చిత్రం ప్రదీప్, చిత్రం వినోద్, గార్లపాటి గోపి య ల్లయ్య ,జ్యోతిబస్, తదితరులు పాల్గొన్నారు.



# గణేష్ మండపాల నిర్వాహకులు పోలీస్ పోర్టల్లో వివరాలు నమోదు చేయాలి

## హుజూర్ నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ చరమంద రాజు

**నీలగిరి వార్త హుజూర్ నగర్**



గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా హుజూర్ నగర్ సర్కిల్ పరిధిలోని గణేష్ ఉత్సవాలు నిర్వహించే నిర్వాహకులు పోలీస్ శాఖ రూపొందించిన ప్రత్యేక పోర్టల్లో తమ వివరాలు నమోదు చేసుకోవాలని సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ జి. చరమంద రాజు ఒక ప్రకటనలో కోరారు.
హుజూర్ నగర్ సర్కిల్ పోలీస్ స్టేషన్ పరిధిలో మండపంలో గణేష్ విగ్రహాలను వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేయుటకు ముందస్తుగా సమాచారం తీసుకుంటే మానిటరింగ్ చేయడం చాలా సులభరం అవుతున్నందున,ప్రతి మండపాల నిర్వాహకులు పోర్టల్లో తమ వివరాలు సమర్పించాలని అన్నారు. ఇందు కోసంప్రత్యేకంగా https: //policeportal. tspolice. gov. in/index. htm వివరాలు ఖచ్చితంగా అన్లైన్లో ఉండాలని అన్నారు. గణేష్ ఉత్సవాల సందర్భంగా ఏలాంటి డీజేలకు అనుమతులు లేనందున నిర్వాహకులు పోలీసులకు సహకరించాలని కోరారు.సామాజిక మాధ్యమాల్లో వచ్చే ఏలాంటి వదంతులను నమ్మకూడదని, ఏలాంటి సందేహాలు వచ్చిన వెంటనే పోలీస్ శాఖను సంప్రదించాలని అన్నారు. గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతవరణంలో ఆనందోత్సవాల మధ్య శాంతియుతంగా నిర్వహించుకోవాలని సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ జి.చలమంద రాజు కోరారు.

# పోలీస్ నిబంధనలు పాటిస్తూ భక్తి శ్రద్ధ లతో గణేష్ నవ రాత్రులు జరుపుకుందాం

## వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

పోలీసులు సూచించిన నిబంధనలను పాటిస్తూ భక్తి శ్రద్ధలతో గణేష్ నవ రాత్రులను జరుపుకుందామని వరంగల్ పోలీస్ కమిషనర్ నిర్వాహకులకు తెలిపారు. రాబోవు వినాయక చవితి పండుగను పురస్కరించుకొని ట్రై సిటీ పరిధిలో ఏర్పాటు చేసే గణేష్ మండపాలను ఏర్పాటు చేయడంలో నిర్వాహకులు సన్నద్ధం అవుతుండడంతో ముందుగా గణేష్ నవ రాత్రి నిర్వహకులు పాటించాల్సిన నిబంధనలపై పోలీస్ పోలీస్ కమిషనర్ పలు సూచనలు చేస్తూ గణేష్ మండపాలు ఏర్పాటు చేసే నిర్వాహకులు తప్పసరిగా ముందుగా పోలీసుల అనుమతి పొందాల్సి ఉంటుందని. గణేష్ మండపాల నిర్వహకులు పోలీసుల ఇందుకోసం ముందుగా నిర్వహకులు తాము ఏర్పాటు చేసే గణేష్ ప్రతిమ ఎత్తు, ఏర్పాటు చేస్తున్న ప్రదేశం,నిమజ్జనం తేదీ,ప్రదేశం మొదలైన సమాచారంతో తెలంగాణ పోలీస్ శాఖ అధ్వర్యంలో నిర్వహిస్తున్న పోలీస్ ప్రోటోకాల్ వెబ్ సైట్ ద్వారా మండపాల నిర్వహకులు పూర్తి వివరాలను నమోదుచేసుకోని రిజిస్ట్రేషన్ చేసుకోవాలి దరఖాస్తు చేసుకున్న అనంతరం సంబంధిత స్టేషన్ పోలీస్ అధికారులు ఆన్లైన్ ద్వారా అనుమతులు జారీచేస్తారని తెలిపారు.గణేష్ మండపాలను ఎవరికి ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసుకోవాలి.

మండపం ఏర్పాటు చేసే స్థలం కోసం సంబంధిత శాఖల వారితో లేదా స్థల యజమానితో అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలి.గణేష్ మండపాల కొరకు విద్యుత్ శాఖ వారి అనుమతితోనే కనెక్షన్ తీసుకోవాలి.షార్ట్ సర్క్యూట్ జరుగకుండా మంచి నాణ్యత గల వైరును ఉపయోగించాలి. గణేష్ మండపాల నిర్వాహకులు వారి మండపాల కమిటీ వివరాలు,మండపాల బాధ్యత వహించే వారి వివరాలు,ఫోన్ నెంబర్లతో కూడిన ఫ్లెక్సీలను మండపంలో ఏర్పాటు చేయాలి. వృద్ధులు చదువుకునే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులకు కలగకుండా తక్కువ శబ్దకాలుష్యంతో స్పీకర్లను ఏర్పాటు చేసుకోవాలి.సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లను వినియోగించాలి. మండపాల్లో ఎట్టి పరిస్థితులోను డిజేలను ఏర్పాటు చేయరాదు. గణేష్ ప్రతిమలు ఏర్పాటు చేసే ప్రదేశంలో షెడ్ నిర్మాణంలో మంచి నాణ్యత గల షెడ్ ఏర్పాటు చేసుకోవాలి. గణేష్ మండపంలో 24 గంటలు ఒక వాలంటీర్ ఉండే విధంగా నిర్వహకులు తగు చర్యలు తీసుకోవాలి. గణేష్ మండపాలకు వచ్చే భక్తుల సందర్శనను దృష్టిలో వుంచుకోని మండపాలలో భక్తుల కోసం క్యూలైన్లను ఏర్పాటు చేయడంతో పాటు వాలంటీర్లను నియమించాలి.గణేష్ మండపాల వద్ద ఎప్పుడైన అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు ముందు జాగ్రత్తలో భాగంగా దగ్గరలో రెండు బకెట్ల నీళు ,,ఇసుక ఏర్పాటు చేసుకోవాలి.

గణేష్ మండపాల వద్ద మద్యం సేవించడం,పేకాట అడటం,లక్కీ డ్రాలు నిర్వహించడం,అసభ్యకరమైన నృత్యాలు ఏర్పాటు అన్యమతస్తులను కించపరిచే విధంగా ప్రసంగాలు చేయడం,పాటలు పాడటంపై పూర్తిగా నిషేధం. విధిగా




పాయింట్ పుస్తకం ఏర్పాటు చేసుకోవాలి,పోలీసు అధికారులు తనిఖీకి వచ్చినప్పుడు అందులో వ్రాసి సంతకం చేస్తారు.మండపాల్లో ఏదైనా అనుమానాస్పదంగా బ్యాగులు,ప్లాస్టిక్ సంచులు,వస్తువులు లేదా వ్యక్తులు కనిపించినట్లుయితే తక్షణమే డయల్ 100గాని లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలి. పోలీస్ కమిషనర్ నిర్వాహకులకు సూచించారు.

# వరంగల్ పోలీస్ కమిషనరేట్ క్రైమ్స్ డిసిపి గా బాధ్యతలు చేపట్టిన గుణశేఖర్

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త



సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని మేడ్చల్ ట్రాఫిక్ డీసీపీ పనిచేస్తున్న గుణశేఖర్ ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు బదిలీ పై సోమవారం వరంగల్ పోలీస్ కమిషనరేట్ క్రైమ్స్ నూతన డీసీపీగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నూతన డీసీపీని అధికారులు, సిబ్బంది మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్ప గుచ్చాలను అందజేసి అభినందనలు తెలియజేసారు.

# కోటేశ్వర్ చేసిన ఆరోపణలను ఖండించిన రియల్ ఎస్టేట్ వ్యాపారి జబ్బర్

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

కోటేశ్వర్, నేను కలిసి భాగస్వామ్యలుగా ఖిల్లా వరంగల్ మండలం వసంతపూర్ శివారులో 5 ఎకరాల భూమి కొనుగోలు చేశాం.వ్యాపారంలో భాగంగా బొల్లం ప్రతాప్ అనే వ్యక్తికి కొనుగోలు కోసం అగ్రిమెంట్ చేసుకున్నాం.

5 ఎకరాలలో 2.5 ఎకరాలు అగ్రిమెంట్ ప్రకారం బొల్లం ప్రతాప్ కి రిజిస్ట్రేషన్ చేశాను. మిగతా 2.5 ఎకరా భూమి కోటేశ్వర్ బొల్లం ప్రతాప్ కి రిజిస్ట్రేషన్ చేయాల్సి ఉండగా, అధిక డబ్బు ఆశించటంతో కోటేశ్వర్ బొల్లం ప్రతాప్ కు రిజిస్ట్రేషన్ చేయకుండా ఇబ్బందులకు గురి చేశాడు.కోటేశ్వర్ కి నాకు ఎలాంటి లావాదేవీలు భూ బదిలీలు లేవు.కోటేశ్వర్ చేసిన డబుల్ రిజిస్ట్రేషన్ ఆరోపణలు పూర్తిగా అవాస్తవం.పూర్తి ఆధారాలతో కోటేశ్వర్ పై ఫిర్యాదు చేయడానికి నేను సిద్ధం.



# ప్రజా యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

సోమవారం పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం యందు నిర్వహించిన సర్దార్ సర్వాయి పాపన్న జయంతి కార్యక్రమంలో పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన సర్దార్ సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....ప్రజా యోధుడు"సర్దార్ సర్వాయి పాపన్న నిజమైన ప్రజా యోధుడు అని,కుల, మత, వర్గ భేదాలు లేకుండా అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడారు అని అన్నారు.అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన పాపన్న స్ఫూర్తి చిరస్థాయి అని,ఆయన ధైర్యసాహసాలు ఈ రోజు కూడా మనందరికీ స్ఫూర్తిదాయకం అని,పాపన్న ఆత్మస్ఫూర్తి ప్రజల్లో న్యాయం,సమానత్వం కోసం పోరాడే తపన కలిగించాలి" అన్నారు.



# హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, ఉద్యోగులు, గౌడ సంఘం నాయకులు హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి వేడుకలను అధికారులు సోమవారం ఘనంగా నిర్వహించారు. కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ పూలమాలవేసి నివాళు లర్పించారు. అదేవిధంగా పలువురు అధికారులు, గౌడ సంఘం నాయకులు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సాధించిన ఘనతను గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్, డిఆర్డివో మేన శ్రీను, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ కె. నారాయణ, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ లక్ష్మణ్, పలు శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులు, బీసీ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.



# అభివృద్ధి పనులు వేగవంతంగా చేపట్టాలి

### మంజూరైన పనుల టెండర్ ప్రక్రియ పూర్తి చేసి త్వరగా ప్రారంభించాలి

### గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

అభివృద్ధి పనుల్లో వేగం పెంచి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు.సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయ కౌన్సిల్ హాల్లో కమిషనర్ చాహత్ బాజ్పాయ్ తో కలిసి ఇంజనీరింగ్ అధికారులతో డివిజన్ల వారీగా పలు పథకాల కింద కొనసాగుతున్న, చేపట్టబోయే, టెండర్ ప్రక్రియలో ఉన్న, కొత్త అభివృద్ధి పనులకు ప్రతిపాదనల సమర్పించవలసి ఉన్న అభివృద్ధి అభివృద్ధి పనులపై డివిజన్ల వారిగా ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షించి త్వరితంగా చేపట్టుటకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ పలు పథకాల కింద నిర్వహిస్తున్న అభివృద్ధి పనులను త్వరితంగా పూర్తి చేయడంతో పాటు ఇంకను ప్రారంభించని పనులను వెంటనే ప్రారంభించాలని, బల్దియాలోని 66 డివిజన్లో డివిజన్ కు 50 లక్షల రూపాయల చొప్పున స్టాంప్ డ్యూటీ పనులు 15 ఆర్థిక సంఘం ఎస్సీ ఉప ప్రణాళిక జనరల్ ఫండ్ క్రింద మంజూరైన పనులను తక్షణమే టెండర్ ప్రక్రియ పూర్తి చేసి పనులను ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు.

కొత్తగా నిర్మించే డ్రైన్లు, స్ట్రాంగ్ వాటర్ డ్రైన్ల అభివృద్ధి పనుల ఎస్టిమేషన్ వెంటనే సమర్పించాలన్నారు. రీకాల్ టెండర్లను పిలిచి పనులు వెంటనే ప్రారంభించాలన్నారు. ఈ సమీక్షలో ఇంచార్జ్ ఎస్ ఈ మహేందర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సంతోష్ బాబు, డి ఈ లు రవి కిరణ్ సారంగం రోజా రాణి, ఏఈలు వర్క్ ఇన్స్పెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.



# 40వ డివిజన్ ఉపరోనికుంట ఎన్ఎస్ఎన్ కాలనీ వాసులకు భగీరథ నీటి పైప్ లైన్ వేయాలి

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

డివిజన్లోని మంకీ ఫుడ్ కోర్ట్ జగదాంబ కాలనీ ఉప్ప రోనికుంట ఎన్ఎస్ఎన్ కాలనీ ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలకు మంచినీటి సౌకర్యం లేక ఫ్లోరైడ్ వాటర్ తో బాధపడుతున్న వారికి వెంటనే మిషన్ భగీరథ నీటిని పంపిణీకి నూతనంగా పైపులైన్ వేయాలని 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి మహానగర పాలక సంస్థ డి ఈ రవికిరణ్ ఏ ఈ సుకృత లకు తెలియపరిచినారు సోమవారం రోజున పైపులైన్ లేని ప్రాంతాలలో కార్పొరేటర్ మరుపల్ల రవితో డి రవి కిరణ్ ఏఈ సుకృతలు పర్యటించారు ఫ్లోరైడ్ వాటర్ వలన చిన్న పిల్లలకు దద్దుర్లు ఏర్పడడం తల వెంట్రుకలు రాలిపోవడం ఇంటిలోని స్టీలు వస్తువులు పాడైపోతున్నాయని వారికి తెలియపరిచినారు మన కార్పొరేషన్ ద్వారా తాత్కాలికంగా వాటర్ ట్యాంకర్ ద్వారా నీటిని ఇదివరకు అందజేసేడి వారు కానీ కాంట్రాక్టు అయిపోయిందని ట్యాంకర్ రావడంలేదని నీటి కోసం చాలా ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు డిఈ కి తెలిపినారు డిఈ రవి కిరణ్ మాట్లాడుతూ పైపులైన్లు వేయుటకు పై అధికారులకు తెలియపరస్తానన్నారు రెండు రోజులకు ఒకసారి వాటర్ ట్యాంకర్ పంపిస్తానని ఆయన తెలిపినారు స్థానిక కాలనీవాసులు పాపయ్య వీరమల్లు హరిప్రసాద్ పోతుల రామ్ మల్లయ్య గణేష్ అశోక్ భూక్యా నాయక్ స్వప్న లక్ష్మి రజిత స్వాతి వనిత స్వప్న లు ఉన్నారు.



# వరద నీరు నిలిచి ఉండకుండా పూడిక తొలగింపు చేపట్టాలి

### బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్

### 13,22 డివిజన్ లలో శానిటేషన్ తనిఖీలు

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

వరద నీరు నిలిచి ఉండకుండా ఎప్పటికపుడు పూడిక తొలగింపు చేపట్టాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు. సోమవారం వరంగల్ పరిధి 13,22 డివిజన్ ల పరిధి లోని ఏకశిలా నగర్ దేశాయిపేట రోడ్డు చిన్న వడ్డేపల్లి చెరువు కట్ట ప్రాంతాలతో పాటు 22వ డివిజన్ పరిధిలోని కొత్తవాడ బ్యాంక్ కాలనీ మర్రి వెంకటయ్య కాలనీ ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి శానిటేషన్ తీరును పరిశీలించారు.

ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ వరద ముంపు నివారణ కోసం తగు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని ఇందుకోసం వరద నీరు వడ్డేపల్లి చెరువు లో కలువ నున్న క్రమం లో కమిషనర్ ఆ ప్రాంతాల్లో పర్యటించి వాస్తవ పరిస్థితులను అధికారులను కార్పొరేటర్ లను అడిగి తెలుసుకున్నారు.అనంతరం పారిశుద్ధ్య సిబ్బంది హాజరు ను తనిఖీ చేసిన కమిషనర్ ఫీల్డ్ లో పనిచేస్తున్నారో లేదా జవాన్లను అడిగి తెలుసుకున్నారు, ఇద్దరు రెగ్యులర్ జవాన్లు దీర్ఘ కాలికం గా గైర్హాజరు నేపథ్యంలో వారికి వేతనం వస్తుందా తెలుసుకోవడానికి ఆన్ లైన్ లో ఎంక్వైరీ చేశారు, జవాన్ లకు సూచనలు చేస్తూ ప్లాస్టిక్ ను విక్రయిస్తున్న వారికి పెనాల్టీ లు విధించాలని, ప్రతి గృహం నుండి 100% చెత్త సేకరణ జరగాలని, వర్షాకాలం నేపథ్యంలో వరద నీరు నిలువ ఉండకుండా ఉండడానికి ఎప్పటికప్పుడు డ్రైన్ లలో పూడిక ను తొలగించాలని కమిషనర్ అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సురేష్ జోషి బసవరాజు కుమారస్వామి సి ఏం హెచ్ ఓ డా.రాజారెడ్డి, ఏం హెచ్ ఓ డా.రాజేష్ డిఈ సతీష్ సానిటరీ సూపర్ వైజర్ భాస్కర్ శానిటరీ ఇన్స్పెక్టర్ భీమయ్య హెల్త్ ఇన్స్పెక్టర్ మధుకర్ తదితరులు పాల్గొన్నారు.



# ఇంతేజార్గంజ్ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన వరంగల్ ఏఎస్పీ

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ఇంతేజార్గంజ్ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన వరంగల్ ఏఎస్పీ. స్టేషన్లోని క్రైమ్ కేసుల వివరాలు, పోలీస్ స్టేషన్ రికార్డులు, క్రైమ్ సీడీ ఫైల్స్ క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం స్టేషన్ అధికారులతో క్రైమ్ రివ్యూ మీటింగ్లో పాల్గొన్నారు. వర్షాల నేపథ్యంలో పోలీస్ స్టేషన్ పరిధిలో జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందికి పలు సూచనలు చేశారు.



# ఇండియన్ పోర్ట్స్ బిల్లుపై రాజ్యసభలో ప్రసంగించిన ఎంపీ రవిచంద్ర

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



భారత నౌకాశ్రయాలకు సంబంధించి 1908 సంవత్సరం నాటి పాత బిల్లులో సవరణలు తీసుకువస్తూ పోర్ట్స్, షిప్పింగ్,వాటర్ వేస్ శాఖల మంత్రి సర్బానంద సోనోవాల్ ప్రవేశపెట్టిన ఇండియన్ పోర్ట్స్ -2025 బిల్లును స్వాగతిస్తున్నట్లు బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర చెప్పారు.ఈ కొత్త బిల్లు ఆధునికత వైపు తీసుకువెళ్లే దూరదృష్టితో కూడినదిగా భావిస్తున్నామన్నారు.ఇది తీర రాష్ట్రాలు వేగవంతమైన నిర్ణయాలు తీసుకునే వీలు కల్పిస్తూ ఆర్థికాభివృద్ధి మరింత దోహదపడగలదని ఎంపీ రవిచంద్ర చెప్పారు.ఈ బిల్లుతో కొత్త ఆవిష్కరణలతో పాటు పీపీపీ పద్ధతిలో మరిన్ని పెట్టుబడులు రావొచ్చని,వ్యాపారుల ఖర్చులు బాగా తగ్గడమే కాక లాభాలు గడించవచ్చన్నారు.ఈ కొత్త బిల్లు వల్ల పర్యావరణం కూడా రక్షించబడుతుందని,తీర ప్రాంతం లేనటువంటి తెలంగాణ రాష్ట్రానికి సరుకు రవాణా వేగవంతం కాగలదన్నారు.హైదరాబాద్-విశాఖపట్టణం, హైదరాబాద్ -ముంబాయి రైలు మార్గాల ద్వారా సరుకు రవాణా ఇంకా వేగవంతం కావడమే కాక, బాగా పెరుగుతుందని ఎంపీ రవిచంద్ర వివరించారు.అదేవిధంగా గోదావరి నదీ జలాల ద్వారా కూడా సరుకు రవాణాకు వీలవుతుందని,గౌడౌన్స్ నిర్మాణాలు, లాజిస్టిక్స్ తో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మరింత పెరుగుతాయని ఎంపీ వద్దిరాజు అన్నారు.ఈ ప్రయోజనాల దృష్ట్యా తమ పార్టీ బీఆర్ఎస్ ఇండియన్ పోర్ట్స్ బిల్లుకు మద్దతునిస్తుందని ఎంపీ రవిచంద్ర చెప్పారు.

Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# వారెవ్వా బొడ్డెంగులు

## ఆదివాసి ప్రాంతంలో అరుదైన వంటకం!! మన్యం రొయ్యగా ప్రసిద్ధిగాంచిన బొడ్డెంగులు!

**ఏం ఎన్ కుమార్ ఉత్తరాంధ్ర బ్యూరో**





ఆదివాసి ప్రాంతాల్లో అరుదైన వంటకంగా పేరుగాంచిన బొడ్డెంగులకు ఎంతో ప్రాధాన్యత ఇస్తారు. ఏజెన్సీ అటవీ ప్రాంతంలో ఈత దుబ్బులలో లభించే ఈ బొడ్డెంగులను ఏ దిల్సే ప్రాంతాల్లో ఆదివాసి గిరిజనులు ఎంతో ఇష్టంగా తింటారు. మారుతున్న కాలానుగుణంగా ఈ వంటకాలను నేటి యువతరం మర్చిపోతున్నప్పటికీ గతంలో ఆదివాసి గిరిజనులు వీటి కోసం ప్రత్యేకించి రోజంతా కష్టపడి సేకరించి తీసుకువచ్చి వండుకోవడమే కాకుండా బంధుమిత్రులకు సైతం విందు ఏర్పాటు చేసేవారు. తమ ఇళ్లకు బంధువులు వస్తే చాలు వేసవికాలంలో ప్రత్యేకించి అటవీ ప్రాంతానికి వెళ్లి ఈత దుబ్బులను పరిశీలించి ఈత దుబ్బుమొవ్వ ఎండిపోతే వాటి మొదటన గుణపాముతో తవ్వి ఈత పురుగులను (బొడ్డెంగులను) సేకరిస్తారు. ఈత దుబ్బు నువ్వును తిని పెరిగే ఈ బుడ్డంగులు పై చర్మాన్ని చికితే చిక్కటి పాలు లాంటి ద్రవం కారుతుంది. ఎటువంటి ఎముకలు వాటికి ఉండవు. అందుకే మన్యం రొయ్యగా పేరుగాంచింది. ఆదివాసి గిరిజనులు ఎంతో ప్రీతి పాత్రికంగా తినే ఈ వంటకం కు ఈ ప్రాంతంలో ఎంతో ప్రాధాన్యత ఇస్తారు. తమ ఇంటికి చుట్టాలు బంధువులు వస్తే ప్రత్యేకించి ఈ బొడ్డెంగులను సేకరించి తీసుకువచ్చి వండి పెడతారు. గతంలో ఎంతో ప్రాధాన్యత ఇచ్చే వంటకానికి ఇటీవల యువతరం వాటిని పక్కన పెడుతూ ఆధునిక యుగంలో ఆధునిక వంటకాలపై శ్రద్ధ పెడుతున్నారు. ఈ బొడ్డెంగుల కూర తింటే కీళ్ల జాయింట్ల వద్ద బలాన్ని చేకూరుస్తుందని ఆదివాసి పెద్దలు చెబుతుంటారు. అయితే ఈ బొడ్డెంగులు రెండు వారాల్లోనే రెక్కలు తొడిగి ఎగిరిపోతుందని, వాటిని సేకరించాలంటే రెండు వారాలలోపు తీసుకోవాలని సేకరించే వారు చెబుతుంటారు. రెక్కలు వచ్చి ఎగిరిపోయే బొడ్డెంగుకు చిన్నపాటి తొండం ఉంటుందని అది మరలా ఈత దుబ్బుల వద్ద గుడ్లు పెడుతుందని దానివల్లే బొడ్డెంగులు తయారవుతాయని ఆదివాసి వృద్ధులు చెబుతుంటారు. ప్రతి ఏడాది శీతాకాలం అనంతరం బొడ్డెంగులకు సీజన్ ఉంటుందని, గతంలో శీతాకాలం అనంతరం ప్రతి గ్రామంలో బొడ్డెంగుల సేకరణకు శ్రద్ధ కనబరిచే వారిని ప్రస్తుతం శ్రద్ధ తగ్గించడంతో వాటిని సేకరించిన మానేస్తున్నారని రానున్న రోజుల్లో బొడ్డెంగుల వంటకం అంటూ ఒకటి ఉండేదని చెప్పుకోవడానికి తప్ప వినియోగించే అవకాశాలు కనుమరుగవుతున్నాయని ఆదివాసి ప్రాంత వృద్ధులు అభిప్రాయాలు వ్యక్తపరుస్తున్నారు.

## వర్షాకాలం పంట సాగుకు అవసరమైన యూరియా అందేలా చూడాలి

### - రాష్ట్ర తుమ్మల నాగేశ్వరావు

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వానాకాలం పంట సాగుకు అవసరమైన యూరియా రైతులకు చేరేలా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.సోమవారం మంత్రి తుమ్మల నాగేశ్వర రావు హైదరాబాద్ సచివాలయం నుంచి ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి కే.రామ కృష్ణ రావు, వ్యవసాయ కార్యదర్శి రఘునందన్ రావు లతో కలిసి యూరియా, ఎరువుల లభ్యత పై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో వరంగల్ జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలు నుండి కలెక్టర్ డాక్టర్ సత్య శారద, డిసిపి అంకిత్ కుమార్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ లక్షా ఆరవై వేల మంది రైతులకు సరిపడా 20 వేల 588 మెట్రిక్ టన్నుల యూరియా జిల్లాకు కేటాయించగా ఇప్పటివరకు 19 వేల 545 మెట్రిక్ టన్నుల యూరియా పంపిణీ చేయడం జరిగిందని , ఇంకా ప్రైవేటు. , పిఏసిఎస్ లో వెయ్యి 43 మెట్రిక్ టన్నుల యూరియా నిలువ ఉందని పేర్కొన్నారు. జిల్లాలో ప్రైవేటు, పిఏసిఎస్ సెంటర్ నిర్వాహకులు యూరియా కొరత సృష్టించినట్లు చర్యలు తప్పవని , సెంటర్లపై వ్యవసాయ శాఖ క్షేత్ర స్థాయి అధికారులు నిరతరం పర్యవేక్షించి నివేధికలు సమర్పించాలని ఆదేశించడం జరిగిందన్నారు. జిల్లాలోని తాహసిల్దార్లు ,ఎంపిడివోలు , మండల ప్రత్యేక అధికారులు , పోలీసు అధికారులు యూరియా వాడకం మరియు నిలువలపై పర్యవేక్షణ చేసి రైతులకు ఎలాంటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకొంటున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో జెడ్పి సీఈఓ రామిరెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి అనూరాధ, ఆర్డీవోలు సత్యపాల్ రెడ్డి ,ఉమారాణి, సంబంధిత మండలాల ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రమాద స్థాయికి చేరిన కోనాం జలాశయం ఒక గేట్ ద్వారా 800 క్యూసెక్కుల నీరు విడుదల

**చీడికాడ నీలగిరి వార్త ప్రతినిధి**

మండలంలోని కోనాం జలాశయం నీటిమట్టం ప్రమాద స్థాయికి చేరింది. జలసాయ పరివాహక ప్రాంతంలో కురిసిన భారీ వర్షాలకు అధిక శాతం నీరు జల సైన్ కి వచ్చి చేరుతుంది. దీంతో జలాశయం నీటి మట్టం గణనీయంగా పెరిగింది. జలసాయ పూర్తి స్థాయి నీటి మట్టం 101.25 గాను ప్రస్తుతం 99.80 మీటర్లకు చేరింది. జల సాయానికి 1200 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతుండడంతో నీటిమట్టం పెరిగిందని దీంతో ఒక గేటు ద్వారా 800 క్యూసెక్కుల నీరు దిగువకు విడిచి పెడుతున్నారు.నీటిమట్టం పెరుగుతున్న కొలది మిగిలిన గేట్లు ద్వారా దిగువనకు మరింత నీరు విడిచిపెట్టడం జరుగుతుందని, నది పరివాహక ప్రాంతాల్లో ప్రజలను అప్రమత్తంగా ఉండాలనీ జలసాయ ఇంచార్జి ఏఈ నారాయణ రావు దొర తెలిపారు.



## నీట మునిగిన పంట పొలాలు రైతన్నల ఆందోళన

**చీడికాడ నీలగిరి వార్త ప్రతినిధి**

గత రెండు రోజులుగా మండలంలో కురిసిన భారీ వర్షాలకు పంట పొలాలు నీట మునిగాయి. ఎడతెరిపిలేకుండా కురిసిన వర్షాలకు చెరువులన్నీ నిండిపోయి నీరు పొలాల్లో చేరడంతో వరి పొలాలు కాస్త జలమయమయ్యాయి. వరి నాట్లు జరిగిన వారం రోజులు కాకముందే వారి పొలాలు నీట మునిగిపోవడంతో వరి పంటకు నష్టం వాటిల్లుతుందని రైతులు ఆవేదన వ్యక్తపరిచారు. కాగా చెరువులను లీజుకు తీసుకొని మత్స్యకారులు చేపలు పెంచుతుంటారు. అయితే చెరువుల్లో నీరు అధికంగా చేరడం బురద నీరు కావడంతో చేపలు కాస్త పొలాల్లోకి కొట్టుకుపోయాయి. దీంతో మత్స్యకారులకు సైతం నష్టం వాటిల్లక తప్పలేదు.



## జనగామ జిల్లా కు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పేరు నామకరణం చేయాలి

**జనగామ నీలగిరి వార్త.**

భరతమాత ముద్దుబిడ్డ, తెలంగాణా తొలి బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పేరు నామకరణం చేయాలని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ అన్నారు. వరంగల్ జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలులో శ్రీ శ్రీ శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ 375 వ జయంతి వేడుక సోమవారం జరిగింది. బీసీ వెల్ఫేర్ జిల్లా అధికారి పుష్పలత అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ డా. సత్య శారద, జాయింట్ కలెక్టర్ సంధ్యారాణి, జెడ్పి సీఈఓ రాంరెడ్డి, కందాల శంకర్ గౌడ్ లు గౌడ సంఘాల అధ్యక్షులు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం రమేష్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్రానికి చెందిన తొలి చక్రవర్తి జన్మస్థలమైన జనగామ జిల్లాకు కామారెడ్డి కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో లో ప్రకటించిన విదంగా పాపన్న గౌడ్ పేరు నామకరణం చేయాలన్నారు. ఎలాంటి టెక్నాలజీ అవకాశాలు లేని 400 సంహాత్సరాల క్రితమే గోల్కొండ కోటకు రాజయి 7 నెలలు పరిపాలన చేశాడని పేర్కొన్నారు. ఛత్రపతి శివాజీకి సమకాలీకుడైన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ను స్ఫోర్తిగా తీసుకొని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బహుజనులు తమ సత్తా చటాలని రమేష్ గౌడ్ పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమం లో గౌడ సంఘాల నాయకులు గట్టు రమేష్ గౌడ్, డా. బైరి లక్ష్మి నారాయణ గౌడ్, తాళ్లపెల్లి సురేష్ గౌడ్, రామగోనిసుధాకర్ గౌడ్,పోశాల పద్మ గౌడ్, మోకుదెబ్బ రాష్ట్ర కార్యదర్శి మద్దెల సాంబయ్య గౌడ్, వరంగల్, హన్మకొండ జిల్లాల అధ్యక్షులు గోపగాని వెంకట్ గౌడ్, తోటకూరి రాందాస్ గౌడ్, జిల్లా కార్యదర్శి బొమ్మగాని శ్యామ్ కుమార్ గౌడ్, కక్కెర్ల శ్రీనివాస్ గౌడ్, కొయ్యేడ ప్రవీణ్ గౌడ్, వేముల రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.




## పరదానిపుట్టు గ్రామ సమీప బ్రిడ్జి ఎత్తుగా నిర్మించాలి

### భారీ వర్షాలకు జనజీవనం స్తంభించి అనేక ఇబ్బందులు పడుతున్న ఆదివాసులు

### ఆంధ్ర ప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కూడ రాధాకృష్ణ

**పాడేరు నీలగిరి వార్త ప్రతినిధి**

భారీ వర్షాల కారణంగా పెదబయలు, హుకుంపేట మండలాలకు అనుకున్న పరదానిపుట్టు గ్రామ సమీప బ్రిడ్జి వరద నీరు పొంగి ప్రవహిస్తుండడంతో ఆదివాసులు జనజీవనం పూర్తిగా స్తంభించి అనేక ఇబ్బందులు పడుతున్నారని, ఆ బ్రిడ్జి ఎత్తుగా నిర్మించాలని ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కూడ రాధాకృష్ణ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెదబయలు,ముంచంగిపుట్ మండలాల సుమారు 15 పంచాయతీలకు కనెక్టివిటీగా ఉన్న పరదానిపుట్టు బ్రిడ్జి మూడు రోజులుగా కురుస్తున్న వర్షానికి వరద నీరు పొంగి ప్రవహిస్తుండడంతో రాకపోకలకు ఆ ప్రాంత ఆదివాసులు నరకయాతన పడుతున్నారని, మెడికల్ ఎమర్జెన్సీ లో కూడా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఇక వర్షాలు పడిందంటే ఇంటికి పరిమితం అవ్వాల్సినటువంటి పరిస్థితి దాపరిచిందన్నారు.గతంలో భారీ వర్షాల కారణంగా బ్రిడ్జి దాటుతుంటే కొద్దిమంది వాహనాలు కొట్టుకుపోయిన పరిస్థితి ఉందన్నారు. చాలామంది మరణించిన పరిస్థితి కూడా ఉన్నప్పటికీ ప్రభుత్వాలు పాలకులు మారిన ఆదివాసుల తలరాతలు మారదన్న చందంగా ఉందని వారన్నారు. ప్రభుత్వాలు మారుతున్నప్పటికీ ఎత్తైన బ్రిడ్జి కట్టిస్తామని హామీలు తప్ప అమలు కానీ పరిస్థితి ఉందని తక్షణమే పరదానిపుట్టు బ్రిడ్జి ఎత్తుగా పెంచాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో వంతాల సూరిబాబు, నితీష్ పాల్గొన్నారు.



## గంజాయి సాగు నిర్మూలనపై అధికారులు దృష్టి పెట్టండి

### ఇంచార్జి పి ఓ, జాయింట్ కలెక్టర్ డా. ఎం. జె. అభిషేక్ గౌడ

**పాడేరు నీలగిరి వార్త ప్రతినిధి**

మారు మూల అటవీ ప్రాంతాలలో గంజాయి సాగు చేయకుండా అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి నిర్మూలనా చర్యలు చేపట్టాలని ఐటిడి ఏ ఇంచార్జి పి ఓ, జాయింట్ కలెక్టర్ డా. ఎం. జె. అభిషేక్ గౌడ ఆదేశించారు. సోమవారం ఐటిడి ఏ కార్యాలయంలో అటవీ శాఖ వ్యవసాయ శాఖ, ఉద్యాన శాఖ, డి ఆర్ డి ఏ, ఐసిడి ఎస్, ఎస్ ఎం ఐ అధికారులతో గంజాయి నిర్మాలనా కార్య క్రమాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అటవీ ప్రాంతం, అటవీ హక్కు పత్రాలు పంపిణీ చేసిన భూముల్లో గంజాయి సాగు చేయ కుండా ఎటువంటి పర్యవేక్షణ చేస్తున్నారని అటవీ శాఖ అధికారులను అడిగి తెలుసు కున్నారు. చెకోపోస్టుల వద్ద గంజాయి రవాణాను పకడ్బందీగా తనిఖీ చేయాలని సూచించారు. గ్రామైఖ్య సంఘాల సమావేశాలలో గంజాయి నిర్మూలనపై చర్చ జరగాలని చెప్పారు. గంజాయి సాగును విడిచి పెట్టిన రైతులకు ప్రత్యామ్నాయ పంటలను అందించాలన్నారు. మండల స్థాయి సమావేశాలలో అధికారులు పాల్గొని మండల వ్యవసాయాధికారులు, ఉద్యాన గంజాయి సాగు నివారణ ప్రక్రియపై చర్చించాలన్నారు. ఎరువులు, విత్తనాలు సకాలంలో పంపిణీ చేయాలని వ్యవసాయాధికారులకు సూచించారు. చెక్ డ్యాంల పరిధిలో గంజాయి సాగు చేయకుండా పర్యవేక్షించాలని పేర్కొన్నారు.ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయాధికారి ఎన్ బి ఎస్ నంద్, డి ఆర్ డి ఏ పిడి వి.మురళి, ఐసిడి ఎస్ పిడి ఝాన్సీ లక్ష్మి, ఎస్ ఎం ఐ డి ఇ నాగేశ్వరరావు, ఉద్యాన శాఖ అధికారులు పాల్గొన్నారు.




## భారీ వర్షాలకు కూలిపోయిన వితంతు ఇల్లు తక్షణమే ఆదుకోవాలి

### టీడీపీ డివిజన్ నాయకుడుపాండురంగ స్వామి

**ముంచంగి పుట్టు నీలగిరి వార్త ప్రతినిధి**

అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలం దారెలా పంచాయతీ పెదపేట గ్రామంలో టీడీపీ డివిజన్ నాయకుడు దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి పర్యటించారు. ఇటీవల కురిసిన భారీ వర్షానికి వితంతు మహిళా కొర్ర ద్రోనా ఇల్లు కూలిపోయిందని తెలుసుకొని కూలిపోయిన ఇంటిని పరిశీలించారు. ఈ సందర్భంగా దారేలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి మాట్లాడుతూ కొర్ర ద్రోన ఇల్లు కూలిపోయి ఉండటానికి ఇల్లు లేక నిరాశ్రాయురాలిగా మిగిలిందని ప్రభుత్వ అధికారులు పరిశీలించి తక్షణమే ప్రభుత్వనికి నివేదిక పంపించి ఆర్థిక సహాయం అందించాలని దారేలా సర్పంచ్ ఎంపీడీఓ ను కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.



## వరద ముంపు ప్రాంతాల్లో ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన

**చోడవరం నిలగిరి వార్త ప్రతినిధి**

చోడవరం పట్టణంలో వరద ముంపు ప్రాంతాల్లో ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు అధికారులతో కలిసి సోమవారం సుడిగాలి పర్యటన జరిపారు. వరద నీటిలో మునిగిన బాలాజీ నగర్, రైతు బజార్, ద్వారకా నగర్ తదితర ప్రాంతాల్లో ప్రతి ఇంటికి వెళ్లి, బాధిత కుటుంబాలను పరామర్శించారు. ముంపు ప్రాంతాల్లో తక్షణ సహాయక చర్యలకు అధికారులను ఆదేశించారు. మేజర్ పంచాయతీ ఈ.వో, ఎంపీడీఓ, తహసిల్దార్ లు త్వరితగతిన ప్రభుత్వ తక్షణ సహాయ చర్యలు చర్యలు తీసుకోవాలని తెలిపారు. జె.సి.బి యంత్రాలతో వానలకు పడిపోయిన చెట్లు డ్రైనేజీలను శుభ్రం చేయించే పనిలో ఉండాలని సూచించారు. ప్రభుత్వ సిబ్బంది, కూటమి పార్టీ నాయకులు .... వర్షానికి ప్రజలు ఇబ్బంది పడకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షుడు గోవాడ సుగర్స్ మాజీ చైర్మన్ గూనూరు మల్లు నాయుడు, పంచాయతీ సర్పంచ్ వార్డు మెంబర్లు మాజీ ఎంపీపీ గూనూరు వెంకట సత్యనారాయణ (పెదబాబు), కోటి బాబు చిన్న,టి.శ్రీను గోవింద్, నేమల హరి తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శరత్ కుమార్ కి ఘన సన్మానం

ఉత్తమ ప్రిన్సిపాల్ గా ప్రశంసా పత్రం అందుకున్న శరత్ కుమార్

వేములవాడ కళాశాలలో ఘనంగా సత్కారం

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శరత్ కుమార్ ని కళాశాలలో ఘనంగా సత్కరించారు కళాశాల విద్యార్థిని విద్యార్థులు కళాశాల అధ్యాపకులు శరత్ కుమార్ ని ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా వేములవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు శేఖర్ అంజయ్య దేవయ్య రవీందర్ మహేందర్ జై భారత్ రెడ్డి మహేందర్ రెడ్డి గోపి సంతోష్ అశోక్ వెంకటేశ్వర్లు నరసింహమూర్తి మహిళా అధ్యాపకులు స్వప్న అరుణ లతా మంగ జ్యోతి మరియు కార్యాలయ సిబ్బంది సంధ్య శ్రీధర్ రాజు లక్ష్మి తదితరులు ప్రిన్సిపాల్ శరత్ కుమార్ ని అభినందించారు.



## సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ ఆది శ్రీనివాస్

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని కోరుట్ల బస్టాండ్ వద్ద నిర్వహించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకల్లో రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై పూలమాలలు వేసి నివాళులర్పించారు ఇచ్చట వేములవాడ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ వేములవాడ మార్కెట్ కమిటీ అధ్యక్షులు రెండి రాజు వైస్ చైర్మన్ కనికరపు రాకేష్ మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు వేములవాడ పట్టణ అడ్వకేట్ తిరుమల గౌడ్ కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ప ఎ సి స్ : వైస్ చైర్మన్ ప్రశాంత్ గౌడ్

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి**

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవితం ఆదర్శనీయం- సర్వాయి పాపన్న జయంతివేడుకల్లో పాల్గొన్నపి.ఎ.సి.ఎస్ వైస్ చైర్మన్ ప్రశాంత్ గౌడ్. ఈ సందర్భంగా ప్రశాంత్ గౌడ్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవితం యువతా ఆదర్శంగా తీసుకోవాలని తెలియజేశారు.



## కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు యూరియా బస్తాలు అందుబాటులో ఉంచాలి

- సీపీఐ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జ్

కడారి రాములు డిమాండ్

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ లో రైతులకు యూరియా బస్తాలు దొరకక ఇబ్బంది పడుతున్నారని కేంద్ర ప్రభుత్వం ఎరువులు యూరియా బస్తాల కోటా తగ్గించి రైతులను ఇబ్బంది పెడుతున్నారని పండించిన పంటను కొనడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను నెలల తరబడి నిరీక్షించేలా చేస్తున్నారు ఇప్పుడేమో ఎరువులు యూరియా కోసం వారాల తరబడి నిరీక్షించుడవుతోందని రైతే-రాజు అని చెప్పే నీతులు ఆచరణలో పెట్టాలని వెంటనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు యూరియా ఎరువులు విత్తనాలు నాణ్యమైనవి అందించేలా చర్యలు తీసుకోవాలని సీపీఐ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జ్ కడారి.రాములు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో పెంబర్ రాజు నర్సయ్య మల్లేశం లచ్చయ్య తదితర రైతులు పాల్గొన్నారు.



## బీజేపీ వేములవాడ పట్టణ శాఖ ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

- బీజేపీ పట్టణ శాఖ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణం లో నేతాజీ సుభాష్ చంద్రబోస్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన పట్టణ బిజెపి శాఖ ఈ సందర్భంగా అధ్యక్షులు రాపల్లి శ్రీధర్ మాట్లాడుతూ అహింస వాదంతోనే కాకుండా సాయుధ పోరాటంతో బ్రిటిష్ వారిని గడగడలాడించిన మహనీయుడు సుభాష్ చంద్రబోస్ అని కొనియాడారు వారి అడుగుజాడల్లో యువత నడుచుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్ స్టేట్ కౌన్సిల్ మెంబర్ కోలా కృష్ణ సామి జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు సంటి మహేష్ అందం నరసయ్య బోనాల శివ మల్లేశం రేగుల శ్రీకాంత్ రేగుల రాజకుమార్ దేవరాజు శివ తదితరులు పాల్గొన్నారు.



## రాజీవ్ యువ వికాసం పథకాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలి

ఇందిరా మహిళా శక్తి పథకంలో 20 వేల కోట్ల నిధులు

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్రంలోని నిరుద్యోగ యువత రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు వేములవాడ పట్టణంలోని మల్లారం రోడ్డులో గల శ్రీనివాస సూపర్ మార్కెట్ ను ఆయన సోమ వారం ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని నిరుద్యోగ యువత స్వయం ఉపాధి వైపు మొగ్గు చూపాలని సూచించారు అలాంటి వారికి రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం సబ్సిడీపై రుణాలను అందించేందుకు సహకరిస్తుందన్నారు ఇందిరా మహిళా శక్తి పథకంలో సుమారు 20 వేల కోట్ల నిధులతో మహిళలను మహారాణులు చేసే కార్యక్రమానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తున్నట్లు ఆయన తెలిపారు మహిళలను లక్ష అధికారులు చేయడం నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలతో పాటు సబ్సిడీ రూపంలో రుణ సౌకర్యాన్ని అందించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా పాలన అందించే ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. వేములవాడ పట్టణంలో పెద్ద ఎత్తున కార్పొరేట్ స్థాయిలో సూపర్ మార్కెట్ ను ఏర్పాటు చేసిన యజమాని శ్రీనివాసు ను ఆయన అభినందించారు. కార్యక్రమంలో తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం జిల్లా అధ్యక్షులు లాయక్ పాషా సీనియర్ పాత్రికేయులు తాహర్ పాషా లతోపాటు వివిధ రాజకీయ పార్టీల నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు వ్యాపారస్తులు న్యాయవాదులు జర్నలిస్టులు ఆర్యవైశ్య సంఘం నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## నిరంతరాయంగా కురుస్తున్న వర్షాల దృష్ట్యా జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

వరదలో చిక్కుకున్న 4గురు గొర్రెల కాపరుల మరియు 656 గొర్రెలు సురక్షితం

రెస్క్యూ ఆపరేషన్ లో పాల్గొన్న అందరినీ జిల్లా ఎస్పీ అభినందించడం జరిగింది

ప్రాజెక్టు గేట్లు ఎత్తివేత వలన లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలి.

జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా నిజాంసాగర్, కౌలాస్ ప్రాజెక్టుల గేట్లు ఎత్తివేయబడటంతో లోతట్టు ప్రాంతాల్లో వరద నీరు చేరింది. ఈ నేపథ్యంలో బిచ్కుంద పోలీస్ స్టేషన్ పరిధిలోని శేట్లూర్ గ్రామ పరిసరాల్లో గొర్రెలను మేపడానికి వెళ్లిన నలుగురు గొర్రెల కాపరులు మరియు సుమారు 500 గొర్రెలు చుట్టూ వరద నీరు ఉండడంతో ఎటు వెళ్లలేక చిక్కుకున్నారు. సమాచారం అందుకున్న వెంటనే రెవెన్యూ, పోలీస్ శాఖలు మరియు ఎస్‌డిఆర్‌ఎఫ్ బృందాలు రక్షణ చర్యలు ప్రారంభించాయి. ముందుగా గొర్రెల కాపరులను ఎత్తైన ప్రదేశాలకు పంపించి, అనంతరం బోటు సహాయంతో వారిని సురక్షితంగా రక్షించినారు, అదేవిధంగా 656 గొర్రెలను సురక్షితంగా కాపాడారు.

ఈ రక్షణ చర్యలను జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తున్నారు. బాన్సువాడ సబ్ కలెక్టర్ మరియు బాన్సువాడ డి.ఎస్.పి. శ్రీ విట్టల్ రెడ్డి కూడా అక్కడే ఉండి రక్షణ చర్యలను పర్యవేక్షించారు. జిల్లాలో వాగులు, వంకలు ఉధృతంగా ప్రవహిస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా నిజాంసాగర్, కౌలాస్, కళ్యాణి ప్రాజెక్టుల పరిసర ప్రాంతాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ వెళ్లరాదని సూచించరు. చేపల వేటకు గానీ, చెరువులు చూడటానికి గానీ, లోతట్టు ప్రాంతాలకు గానీ వెళ్లడం అత్యంత ప్రమాదకరమని స్పష్టం చేశారు. రహదారులపై గాని, గ్రామాల్లో గాని ఏ సమస్య తలెత్తినా వెంటనే స్థానిక పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని, అవసరమైన అన్ని శాఖలతో సమన్వయం చేసుకుంటూ పోలీసులు సహాయక చర్యలకు సిద్ధంగా ఉన్నారని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ రెస్క్యూ ఆపరేషన్ లో పాల్గొన్న అందరినీ జిల్లా ఎస్పీ అభినందించడం జరిగింది. నిరంతరాయంగా కురుస్తున్న వర్షాల వల్ల ఏ ఆపద వచ్చిన లోకల్ పోలీస్ అధికారులకు లేదా డయల్-100 లేదా జిల్లా కంట్రోల్ రూమ్ నంబర్లు 08468-220069 / 8712686133కు సమాచారం అందించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేస్తున్నారు.



## రాజన్న ఆలయం లో శ్రావణ సోమవారం సందర్భంగా పోటెత్తిన భక్తులు

రాజన్న ఆలయ ఈవో రాధాబాయి సమీక్ష సందర్శన

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని ప్రసిద్ధ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో శ్రావణమాసం చివరి సోమవారం సందర్భంగా భక్తుల రద్దీ గణనీయంగా పెరిగింది ఈ నేపథ్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ ఈవో రాధాబాయి స్వయంగా వివిధ ఏర్పాట్లను సమీక్షించారు ఆలయ పరిధిలోని కోడెల క్యూలైన్లు బ్రేక్ దర్శన్ క్యూ లైన్లు ఉచిత దర్శనం క్యూలైన్లు ధర్మగుండం ఓపెన్ స్లాబ్ వంటి ప్రాంతాలను పరిశీలించారు భక్తులకు సౌకర్యంగా ఏర్పాట్లు ఉండేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారని తెలిపార ఈ సమీక్షలో వెంట ఆలయ సహాయక నిర్వాహణాధికారి బ్రహ్మన్న శ్రీనివాస్ ఎస్పీఎఫ్ ఇంచార్జి మహేందర్ ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## వివాహా వేడుకల్లో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి



**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మున్సిపల్ పరిధిలోని శాత్రాజు పల్లెలో జరిగిన మ్యాకల వారి మరియు రేగుల వారి వివాహా వేడుకల్లో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి సింగిల్ విండో చైర్మన్ ఏనుగు తిరుపతి రెడ్డి మాజీ సర్పంచ్ మ్యాకల శ్రీనివాస్ మాజీ ఉప సర్పంచ్ నల్ల సతీష్ రెడ్డి శ్రీనివాస్ సాయి గౌడ్ దేవయ్య రమేష్ ప్రశాంత్ కృష్ణ హరి తదితరులు పాల్గొన్నారు

## బీసీ సాధికారిత సంఘం పక్షాన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి వేడుకలు

- పొలాస నరేందర్ జిల్లా అధ్యక్షులు ఉమ్మడి కరీంనగర్

జిల్లా బీసీ సాధికారిత సంఘం

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**




పేదవాడి స్ఫూర్తి పౌరుషాల కీర్తి, తెలంగాణ తొలి రారాజు బహుజన రాజ్యాధికార పోరాట యోధుడు మొగలాయి దౌర్జన్యాలను అరాచకాలను ఎదిరించి పోరాడిన తెలంగాణ ప్రాంతాన్ని కాపాడిన వీరుడు తెలంగాణ ముద్దుబిడ్డ బీసీ గౌడ కులంలో జన్మించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ తెలంగాణ ప్రాంతానికే కాకుండా భారత దేశానికే గర్వకారణమని ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు పొలాస నరేందర్ అన్నారు కుల వృతులను ఏకం చేసి బహుజనుల హక్కులకోసం పోరాడిన వీరుడు సర్దార్ పాపన్న గౌడ్ అని వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరం కృషి చేయాలని రాజ్యాధికారం గురించి సామాన్యుడు ఆలోచించడానికి సాహసించని రోజుల్లో ఏకంగా గొల్కొండ రాజ్యాన్ని ఏలిన సామాన్యుడు పాపన్న గౌడ్ అని నరేందర్ కొనియాడారు. 12 మందితో సైన్యాన్ని ప్రారంభించి 12 వేలకు సైనిక శక్తిని పెంచి పాలన చేపట్టాడని మన జానపద కథలు చెబుతున్నాయని నరేందర్ అన్నారు నేడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా ఆ మహానుభావుడు అణగారిన వర్గాలకు బడుగు బలహీన వర్గాలకు బహుజనులకు చేసిన సేవలను స్మరించుకోవడం చాల సంతోషంగా ఉందని పాపన్న అసలు పేరు నాశగోని పాపన్న గౌడ్ అని జనగామ జిల్లా రఘునాతపల్లి మండలంలోని ఖిలాశాపూర్ లో 1650 ఆగష్టు 18 న జన్మించి1709 లో గోల్కొండ సింహాసనాన్ని అధిష్టించాడని రాతి శాసనాలు చరిత్రలు చెబుతున్నాయని నరేందర్ అన్నారు.

## ఘనంగా పాపన్న గౌడ్ జయంతి ఉత్సవం

- నీల నాగరాజు,సాప శివరాములు

- బీసీ విద్యార్థి,సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

బీసీ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అట్టడుగు వర్గాల జీవితాల్లో వెలుగులు నింపడానికి చివరి శ్వాస వరకు పోరాడిన ధీశాలి, బహుజనుల ఆత్మగౌరవ రక్షణకు రాజ్యాధికారమే సమాధానమని విశ్వసించిన మేధావి అని, బహుజన రాజ్యాధికార పోరాట యోధుడు, మొగులాయి దౌర్జన్యలను ఎదురించి,తెలంగాణ ప్రాంతాన్ని కాపాడిన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని కొనియాడారు. ఆయన ఆశయాలను కొనసాగించినప్పుడే మనం వారికిచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో నీల నాగరాజు బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు,సాప శివరాములు బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు,నాయకులు రాజా గౌడ్,బాబా గౌడ్,కొత్తపల్లి మల్లన్న,ఓబన్న,వినోద్ నాయక్,నరహరి తదితరులు పాల్గొన్నారు.



## మానవత్వం చాటుకున్న సీఐ నరహరి, మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ ఇందుప్రియ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

పట్టణ సీఐ నరహరి మానవత్వం చాటుకున్నారు. కామారెడ్డి పట్టణంలోని రైల్వే స్టేషన్?లో గత కొద్దిరోజులుగా వర్షానికి తడుస్తూ ఓ వృద్ధురాలు ఉంటోంది. కొడుకులు వదిలేయడంతో ఎవరైనా భోజనం ఇస్తే తింటూ అక్కడే ఉంటోంది.

వృద్ధురాలి పరిస్థితికి చలించిన సీఐ నరహరి తమ సిబ్బందితో కలిసి రైల్వే స్టేషన్?లో ఉన్న వృద్ధురాలిని ఓ ఆటోలో ముందుగా జిల్లా ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స అందించిన తర్వాత వృద్ధాశ్రమానికి తరలించారు. దీంతో పలువురు సీఐని అభినందిస్తున్నారు. అదే సమయంలో మాజీ మున్సిపల్ ఛైర్మన్ మరోవైపు పోలీసులతో పాటు అక్కడికి చేరుకున్న మాజీ మున్సిపల్ ఛైర్మన్ గడ్డం ఇందుప్రియ వృద్ధురాలికి అండగా నిలిచారు. వృద్ధురాలి పరిస్థితిని చూసి దుస్తులు మార్పించారు. టీ తాగించి, స్వయంగా ఇడ్లీ తినిపించారు. వృద్ధురాలితో పాటు ఆటోలో ఆస్పత్రికి వెళ్లి సపర్యలు చేసి అక్కడి నుంచి వృద్ధాశ్రమానికి తరలించే వరకు వెంట ఉన్నారు.



## బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి సర్వాయి పాపన్న గౌడ్

**తాండూరు, ఆగస్టు 18**



బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతిని పురస్కరించుకొని సోమ వారం తాండూరుపట్టణంలోని వినాయక చౌక్ లోని పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాల వేసి ఆయనను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకోసం, సామాజిక న్యాయం కోసం పోరాడిన వీరుడు సర్దార్ పాపన్న గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీపీసీసీ ప్రచార సమన్వయకర్త కరణం పురుషోత్తం రావు, పొట్లిమహారాజ్ ఆలయం చైర్మన్ ప్రసాద్ గౌడ్, నారాయణ గౌడ్, సీనియర్ నాయకులు గడ్డలి రవీందర్, మాజీ సర్పంచ్ కేశవ్ రావు,యువ నాయకులు బిర్కెట్ రఘు, భగవాన్, శివానంద్ మడపతి, సిద్ధూ అయ్యా, ఆనంద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ఏకాంబరి రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే లు

**తాండూరు, ఆగస్టు 18 :**

శ్రీ ఏకాంబరి రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే లుదర్శించుకున్నారు. సోమవారం బషీరాబాద్ మండలం లోని ఏకాంబరి రామలింగేశ్వర స్వామిని తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, తాండూరుఎమ్మెల్యే మనోహర్రెడ్డి లు వేరువేరుగా దర్శించుకుని అభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీపీసీసీ ప్రచార సమన్వయకర్త కరణం పురుషోత్తం రావు,దేవాలయం చైర్మన్ పట్లోళ్ళ శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ మాధవరెడ్డి, అజయ్ ప్రసాద్, నీళ్లపల్లి సుధాకర్ రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ పీకే పెంటప్ప,పి. కె నర్సింలు మాజీ ఎంపీటీసీ బాబు నాయక్, నర్సప్ప, ఢిల్లీ వెంకటప్ప, తదితరులు పాల్గొన్నారు.



## కురుస్తున్న భారీ వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### - జనసేన నేత చక్రధర్

**డుంబ్రిగుడ: నీలగిరి వార్త ప్రతినిధి**



అల్లూరి సీతారామరాజు జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డుంబ్రిగుడ మండలం తూటంగి పంచాయతీ జనసేన నాయకులు మజ్జి విఎస్ చక్రధర్ (చక్రీ) చెప్పారు సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా ఇటువంటి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలు కారణంగా వాగులు, గడ్డలు ఉదృతంగా ఉప్పొంగి ప్రవహిస్తు న్నాయని దీంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. చిన్న పిల్లలు, విద్యార్థులు గెడ్డ వైపు ఈత కోసం వెళ్ల కూడదని చెప్పారు. అలాగే పాడుబడ్డ గృహాలు. మట్టి గోడల ఇండ్లలో నివాసం ఉండరాదని తమకు తెలిసిన బంధువుల ఇళ్లల్లో ఉండాలని సూచించారు. అంతే కాకుండా దూరపు ప్రయాణాలు చేసే వారు ప్రయాణం వాయిదా వేసుకోవాలని ఆయన కోరారు.

## "దేశఅభివృద్ధి లో కీలకభూమిక పోషిస్తున్న నిర్మాణరంగాన్ని నమ్ముకుని జీవిస్తున్నకార్మికులకు" "సంక్షేమబోర్డులో పెండింగ్ క్లైమూ నిధులను తక్షణమే మంజూరు చేయాలి"

"బిల్డింగ్ అదర్స్ కాంట్రాక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లాప్రధాన కార్యదర్శి ఎలక సోమన్న

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఆగస్టు 18**

మునగాల: దేశఅభివృద్ధిలో కీలక భూమిక పోషిస్తున్న నిర్మాణ రంగాన్ని నమ్ముకుని జీవిస్తున్న కార్మికులకు సంక్షేమ బోర్డు లో పెండింగ్ క్లైమూలకు నిధులను విడుదల చేయాలని బీసీ డబ్ల్యూ జిల్లాప్రధానకార్యదర్శి ఎలక సోమన్న గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం భవననిర్మాణకార్మిక సంఘం సిఐటియు అనుబంధ%శీ% మునగాల మండల ఐదవ మహాసభ సభలో (బీసీ డబ్ల్యూ ) బిల్డింగ్ అదర్ కాంట్రాక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎలక సోమన్న మాట్లాడుతూ, భవనాల బహుళ అంతస్తులు నిర్మిస్తున్న తాపీ మేస్త్రిలు మట్టి పనివారు రాడ్ బెండింగ్ సెంట్రింగ్ కాంక్రీట్ కార్పెంటర్స్ పెయింటర్స్ టైల్స్ మార్బుల్స్ ఎలక్ట్రిషన్ హౌస్ వెల్డింగ్ మొదలగు వృత్తంలో పనిచేస్తున్న కార్మికుల పాత్ర అమోఘమైనది దేశాభివృద్ధిలో కీలక భూమిక పోషిస్తున్న నిర్మాణ రంగాన్ని నమ్ముకుని జీవిస్తున్న కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు కొరకు సీఐటీయూ సహకారంతో ఆయిక పోరాటాలు చేసిన ఫలితంగా 1996లో భవన నిర్మాణ కార్మిక కేంద్ర చట్టం ఏర్పడిందని దేశవ్యాప్తంగా వేల్పూరు బోర్డు సంక్షేమ పథకాలను సాధించుకోగలిగాము అని అన్నారు లేబర్ కోడ్ ల రద్దు చెయ్యాలని భవన నిర్మాణ కార్మిక సంఘం కార్మికుల ఐక్యం చేసి నిరంతరం పోరాటం చేస్తుందన్నారు.

సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎం రాంబాబు మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా ఉన్న పెండింగ్ క్లైమూలను తక్షణమే పరిష్కరించాలని 55 సంవత్సరాలు దాటిన కార్మికులకు 9000 రూపాయలు పెన్షన్ ఇవ్వాలని పనిముట్లు కొనుగోలుకు ఆర్థిక సహాయం చెయ్యాలని ప్రభుత్వాన్ని కోరినారు. ఈకార్యక్రమంలో సిఐటియు జిల్లాకమిటీసభ్యులు బచ్చలకూర స్వరాజ్యం, షేక్ పాషా, ఎస్.కె సైదా,కోలా ఆంజనేయులు, షేక్ జాన్ పాషా, ఎస్ వీరబాబు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం నూతనకమిటీ అధ్యక్షులు షేక్ దస్తగిరి,కార్యదర్శి నాగరాజు, కోశాధికారి ఎం నాగేంద్రబాబు వీరితో పాటు 25 మందిని నూతన కమిటీగా ఎన్నుకోవడం జరిగింది 9 మంది ఆఫీస్ బేరర్ ను ఏకగ్రీవంగా ఎన్ను కోవడం జరిగింది.




## ఘనంగా బీరప్ప బోనాలు

**గట్టుపల్, నీలగిరి వార్తా ప్రతినిధి, ఆగస్టు 18:**

కురుమల కుల దైవమైన బీరప్ప దేవునికి గట్టుప్పల్,తెరటుపల్లి గ్రామాల్లో కురుమ సంఘం ఆధ్వర్యంలో సోమవారం బోనాల పండుగను ఘనంగా జరుపుకున్నారు. గ్రామాల్లోని మహిళలు బోనాలను ఎత్తుకొని బీరప్ప దేవునికి నైవేద్యంగా సమర్పించారు.దారి పొడవునా పోతరాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకాలు ఎంతో అలరించాయి.భక్తులు పెద్ద ఎత్తున పాల్గొనీ ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సంప్రదాయ పండుగలలో భాగమైన బీరప్ప బోనాలు సామాజిక సమైక్యతకు, గ్రామ అభివృద్ధి ఐక్యతకు ప్రతీకలుగా నిలుస్తాయని అన్నారు. గ్రామ ప్రజల సహకారంతో పండుగను విజయవంతంగా నిర్వహించిన కమిటీ సభ్యులను అభినందించారు.

బోనాల ఉత్సవాల్లో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్రనాయకులు క్యామ మల్లేష్, మాజీ జెడ్పిటిసి కర్నాటి వెంకటేశం, కురుమ యువ చైతన్య సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు, బిఆర్ఎస్ జిల్లా నాయకులు కుండే వెంకటేశ్, మాజీ వైస్ ఎంపీపీ అవ్వారి శ్రీనివాస్, గట్టుప్పల్ కురుమ సంఘం అధ్యక్షులు కుండే సత్తయ్య, మాజీ ఎంపిటిసి గౌరిగి సత్తయ్య, కేవైసీ జిల్లా అధ్యక్షులు రావుల ఐలయ్య, అధ్యక్షులు బండ నరేందర్, బండ యాదయ్య,, మలిగ జంగయ్య, బండ శ్రీకాంత్, మల్లేష్ తోపాటు పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



## ట్రస్ట్ అభివృద్ధికి నూతన కార్యవర్గం కృషి చేయాలి

### ఎమ్మెల్యే ముప్పిడి

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

నూతన కార్యవర్గం నీతి నిజాయితీలతో పనిచేస్తూ సంస్థ ఆస్తులను పరిరక్షిస్తూ సంస్థ అభివృద్ధికి నిరంతరం కృషి చేయాలని కొవ్వూరు శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. సోమవారం కొవ్వూరు పట్టణంలోని మెయిన్ రోడ్డు నందు ఉన్న నూలి వెంకటరత్నం సత్రం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం వేడుకలు ఘనంగా జరిగాయి నూతన అధ్యక్షులుగా నాలం శ్రీనివాసరావు, కార్యవర్గ సభ్యులుగా బాల దారి ఉమాపతి,తురగా విజయ భాస్కరరావు, తమ్మిర్సి అంజిబాబు, దివిలి సత్యవాణి, కడదారపు నాగమణి, కొల్లి సుజాత, ముప్పన లోకేశ్వర సాంబ శౌర్య, మాదిరెడ్డి కృష్ణవేణి, లచే ఏవో బాలకృష్ణ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు నూతన కార్యవర్గ సభ్యులను దుస్సాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవుని సన్నిధిలో పనిచేయడం గొప్ప వరం అని అటువంటి మహోన్నతమైన అవకాశం నూతన కార్యవర్గానికి రావడం అభినందనీయమన్నారు దేవాదాయ శాఖ పరిధిలో ఉన్న నూలు వారి సత్రం ఆస్తులను పరిరక్షిస్తూ అభివృద్ధికి నూతన కార్యవర్గం కృషి చేయాలన్నారు. గతంలో పేద విద్యార్థులకు నిత్యాన్నదానం జరిగేదని కరోనా విపత్కర పరిస్థితుల్లో వాటిని నిలిపివేయడం జరిగిందని నేడు నూతన కార్యవర్గం పేద విద్యార్థులకు నిత్యానుదానాన్ని చేయడంలో తగిన శ్రద్ధ చూపాలన్నారు. విధులు నిర్వహణలో నీతి నిజాయితీలతో నూతన కార్యవర్గం పనిచేయాలన్నారు ఈ కార్యక్రమంలో కొవ్వూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ద్వి సభ్య కమిటీ సభ్యులు కంటమణి రామకృష్ణ, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ సూరపనేని చిన్ని, దాయన రామకృష్ణ, బిజెపి నాయకులు పిల్లలమర్రి మురళీకృష్ణ, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ వేమగిరి వెంకట్రావు, క్లస్టర్ ఇంచార్జ్ పెనుమాక జయరాజు, తదితర ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు



## అంగరంగ వైభవంగా శ్రీసీతాలమ్మ, మడేలేశ్వర, పోతురాజు స్వాముల విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవాలు

**మునగాల, ప్రతినిధి నీలగిరి వార్త: ఆగస్టు18**



మునగాల: మండల కేంద్రంలోని చెరువుగట్టు నందు మునగాల గ్రామ రజక సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన మడేలేశ్వర స్వామి దేవాలయం నందు మూడవరోజు సోమవారం శ్రీ సీతాలమ్మ మడేలేశ్వర పోతురాజుల విగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు, ఈ సందర్భంగా దేవాలయ గర్భగుడిలో గ్రామ పురో హితులు వారణాసి బుచ్చి రామయ్య శాస్త్రి, వారణాసి కిషోర్ శాస్త్రిల ఆధ్వర్యంలో పలువురు పురోహితులు శ్రీ సీతాలమ్మ మడేలేశ్వర పోతురాజుల విగ్రహాలను సుముహూర్త కాలంలో, వేదమంత్రాలతో సన్నాయి మేళతాళాల నడుమ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు, అనంతరం గ్రామంలోని రజకులు దేవాలయం నందు శ్రీ సీతాలమ్మ,మడేలేశ్వర, పోతురాజు స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు,

మడేలేశ్వర స్వామిని దర్శించుకున్న చాకలి ఐలమ్మ మనవడు ,మనవరాలు మండల కేంద్రంలో గత మూడు రోజులుగా విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాలు నిర్వహిస్తున్న మడేలేశ్వర స్వామి దేవాలయాన్ని సోమవారం విగ్రహ ప్రతిష్టాపన అనంతరం తెలంగాణ సాయుధ పోరాట వీరనారి చాకలి ఐలమ్మ మనవడు చిట్యాల సంపత్, మనవరాలు చిట్యాల శ్వేత దర్శించుకుని మడేలేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రజకులు ఐక్యతతో నూతనంగా మడేలేశ్వర స్వామి దేవాలయాన్ని నిర్మించి గత మూడు రోజులుగా అంగరంగ వైభవంగా ఉత్సవాలు నిర్వహిస్తూ నేడు విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించడం ఈ కార్యక్రమానికి తాము హాజరు కావడం ఆనందదాయకమన్నారు, ఈ కార్యక్రమంలో శ్రీ సీతాలమ్మ, మడేలేశ్వర స్వామి విగ్రహాల దాత రజక రత్న కందకట్ల శ్రీనివాసరావు, దేవాలయ కమిటీ అధ్యక్షులు తంగెళ్ల నాగేశ్వరరావు, దేవాలయ నిర్మాణ కమిటీ సభ్యులు, రజక సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బ్లాసోమ్ కిడ్జ్ స్కూల్ యాజమాన్యం పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి

విద్యార్థి కీ కాలు విరిగి 15 రోజులు కావస్తున్న పట్టించుకోని స్కూల్ యాజమాన్యం

డిప్యూటీ డిఈఓ కీ వినతిపత్రం అందచేసిన ఆర్ యూఎస్ ఎఫ్, ఆర్ పి ఎస్ ఎఫ్ నాయకులు

**ఎమ్మిగనూరు నీలిగిరి వార్త (18 ఆగస్ట్ )**

ఎమ్మిగనూరు పట్టణంలో ఉన్న బ్లాసోమ్ కిడ్జ్ స్కూల్ యాజమాన్యం పై క్రిమినల్ కేసులు నమోదు చేసి, స్కూల్ ని సిజ్ చేయాలి ఆర్ యూ ఎస్ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రఘునాథ్, ఆర్ పి ఎస్ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి షాహిద్ ఆఫ్రిది డిప్యూటీ డిఈఓ వెంకటరామిరెడ్డి కీ వినతిపత్రం అందచేసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్లాసోమ్ కిడ్జ్ స్కూల్ లో గత 15 రోజులు క్రితం ఒకటవ తరగతి చదువుతున్న విద్యార్థి కింద పడి కాలు యొక్క ఎముకలు విరగడం జరిగింది, స్కూల్ యాజమాన్యం తండ్రి కీ కాల్ చేసి మీ అబ్బాయ్ కింద పడినాడు అని తీసుకెళ్లండి అని అయన స్కూల్ కీ రావడానికి దాదాపు 40 నిముషాలు పడుతుంది మీరు హాస్పిటల్ తీసుకెళ్లండి అని చెప్పగా అప్పటి వరకు విద్యార్థి ని స్కూల్ లోనే పెట్టి తండ్రి వచ్చిన తరువాత స్వయంగా విద్యార్థి తండ్రి ఆసుపత్రి తీసుకెళ్లగా డాక్టర్స్ విద్యార్థి కాలు మూడు ముక్కలు విరిగింది అని కర్నూలు తీసుకెళ్లండి అని చెప్పగా అక్కడ కూడా విద్యార్థి చిన్న వయసు అని ఆపరేషన్ చేస్తే చాలా ఖర్చు అవుతుంది అని డాక్టర్స్ తెలిపారు. దీంతో చేసిదే ఏమి లేక చివరికి నాటు కట్టు ద్వారా చికిత్స అందిస్తున్నారు ఈ విషయం పై స్కూల్ యాజమాన్యం ని సంప్రదించగా మాకు ఎటువంటి సంబంధం లేదు అని వారు నిర్లక్ష్యం సమాధానం ఇవ్వడం జరిగింది. విద్యార్థి చికిత్స కు లక్షలు కూడుకున్న పని అని విద్యార్థి తండ్రి తీవ్ర మనోవేదన కు గురయ్యాడు. చేసేది ఏమి లేక చివరికి విద్యార్థి తండ్రి విద్యార్థి సంఘా లైన మా దగ్గరకు సంప్రదించండ జరిగింది అని కానీ విద్యార్థి సంఘాలు కూడా స్కూల్ యాజమాన్యం కీ కాల్ చేయగా వారు నిర్లక్ష్యం గా సమాధానం ఇస్తున్నారు అని వారు ఆగ్రహం వ్యక్తం చేసారు. అనంతరం సానుకూలంగా స్పందించినా డిప్యూటీ డిఈఓ గారు విచారణ జరిపి తగిన చర్యలు తీసుకుంటాం అని హామీలు ఇవ్వడం జరిగింది.



## మానవత్వం చాటుకున్న ఎస్ఐ పాపి నాయుడు

**డుంబ్రిగూడ నీలగిరి వార్త ప్రతినిధి**

మండలంలోని పోతగీ పంచాయితీ పరిధిలోనున్న చంప పాటీ గ్రామానికి చెందిన కిలో మల్లేష్ (18)అనే గిరిజన యువకుడు గత కొన్నాళ్లుగా అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం స్థానిక మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య చికిత్సలకై ఆశ్రయించాడు. పరిస్థితి విషమంగా ఉండడంతో ఇక్కడి వైద్య సిబ్బంది అరకులోయ ఏరియా ఆసుపత్రికి రిఫర్ చేశారు. మల్లేష్ ను అరకులోయ ఏరియా ఆసుపత్రికి తరలించే సమయంలో మార్గమధ్యలో మృతి చెందాడు. ఈ మధ్యకాలంలో వర్షాలు తీవ్రతను ఉండడంతో గడ్డలు వాగులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. చంపాపాటి గ్రామానికి మృతదేహాన్ని తరలించేందుకు మృతుడి కుటుంబీకులు పలు అవస్థలు పడుతున్న నేపథ్యంలో స్థానిక ఎస్సై పాపి నాయుడు చొరవ తీసుకొని తమ సిబ్బందితో మృతదేహాన్ని స్వగ్రామానికి కాలినడకన తరలించేందుకు చర్యలు తీసుకున్నారు. దీంతో మండల ప్రజలు ఎస్సై పాపి నాయుడుకు అభినందనలు తెలిపారు.



## రజక విద్యా సేవా సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ తెలంగాణ ప్రధమ వార్షికోత్సవం శుభాకాంక్షలు
## రెండు.రాష్ట్రాల అధ్యక్షులు దేవలూటీ శంకర్ కు ఘన సన్మానం

మార్కాపురం నీలగిరి వార్త ప్రతినిధి ఆగస్టు 18

మార్కాపురం రజక విద్యా సేవా సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ %&% తెలంగాణ"స్థాపించిప్రధమసంవత్సరంవిజయవంతంగా పూర్తి చేసుకోవడంజరిగింది ..సంవత్సరకాలంలో రజక విద్యా సేవా సంక్షేమ సంఘం స్థాపించి ఎంతోమంది పేద విద్యార్థులు, వారి తల్లిదండ్రులు మన్ననలు.పొందడంజరిగింది. .పదవ తరగతి వరకు ప్రభుత్వ పాఠశాలలో చదివి మంచి ప్రతిభను కనబరచిన పేద రజక విద్యార్థిని , విద్యార్థులకు 28 మంది కి దాతలు అందించిన సహకారంతో ఆర్థిక సహాయం చేయడం జరిగింది.

ప్రతి నెలలో రెండు రోజుల పాటు వివిధ జిల్లాల్లో రజక కమ్యూనిటీకి చెందినవారిని కలిసి ఆత్మీయ సమావేశంలో కార్యక్రమాలలో పాల్గొనడం జరిగింది. విద్యార్థులు వారి తల్లిదండ్రులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారికి చదువు పరంగా అవసరమైన సహకారం గురించి వారి విజ్ఞప్తిని తెలుసుకోవడం జరిగింది..ఉన్నత చదువులు చదువు తల్లిదండ్రులు లేని పేద విద్యార్థులకు ఉచిత గైడెన్స్, సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగింది..రెండు తెలుగు రాష్ట్రాలలో వివిధ ప్రభుత్వ పోటీ పరీక్షలకు సంసిద్ధమవుతున్న విద్యార్థులకు ఆన్లైన్ , ప్రత్యక్షంగా కొన్ని ప్రత్యేక తరగతులు నిర్వహించడం జరిగింది. .సెప్టెంబర్ నెలలో చిత్తూరు జిల్లా జయంతి వర్ధంతి కార్యక్రమాలను చేయడం జరిగింది..డిగ్రీ , పీజీ వంటి ఉన్నత చదువులు చదివి ఉద్యోగ.అవకాశాల.కోసంఎదురుచూస్తున్న వారి నుండి వారి విజ్ఞప్తులను స్వీకరించడం జరిగింది. త్వరలోవారికి.పరిష్కారమార్గాలను చూపించడం జరుగుతుందని శంకర్ ఒక ప్రకటన తెలిపారు..వివిధ ఉన్నత ఉద్యోగాల్లో స్థిరపడినవారు , వివిధ ఉద్యోగ ఉపాధ్యాయుల, వారి సహకారంతో ప్రతి సంవత్సరం కూడా పేద విద్యార్థులకు ప్రత్యేక స్కాలర్షిప్స్ ను అందించడం జరుగుతుందని రజక విద్యా సేవా సంక్షేమ సంఘం



ఆంధ్రప్రదేశ్ %&% తెలంగాణ రాష్ట్రాల వ్యవస్థాపక అధ్యక్షులు దేవలూటి శంకర్ తెలిపారు. కూఅధ్యక్షులు శంకర్ తో పాటు TRRS తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి అధ్యక్షులు గోపి రజక, ఉపాధ్యక్షుడు సంబరాజు కుమార్ , రజక విద్య సేవ సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ తెలంగాణ %&% ప్రధాన కార్యదర్శి కల్లగుంట్ల బ్రహ్మయ్య ఉన్నారు ప్రతిరోజు సాయంత్రం 6 గంటల నుండి 8 గంటల వరకు పేద విద్యార్థులు, తల్లిదండ్రులు లేని విద్యార్థుల కోసం విద్యాపరమైన విషయాలు చర్చించడం కోసం ఈ నెంబర్స్ నీ ఏర్పాటు చేశామని అవసరమైన.వారుఈక్రిందినెంబర్లకు ఫోన్ చేసి సమాచారం తెలుసుకోవలసిన వారు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు
8096646072 / 6304330529

## పీహెచ్ సీని ఆకస్మిత
## తనిఖీ చేసిన జిల్లా వైద్య శాఖ అధికారి

ముంచంగిపుట్టు నీలగిరి వార్త ప్రతినిధి

అల్లూరి సీతారామరాజు జిల్లా కిలగాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. టి విశ్వేశ్వర నాయుడు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కిలగాడ పరిధిలో రోగులకు అందిస్తున్న వైద్య సేవలపై వైద్యాధికారికి అడిగి తెలుసుకున్నారు. పి.హెచ్.సి కిలగాడ లో అందుబాటులో ఉన్న మందులను, రికార్డులను పరిశీలించడం జరిగింది. ల్యాబ్ ను పరిశీలించి అందుబాటులో ఉన్న రోగ నిర్ధారణ పరీక్షలను గూర్చి అడిగి తెలుసుకున్నారు. పి.హెచ్.సి పరిధిలో నమోదైన మలేరియా కేసుల గూర్చి ల్యాబ్ టెక్నీషియన్ ను అడుగగా సరైన సమాధానం తెలుపనందున షోకాజ్ నోటీసు జారిచేస్తూ తదుపరి చర్యలకై ఉన్నతాధికారులకు విన్నవించడమైనదని తెలియజేసారు. ఎపిడమిక్ సీజన్ మొదలైనందున ప్రతి గ్రామంలో ఇంటింటి సందర్శనలు జరిపి జ్వర లక్షణాలతో ఉన్న రోగులను గుర్తించి సకాలంలో వైద్యసేవలు అందించాలని మలేరియా నిర్ధారణ కేసులను వైద్య సిబ్బంది పర్యవేక్షణలో రాడికల్ ట్రీట్మెంట్ అందించాలన్నారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. టి విశ్వేశ్వర నాయుడు తెలియజేశారు.అనంతరం ముంచంగిపుట్టు సామాజిక ఆసుపత్రిని సందర్శించి రోగులకు అందిస్తున్న వైద్యసేవలను నవ జాత శిశు సంరక్షణ కేంద్రమును పరిశీలించి అప్పుడే పుట్టిన బిడ్డలకు అందిస్తున్న వైద్య సేవలపై వైద్యాధికారికి అడిగి తెలుసుకోవడం జరిగింది.
ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లబ్బురులో గల లంగ్సపోదోర్ ఆశ కార్యకర్త నిర్లక్ష్యంగా విధులు నిర్వహిస్తున్నందున శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరిగిందని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో సి.హెచ్.సి ముంచంగిపుట్టు సుపరిండెంట్ డా.కె గీతాంజలి, డా జే శేఖర్, పి.హెచ్.సి వైద్యాధికారి డా. శ్యాం ప్రసాద్, జిల్లా డిప్యూటీ డెమో బి లక్ష్మణ్, ఆరోగ్య విస్తరణ అధికారి జి. సింహాద్రి, జిల్లా ఆరోగ్య పర్యవేక్షకులు ఏం సంజీవ్ పాత్రుడు పి.హెచ్.సి సిబ్బంది పాల్గొన్నారు.



## విద్యార్థుల్లారా చెడు నడతలు నడవద్దు' పాట ఆవిష్కరణించిన
### ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ ఏ.ఆర్. దామోదర్ ఐపీఎస్

మార్కాపురం నీలగిరి వార్త ప్రతినిధి ఆగస్టు 18

మార్కాపురం విద్యార్థులు మరియు యువత నేటిసమాజంలో ఎదుర్కొంటున్న దుష్పరిణామాలైనమాదకద్రవ్యాలు, బెట్టింగులు, ప్రేమ, ఆత్మహత్యలు మరియు ర్యాగింగ్ వంటి సమాజ వ్యతిరేక కార్యకలాపాలపై స్వీయ రచన మరియు స్వర కల్పన చేసిన శ్రీమతి దోలా. శ్యామలా దేవి, స్కూల్ అసిస్టెంట్ పిడి, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మార్కాపురం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మునగాల చంద్రశేఖర్ రెడ్డి సహకారంతో "విద్యార్థుల్లారా చెడు నడతలు నడవద్దు. అనే పాటను జిల్లా ఎస్పీ కార్యాలయంలో ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ ఏ.ఆర్ దామోదర్ ఐపీఎస్ పాటను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ విద్యార్థులు మరియు యువత నేటిసమాజంలో ఎదుర్కొంటున్న మాదకద్రవ్యాల వాడకం, బెట్టింగ్, ర్యాగింగ్, ప్రేమలో మోసాలు,ఆత్మహత్యలు.వంటిదుష్పరిణామాలపై అవగాహన అవసరమని తెలిపారు. సమాజంలో యువత మంచి మార్గంలో నడవడానికి నైతిక విలువలు మరియు సామాజిక బాధ్యత చాలా ముఖ్యమని తెలిపారు. ఈ పాట ద్వారా విద్యార్థులలో మంచి మార్పు వస్తుందని ఆశిస్తున్నట్లు, ఇలాంటి కార్యక్రమాలు యువతను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడానికి సహాయపడతాయని పేర్కొన్నారు. ఇలాంటి భావోద్వేగపూరిత, సందేశాత్మక పాటను రూపొందించిన దోలా శ్యామలాదేవి కి, సహకారం అందించిన పాఠశాల ఉపాధ్యాయులను అభినందనలు తెలిపారు.ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో ఐటి కోర్ సీఐ వి.సూర్యనారాయణ, పాఠశాల సహ ఉపాధ్యాయులు జి ఎల్ రమేష్, సయ్యద్ సమీవుల్లా మరియు ఆర్ శ్రీను పాల్గొన్నారు.



## మానవత సేవా స్వచ్ఛంద సంస్థ
## మెడికల్ డైరెక్టర్ గ గంగిశెట్టి నియామకం

మార్కాపురం నీలగిరి వార్త ప్రతినిధి ఆగస్టు 18



మార్కాపురం పాదిలిలో జరిగిన మానవత శాఖ నూతన భవనం మరియు ఫ్రీజర్ బాక్స్ లు ప్రారంభోత్సవం సందర్భంగా మానవతా వ్యవస్థాపక అధ్యక్షులు ఎన్ రామచంద్రారెడ్డి వారి ఆదేశానుసారం నూతన జిల్లా అధ్యక్షుడు ఎలమంద రెడ్డి అధ్యక్షతన సోమిశెట్టి శ్రీనివాసులు వారి పర్యవేక్షణలో. మానవతా నియమిస్తూ జిల్లా మెడికల్ డైరెక్టర్ గా గంగిశెట్టి కిరణ్ కుమార్ ను నియమిస్తూ ప్రకటన చేశారు ఈ సందర్భంగా కిరణ్ కుమార్ మాట్లాడుతూ నాకు అప్పచెప్పిన ఈ బాధ్యతను ఎంతో బాధ్యతతో నిర్వహిస్తానని మానవతా సంస్థను మరింత ముందుకు తీసుకెళ్తానని ఈ సందర్భంగా ఒక పర్యటనలో తెలియజేశారు

## ఘనంగా రాష్ట్ర తెలుగు
## యువత ఉపాధ్యక్షుని జన్మదిన వేడుకలు

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సి కమిషన్ చైర్మన్, మాజీ మంత్రి వర్యులు కె.ఎస్ జవహర్ తనయుడు, యువ నాయకుడు, రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు కొత్తపల్లి ఆశిష్ లాల్ పుట్టినరోజు వేడుకలు సోమవారం కొవ్వూరు పట్టణంలోని వారి నివాసం నందు అభిమానుల ఆనందోత్సవాల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. ముందుగా అభిమానుల సమక్షంలో రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు కొత్తపల్లి ఆశిష్ లాల్ కేకును కట్ చేసి అందరికీ అందించారు. కొవ్వూరు నియోజకవర్గం లోని తెలుగుదేశం నాయకులు, అభిమానులు యువ నాయకుడు ఆశిష్ లాల్ ను కొవ్వూరు పట్టణంలోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బోడపాటి కాశీ విశ్వనాథ్ మాజీ ఏఎంసీ చైర్మన్ వేగి చిన్న, ఆత్మూరి రాంబాబు, పసలపూడి సుభాష్ చంద్రబోస్, పొరొజు జయరాజు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించేలా చర్యలు
### - ఆర్డీవో రాణి సుస్మిత

కొవ్వూరు. నీలగిరి వార్త ప్రతినిధి

"మీ కోసం" కార్యక్రమంలో డివిజన్ స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరై, అర్జీదారుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత సూచించారు. ఈ సందర్భంగా ఆర్డీవో రాణి సుస్మిత మాట్లాడుతూ, మొత్తం అర్జీలు 21 అర్జీలు పిజిఆర్ఎస్ ద్వారా స్వీకరించడం జరిగిందని తెలిపారు. వారంలో రెండు రోజులు సంబంధిత ప్రభుత్వ శాఖల జిల్లా, డివిజన్ అధికారులతో సమావేశాలు నిర్వహించి సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. ప్రతి అర్జీని పరిశీలించి దరఖాస్తుదారులు సంతృప్తి చెందేలా నిర్దిష్ట సమయంలో చర్యలు తీసుకుంటామని చెప్పారు.కొవ్వూరు మండలం కుమారదేవం గ్రామానికి చెందిన నీరుకొండ వీర వెంకట సత్యనారాయణ కుమారదేవం గ్రామం మూడవ వార్డులో వీధి లైట్లు వెలగడం లేదని, వాటిని బాగు చేయాలని అర్జీ సమర్పించారు.తాళ్లపూడి మండలం పైడిమెట్ట గ్రామానికి చెందిన కొప్పాక జయహర్ విజయానంద కుమార్ తాళ్లపూడి మండలానికి ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు.
ఈ కార్యక్రమంలో వివిధ శాఖల డివిజన్ స్థాయి అధికారులు పాల్గొన్నారు.



## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

కుల, మత, జాతి, వర్గ విభేదాలు లేని సమ సమాజాన్ని స్థాపించాలనే సంకల్పంతో గొరిల్లా సైన్యాన్ని తయారుచేసి, మొగలాయిలపై దండెత్తి, వీరోచిత పోరాటంతో గోల్కొండ కోటపై బహుజన జెండాను ఎగరవేసిన తొలి బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని తూర్పుగోదావరి జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు మార్ని సత్యనారాయణ అన్నారు. భారతీయ తొలి బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను కొవ్వూరు పట్టణంలోని బ్రిడ్జి వద్ద ఉన్న సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం వద్ద జరిగాయి. కొవ్వూరు నియోజకవర్గం గౌడ సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా పాపన్న గౌడ్ విగ్రహానికి నాయకులు పూలమాలు వేసి నివాళు లు అర్పించారు.
మార్ని సత్యనారాయణ మాట్లాడుతూ గౌడ కులంలో పుట్టిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అణగారిన వర్గాల ప్రజల అభ్యున్నతికి కృషి చేసారని తెలిపారు. బహుజనులు రాజ్యాధికారం సాధించాలనే నినాదంతో పాపన్న గౌడ్ జీవించారన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవితాన్ని గౌడ యువత ఆదర్శంగా తీసుకొని రాజ్యాధికారమే లక్ష్యంగా పనిచేయాలని రాజకీయంగా ఉన్నత పదవులను అధిరోహించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో గౌడ సంఘ తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షురాలు భీమన రూప్సీ రాణి, కొండేటి భీమరావు, అత్తిలి రాజు, జొన్న బాలకృష్ణ, మారిశెట్టి మురళీమోహన్, బోల్ల నాగు, మాజీ జెడ్పీటిసి మారిశెట్టి సూర్యప్రకాష్, చిటికెన సాయి సురేష్, సిద్ధని శ్రీను, సిద్ధని మణికంఠ, బెజవాడ రామకృష్ణ.గౌడ సంఘం అనపర్తి నియోజకవర్గ అధ్యక్షులు చక్రవతి శివాజీ గౌడ్, దొమ్మేరు పంగిడి, మీనా నగరం గౌడ్ సంఘ యూత్ అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## వరద ముంపు ప్రాంతాల్లో ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన

చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి

చోడవరం పట్టణంలో వరద ముంపు ప్రాంతాల్లో ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు అధికారులతో కలిసి సోమవారం సుడిగాలి పర్యటన జరిపారు. వరద నీటిలో మునిగిన బాలాజీ నగర్, రైతు బజార్, ద్వారకా నగర్ తదితర ప్రాంతాల్లో ప్రతి ఇంటికి వెళ్లి, బాధిత కుటుంబాలను పరామర్శించారు. ముంపు ప్రాంతాల్లో తక్షణ సహాయక చర్యలకు అధికారులను ఆదేశించారు. మేజర్ పంచాయతీ ఈ.వో, ఎంపీడీఓ, తహసిల్దార్ లు త్వరితగతిన ప్రభుత్వ తక్షణ సహాయ చర్యలు చర్యలు తీసుకోవాలని తెలిపారు. జే.సి.బి యంత్రాలతో వానలకు పడిపోయిన చెట్లు డ్రైనేజీలను శుభ్రం చేయించే పనిలో ఉండాలని సూచించారు. ప్రభుత్వ సిబ్బంది, కూటమి పార్టీ నాయకులు .... వర్షానికి ప్రజలు ఇబ్బంది పడకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షుడు గోవాడ సుగర్స్ మాజీ చైర్మన్ గూనూరు మల్లు నాయుడు, పంచాయతీ సర్పంచ్ వార్డు మెంబర్లు మాజీ ఎంపీపీ గూనూరు వెంకట సత్యనారాయణ (పెదబాబు), కోటి బాబు చిన్న,టి.శ్రీను గోవింద్, నేమల హరి తదితరులు ఉన్నారు.



## పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో ప్రజలు సహకరించాలి
### - చైర్పర్సన్ భావన రత్నకుమారి

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో మున్సిపల్ సిబ్బందితో ప్రజలు సహకరించాలని కొవ్వూరు మున్సిపల్ చైర్పర్సన్ భావన రత్నకుమారి అన్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు కొవ్వూరు పట్టణంలోని రెండవ వార్డ్ లో డ్రైనేజీ నిండి నీరు రోడ్డుపై ప్రవహించడం తో సోమవారం మున్సిపల్ చైర్ పర్సన్ భావన రత్నకుమారి రెండవ వార్డులోని డ్రైనేజీలను పరిశీలించి మున్సిపల్ సిబ్బందితో శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ భావన రత్నకుమారి మాట్లాడుతూ పారిశుధ్య నిర్వహణ మున్సిపల్ సిబ్బంది చేస్తారులే అనే భావనతో ప్రజలు ప్లాస్టిక్ వ్యర్థాలను తడి పొడి చెత్త లను డ్రైనేజీలలో వేయడం వలన చెత్త అడ్డుపడి నీరు వెళ్లే మార్గం లేకపోవడంతో వర్షాలు పడే సమయంలో డ్రైనేజీ నిండి రోడ్లపై ప్రవహిస్తుందని అన్నారు. ప్రతినిత్యం పారిశుధ్య కార్మికులు ప్రతి ఇంటికి వచ్చి చెత్తను సేకరిస్తున్నప్పటికీ డ్రైనేజీలలో ప్లాస్టిక్ వ్యర్థాలను వేయడం సరికాదన్నారు. వార్డులోని మెయిన్ డ్రైనేజీ కూడలిలో లారీ టైరు డ్రైనేజీలో చిక్కుకుపోయి దాన్ని ద్వారా నీరు ముందుకు వెళ్లే మార్గం లేకపోవడంతో వర్షం నీరు రోడ్డుపై ప్రవహించిందన్నారు ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంలో శ్రద్ధ వహించాలని మున్సిపల్ సిబ్బందితో సహకరించి పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దాలని కోరారు ఈ కార్యక్రమంలో కొవ్వూరు ఒకటవ వార్డు కౌన్సిలర్ బొండాడ సత్యనారాయణ సచివాలయ సిబ్బంది మున్సిపల్ శానిటరీ సిబ్బంది వార్డులోని ప్రజలు పాల్గొన్నారు.

